

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 27-9-2025 పేజీలు : 21




## ధైర్యలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహెూత్సవంలో భాగంగా శుక్రవారం కనకమహాలక్ష్మి అమ్మవారు ధైర్యలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనలక్ష్మి అలంకరణ నిమిత్తం విశాఖ నగరాన్ని చెందిన భాస్కరరావు 30 వేలరూపాయలు విరాళం గా అందజేశారు.

తరువాయి 2వ పేజీలో



## అధిక రేట్ల తో ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడి...!

➡భారీ రేట్ల తో ప్రయాణికులకు నడ్డివిరుపు ➡దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు తప్పని తిప్పలు ➡ప్రతి దసరా,సంక్రాంతి సీజన్ లో తప్పని దోపిడి దందా ➡అధిక రేట్లతో ప్రజల జేబులకు గుల్ల ➡ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఆర్టీఏ అధికారులు

2వ పేజీలో

## సరస్వతి పుత్రుల ఉగ్రరూపం..!





●ఏయూ లో ఉద్రిక్తత పరిస్థితులు ●వీసీ హామీ తో ఆందోళన విరమించిన ఏయూ విద్యార్థులు ●సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్న వీసీ ●ముగ్గురితో కమిటీ వేస్తున్నట్లు ప్రకటన ●విద్యార్థుల పది డిమాండ్లు పరిశీలిస్తున్నట్లు వెల్లడి ●దసరా సెలవులు అయ్యేలోపు డిస్పెన్సరీ ఆధునీకరణకు చర్యలు ●మృతి చెందిన విద్యార్థి మణికంఠ కు న్యాయం చేయాలని విద్యార్థుల డిమాండ్

2వ పేజీలో

## జీఎస్టీ 2.0 లబ్దిని ప్రజలకు తెలియజేస్తాం



### అక్టోబర్ లో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణ

### :జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నాలుగు వారాల ప్రణాళికను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించారు. శుక్రవారం సెక్రటేరియట్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పై నెలరోజుల పాటు నిర్వహించాల్సిన కార్యక్రమం, సీజనల్ కండిషన్స్, పీఎం కుసుమ్, బయోగ్యాస్ ప్లాంట్లు, సోలార్ విండ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జియస్టీ రేటు ప్రభుత్వం తగ్గించడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు వివరించడానికి 4 వారాల షెడ్యూల్ రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

తరువాయి 2వ పేజీలో

## నేడు పర్యాటక ప్రదేశాలలో ఉచిత ప్రవేశం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఉన్న పలు ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు ఛైర్పర్సన్ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా నగర ప్రజలు మరియు సందర్శకులు పర్యాటక ప్రాధాన్యతను గుర్తించి,

తరువాయి 2వ పేజీలో

## ఇనాం భూ సమస్య పరిష్కరించాలి



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

నియోజకవర్గంలోని ఇనాం గ్రామాల భూ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ముచ్చర్ల, శిర్లపాలెం, నారాయణరాజు పేట, బి.ఆర్. తాళ్లవలస తదితర ఏడు గ్రామాల్లో తరాలుగా నెలకొన్న భూ సమస్య కారణంగా రుణాలు తెచ్చుకోవాలన్నా.. భూములు అమ్ముకోవాలన్నా.. సాధ్యం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గతంలో ఇదే విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించినప్పుడు రెవిన్యూ సదస్సుల్లో ఇనాం భూ సమస్య పరిష్కరిస్తామని రెవిన్యూ మంత్రి చెప్పారన్నారు. పిల్లల పెళ్లిళ్లు.. చదువుల కోసం ఈ భూములు రైతులకు అక్కరకు రాకుండా పోతున్నాయని తెలిపారు.

## అధిక రేట్ల తో ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడి...!

(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

దసరా సంక్రాంతి పండగల కు ప్రైవేట్ ట్రావెల్స్ కు భారీ ఆదాయాన్నిచ్చే పండగలు డిమాండ్ మేరకు రెండింతల నుంచి నాలుగింతల వరకు టికెట్ ధరలు పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. రవాణా శాఖ అధికారుల కు తెలిసిన పట్టించుకునే నాధుడే లేడు. మరొక పక్క ఆర్టీసీ బస్సులు రద్దీ దృష్ట్యా అదనపు బస్సులు వేస్తున్నప్పటికీ చాలామంది సుఖ ప్రయాణం కోసం ప్రైవేట్ ట్రావెల్స్ ను ఆశ్రయిస్తున్నారు. ఇదే అవకాశం గా భావించి కొందరు ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు భారీగా టికెట్ ధరలను పెంచుతున్నారు. బాగా సొమ్ము చేసుకుంటున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ తో పాటు బుల్లయ్య కాలేజీ వద్ద అలాగే నగరంలో ప్రధాన పాయింట్ల వద్ద ప్రైవేట్ బస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. దసరా పండుగ కావడంతో త్వరగా తమ ఊళ్ళకు వెళ్లాలని ఆత్రుతలో చాలామంది టికెట్ రేట్లను కూడా ఆలోచించకుండా ప్రైవేట్ ట్రావెల్స్ లో ప్రయాణం చేస్తున్నారు. ఇది కలిసి వచ్చిన అంశం కావడంతో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు నాలుగు డబ్బులు వెనకేసుకుంటున్నారు.

**హడలిపోతున్న జనం..**

పండుగ ప్రయాణమంటేనే ప్రజలు హడలిపోతున్నారు. బస్సు టికెట్ల ధరలు చూసి భయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సంక్రాంతి సీజన్‌లో ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు కాసుల పంట పండించుకుంటున్నారు. టికెట్ల రేట్లను విపరీతంగా పెంచి, ప్రయాణీకులను నిలువు దోపిడీ చేస్తున్నారు. సాధారణ సమయాల్లో ఉండే టికెట్ ధరలను సంక్రాంతి సీజన్‌లో రెట్టింపు చేసేశారు. ఇంకా డిమాండు ఎక్కువగా ఉన్న ప్రాంతానికి అంతకంటే ఎక్కువ మొత్తంలోనే టికెట్లను అమ్ముతున్నారు. ఇప్పటి వరకు ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు ఆన్‌లైన్ ద్వారా టికెట్ రేట్లను విక్రయించేవారు. పండుగ సమయంలో తత్కాల్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అడిగినంత చెల్లిస్తేనే టికెట్ ఇస్తూ రిజర్వు చేస్తున్నారు. ఇదంతా ఆయా ట్రావెల్స్ కార్యాలయాల వద్దే జరుగుతోంది. ప్రతియేటా దసరా..సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు ఇదే పరిస్థితి.

**నిబంధనలకు విరుద్ధంగా..**

నిబంధనలకు విరుద్ధంగా టికెట్ ధరలను పెంచుతున్న ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఇప్పుడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీకి పరోక్షంగా సహకరిస్తోందనే ఆరోపణలు వచ్చిపడుతున్నాయి. అసలు ప్రజల ఫిర్యాదులను కూడా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రైవేట్ యజమానులు ఇచ్చే లంచాలకు కొందరు అధికారులు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వదిలేస్తున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగానే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అధిక రేట్లు పెంచి ప్రయాణికుల నడ్డి విరుస్తున్నారని ఆరోపిస్తున్నారు

**సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ ట్రావెల్స్..**

తెలుగు వారికి పెద్ద పండుగలు అంటే రెండు దసరా.. సంక్రాంతి. ఈ పండగ సమయంలోనే చాలామంది తమ కుటుంబాలతో సహా సొంత ఊర్లకు ప్రయాణం అవుతూ ఉంటారు. పెద్ద ఎత్తున వెళుతూ ఉండటం వలన రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసి ఉంటాయి. బస్సులతో పాటు రైళ్లు కూడా జనాల తో కిటకిటలాడుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల నుండి విశాఖ నుంచే వెళ్లే వారి సంఖ్య పెరుగుతోంది. అలాగే బయట ప్రాంతాల నుంచి పండుగ కోసం విశాఖ వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. ఈ అవకాశాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు సద్వినియోగం చేసుకుని బాగా సొమ్ము చేసుకుంటున్నాయి. గతంలో ఉన్న టికెట్ రేట్ల కంటే నేడు అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనికితోడు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అన్ని ఒక సిండికేట్ గా ఏర్పడి అధిక రేట్లకు టిక్కెట్లు అమ్ముతూ జనం నడ్డి విరుస్తున్నారు. సదరు ప్రయాణికులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే ఇప్పుడు కరువయ్యారు.

**అధికారులు తీరుపై విమర్శలు..**

నగరంలో ఇంత పెద్ద భారీ స్కాం జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అది తమకు సంబంధించిన వ్యవహారం కాదన్నట్లుగా చూస్తున్నారు. అధిక రేట్లతో తమ నడ్డి విరుస్తున్నారని ప్రజలు నేరుగా ఫిర్యాదు చేస్తున్న అధికారులు పట్టించుకోకుండా ప్రేక్షక పోషిస్తున్నారు. దీంతో ప్రైవేట్ ట్రావెల్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ంఈ ట్రావెల్స్ పై అధికారుల దృష్టి లేకపోవడం, చూసి చూడనట్టు వదిలేయడం, ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోకపోవడం ప్రైవేట్ ట్రావెల్స్ కు కలిసి వచ్చింది.

**ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ..**

తెలుగు వాళ్లు జరుపుకునే పండుగల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న పండుగ "దసరా సంక్రాంతి" పండుగలు దేశ, విదేశాల నుండి సైతం విశాఖకు వస్తుంటారు. ఇక్కడి నుంచి కూడా కొందరు బయట ప్రాంతాలకు వెళుతూ ఉంటారు. ఫెస్టివల్ ను క్యాష్ చేసుకోవాలన్న ప్రైవేట్ ట్రావెల్స్ ఆలోచన పండుగకు ఇంటికి వెళ్దాం అనుకునేవారి కుటుంబాల్లో మాత్రం నిరాశే మిగిల్చుతుంది. గత నష్టాలను భర్తీ చేసేందుకు పండుగ సీజన్ ను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. అయితే గతంలో కూడా దసరా పండుగ, సంక్రాంతి పండుగల సమయంలో అధిక రేట్లకు టిక్కెట్లను విక్రయించేవారు. అయితే ఈ దసరా కి మాత్రం మరింతగా టికెట్ల రేట్లను పెంచి జనానికి పెను భారం మోపుతున్నారు. మాములు సమయాల్లో నామమాత్రంగానే ఉండే బస్ చార్జీలు పండుగలు వస్తే ఆకాశాన్నంటుతున్నాయని ప్రజలు భయపడుతున్నారు.

**భయపెడుతున్న టికెట్ చార్జీలు..**

వైజాగ్ నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే సాధారణ రోజుల్లో ఉండే టికెట్ ధరలు సంక్రాంతి సీజన్లో మాత్రం అధికంగా ఉంటున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పండగలకు విజయవాడ,నెల్లూరు, తిరుపతి, చిత్తూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లే వారిని దృష్టిలో ఉంచుకుని ఈ దోపిడీ పర్వాన్ని కొనసాగిస్తున్నాయి. రైళ్లలో ప్రయాణించాలంటే ఇప్పటికప్పుడు బెర్తులు దొరకవు. ఆర్టీసీ బస్సుల్లో వెళ్దామంటే అదనపు సర్వీసులు వేస్తున్నామని చెప్పినా అవి రద్దీకి ఏమాత్రం చాలవు. అందువల్ల చాలామంది విధిలేక అందుబాటులో ఉన్న ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇదే ఛాన్స్‌గా క్యాష్ చేసుకుంటున్నాయి ప్రైవేట్ ఏజెన్సీలు. ఇలా ఇటు ప్రైవేటు, అటు ఆర్టీసీ యాజమాన్యాలు వీలు చిక్కినప్పుడల్లా ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్నాయని ఫలితంగా పండుగ టైంలో ఊరేళ్ళలంటే భయంగా ఉందని అంటున్నారు ప్రయాణికులు.

## ఈవీఎంల భద్రత రూములు పరిశీలించిన కలెక్టర్

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన ఉన్న ఈవీఎం గోదాములను శుక్రవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గోదాములను సందర్శించిన ఆయన అక్కడ భద్రతా పరిస్థితులను, సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేసి సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లాగ్ బుక్ నిర్వాహణ మరియు ఇతర అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామీణ తహశీల్దార్ పాల్ కిరణ్, స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పరిశీలనలో ఉన్నారున్నారు.



## జీఎస్టీ 2.0 లబ్దిని ప్రజలకు తెలియజేస్తాం

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాలుగు వారాల ప్రణాళికను వివరిస్తూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై కార్యక్రమం ఈ నెల 22వ తేదీన ప్రారంభమైందని, 25 నుంచి 29 వరకు జరిగే సేవింగ్స్ పై ఇంటింటికి వెళ్లి చెప్పడంబీ సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులుబీ అక్టోబరు 7 నుండి 13 వరకు విద్య, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, తదితరమైనవి, అక్టోబర్ 14 నుండి 18 వరకు టూరిజం, సేవా రంగం రెన్యుబుల్ ఎనర్జీ, ఆటో మొబైల్స్,తదితర వాటి గురించి,మరియు షాపింగ్ ఫెస్టివల్ నిర్వ హిస్తామని కలెక్టర్ వివరించారు.

## ధైర్యలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

**మొదటిపేజీ తరువాయి**

కాగా ధైర్యలక్ష్మి అలంకరణలో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకు ండా దేవస్థాన అధికారులు అని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా కనకమహాలక్ష్మి అమ్మవారు శనివారం సంతాన లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ వర్గాలు తెలిపాయి.

## నేడు పర్యాటక ప్రదేశాలలో ఉచిత ప్రవేశం

**మొదటిపేజీ తరువాయి**

విశాఖపట్నం పర్యాటక ఆకర్షణలను ఆస్వాదించవచ్చని తెలిపారు.

**ఉచిత ప్రవేశం లభించే ప్రదేశాలు**

వుడా పార్క్, కైలాసగిరి, సెంట్రల్ పార్క్, తెలుగు మ్యూజియం, సబ్ మెరైన్ మ్యూజియం, టి.యూ. 142 ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం, సీ-హారియర్ మ్యూజియం,యు హెచ్ 2హెచ్ హెలికాప్టర్ మ్యూజియం విశాఖపట్నం నగర వాసులు, పర్యాటకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సరస్వతి పుత్రుల ఉగ్రరూపం..!

(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

గత రెండు రోజులుగా ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలతో అట్టుడికి పోయింది. బిఈడి విద్యార్థి మణికంఠ యూనివర్సిటీ పాలకుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందినట్లు ఆరోపిస్తూ పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. శుక్రవారం ప్రారంభమైన నిరసన కార్యక్రమం శనివారం కూడా కొనసాగింది. విద్యార్థి సంఘాలు కూడా నిరసన చేస్తున్న విద్యార్థులకు తమ మద్దతు తెలియజేయడంతో ఆంధ్ర యూనివర్సిటీలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. యూనివర్సిటీ డిస్పెన్సరీ లో కనీస సౌకర్యాలు లేవంటూ ఆ కారణంగానే అనారోగ్యం బారిన పడిన విద్యార్థి మణికంఠకు సరైన సమయంలో వైద్యం అందకపోవడంతో మృతి చెందాడని విద్యార్థులు ఆరోపించారు. ఏయూలో పరిస్థితి చెయ్యి దాటి పోతుండడంతో పోలీసుల రంగ ప్రవేశం చేశారు. విద్యార్థుల నిరసన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసులు తగు చర్యలు చేపట్టారు. కొత్త విసి వచ్చినప్పటి నుంచి యూనివర్సిటీలో సమస్యలు ఎక్కడకక్కడ పెరుగుతూ వస్తున్నాయని విద్యార్థులు ఆరోపించారు. మరోపక్క విసి యూనివర్సిటీలో రాజకీయాలకు చోటు లేదంటూ చెప్పారు. ఈ రెండు రోజుల నుంచి జరుగుతున్న వ్యవహారం చూస్తుంటే బయట వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు ఆయన సందేహం వ్యక్తం చేశారు. తన ఛాంబర్ లోకి వచ్చి తనపై విద్యార్థులు దాడి చేసేందుకు కూడా ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. దీనిని బట్టి చూస్తే విద్యార్థులను ఎవరో రెచ్చగొడుతున్నట్లు అనుమానిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థి మణికంఠ మృతిపై తాను కూడా విచారణ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల పది డిమాండ్లను పరిశీలించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడానికి తాను ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. దసరా సెలవులు పూర్తి అయ్యేలోపు ఏయూలో గల డిస్పెన్సరీ లో మరిన్ని సదుపాయాలను కల్పించి దానిని పూర్తిస్థాయిలో ఆధునికరిస్తామని చెప్పారు. దీంతో రెండు రోజులుగా చేపడుతున్న విద్యార్థులు తమ ఆందోళన విరమించారు.

**ముగ్గురితో కమిటీ ఏర్పాటు..**

ఆంధ్ర యూనివర్సిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ముగ్గురితో కమిటీ వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, మరొక వైద్య నిపుణుడితో కలిసి కమిటీ వేస్తున్నట్లు చెప్పారు. దసరా సెలవులు పూర్తయ్యేలోగా డిస్పెన్సరీకి సంబంధించి అన్నీ పూర్తి స్థాయిలో సమకూర్చేందుకు అంగీకరించారు. విద్యార్థులు 10 డిమాండ్లు తమ ముందుంచారని, వాటిని పరిశీలించి దసరా సెలవులు పూర్తయ్యేలోపు పరిష్కరిస్తామని వీసీ హామీ ఇచ్చారు. ఏయూలోని శాతవాహన వసతిగృహంలో ఉంటున్న విద్యార్థి మణికంఠ గురువారం మృతిచెందిన విషయం తెలిసిందే. మృతుడి కుటుంబానికి రూ. కోటి పరిహారం అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. అక్కడికి వచ్చిన వీసీకి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థుల మధ్య తోపులాట చోటుచేసుకుంది.

**విద్యా సంస్థల్లో రాజకీయాలు సరికావు..**

విద్యా సంస్థలలో రాజకీయాలు చోటు చేసుకోవడం పట్ల రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళన పై ఆయన అసెంబ్లీలో స్పందించారు. ఏఈలో జరిగిన ఘటనపై తప్పకుండా విచారణ కొనసాగుతుందని చెప్పారు. విద్యార్థి మణికంఠకు అత్యవసర చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో తరలించిన అతనిని కాపాడుకోలేకపోయమని ఆయన తెలిపారు. ఇదే అవకాశంగా తీసుకొని కొందరు ఆంధ్ర యూనివర్సిటీ చొరబడి రాజకీయాలు చేయడం సరికాదు అంటూ హితువు పలికారు. కొన్ని విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న పై దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. దీనిపై ఒక కమిటీ వేసి నివేదిక వచ్చిన అనంతరం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.




## వాడ్రపల్లిలో జిల్లా పరిషత్ సీఈవో పర్యటన



**మునగపాక, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రపల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి పర్యటించారు, గ్రామంలో ఉన్న ప్రజలను సమస్యను అడిగి తెలుసుకున్నారు, ముఖ్యంగా త్రాగునీటికీ ఇబ్బంది పడుతున్నారని మహిళలు సీఈవో ఎదుట వాపోయారు, అలాగే తడి పొడి చెత్త కేంద్రాన్ని పరిశీలించారు, ప్రజలు వారి ఇంటి ప్రదేశాలలో మురుగనీరు నిలవ ఉండకుండా, చూడాలన్నారు, గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి పరిశీలించారు,సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నరసింగరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏయి మానస, ఏవో ప్రసాద్, కార్యదర్శి త్రినాథ, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో డ్రైనేజీ కాలవకు శంకుస్థాపన

**అచ్యుతాపురం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో రామన్నపాలెం గ్రామ పంచాయతీలో శుక్రవారం ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని 10 లక్షల రూపాయల నిధులు డ్రైనేజీ వ్యవస్థకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామన్న పాలెం సెక్రెటరీ నాగేశ్వరరావుజనసేన మండల పార్టీ అధ్యక్షుడు బైలపూడి శ్రీరామదాసు, కొరుపోలు చిన్నారావు, సర్పంచ్ ధర్మిరెడ్డి డ్రీమ్స్ నాయుడు, చోడపల్లి ఎంపీటీసీ లాలం శ్రీను, రాజాన విజయ్, ద్వారపురెడ్డి బాబ్జి, పిన్నమరాజు వాసు, శ్రీను, రాము, తాతబాబు , ప్రసాదు, డి ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు, సూర్య ఘర్ సోలార్ రూఫ్ టఫ్ కు త్వరతగతిన రుణాలు మంజూరు చెయ్యాలి

**- యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

**: జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** కౌలు రైతులకు, సూర్య ఘర్ సోలార్ రూఫ్ టఫ్ కు, పరిశ్రమలకు మారియు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధి రంగాలకు మరియు స్వయం సహాయక బృందలకు త్వరతగతిన రుణాలు మంజూరు చేసి లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని, విద్యా రుణాలకు యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ (డి.సి.సి.) మరియు బ్యాంకు రుణాలపై జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డి.ఎల్.ఆర్.సి) 1 వ త్రైమాసిక జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరు అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న వస్తువులకు బ్రాండింగు, మార్కెటింగు సౌకర్యం కల్పించాలని తెలిపారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. సత్యనారాయణ గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలను, రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయంట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఉప ప్రాంతీయ మేనేజర్ శ్రీవాసరావు, ఆర్.బి.ఐ ఎల్.డి.ఒ. రాజేష్ కుమార్ కుంద్, నాబార్డ్ డీడీఎం సమంత్ కుమార్, డైరెక్టర్ ఎస్బిఐ రాజేశ్వరరావు , డిఆర్డిఎ, పథక సంచాలకులు కె.శచీదేవి, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా పశుసంవర్ధకశాఖా అధికారి డా.బి.రామమోహన రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.ఎ. రహీమ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణకు తరలిరండి

**: మాజీ మంత్రి అమర్నాథ్**



**రావికమతం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ సభకు తరలిరావాలని మాజీమంత్రి చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అనకాపల్లి రింగ్ రోడ్ లో ఉన్న పార్టీ కార్యాలయంలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్తకు సైతం పార్టీ అండగా ఉండేందుకు పార్టీ డిజిటల్ బుక్ రూపొందించిందని పేర్కొన్నారు దీనిలోకి సులభతరంగా లాగిన్ అయి వ్యక్తిగత సమస్యలు, అధికార పక్షం నుంచి ఎదురైన దాడులు వివరాలను క్యూఆర్ కోడ్ ఆధారంగా క్షణాల్లో పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియజేయవచ్చునన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త డీజిల్ బుక్ క్యూఆర్ కోడ్ ను సేవ్ చేసుకోవాలని కోరారు.

## ఉత్తమ సొసైటీగా నాగులపల్లి



**మునగపాక, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:**మండలంలో నాగులపల్లి పిఎసిఎస్ రాష్ట్రంలోని ఉత్తమ సొసైటీ గా గుర్తింపు లభించిందని పర్సన ఇంచార్జ్ ఎల్లపు భాస్కరరావు తెలిపారు శుక్రవారం జరిగిన మహాజ నసభలో 24- 25 ఆర్థిక సంవత్సరానికి 56,12,000/ నికర లాభం వచ్చిందని, దీనిలో 15% విజయదశమికి బోనస్ రూపంలో రైతులకు పంపిణీ చేయడానికి తీర్మానించారు, సంఘ వార్షిక నివేదికను సీఈవో మల్ల చంద్ర స్వామి నాయుడు రైతులకు చదివి వినిపించారు, సంగం 36 కోట్లు వ్యాపార లావాదేవీలు జరుపగా 56 లక్షలు నికర లాభం వచ్చిందని తెలియజేశారు, సంస్థ చైర్మన్ ఎల్లప్ప భాస్కరరావు, మాజీ అధ్యక్షులు మల్ల ఉమామహేశ్వరరావు, వేగి సోమేశ్వరరావును సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు, గత పాలకవర్గం, సిబ్బంది, కృషి, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో కట్టడంలోనూ అధిక లాభాలు వచ్చి, ఉత్తరాంధ్రాకే ఉత్తమ సోసైటీగా, గుర్తింపు వచ్చింది,మన సొసైటీని ఆదర్శంగా తీసుకొని ఇతర సొసైటీలు సందర్శించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు, సొసైటీ పరిధిలో 12 గ్రామాల రైతులు సీనియార్టీ, సభ్యులను, ఉత్తమ రైతులుగా గుర్తించి సన్మానించారు, ఈ కార్యక్రమంలో మునగపాక పిఎసిఎస్ చైర్మన్ విల్లూరి నర్సింగరావు, డైరెక్టర్స్ కొంతం జగదీశ్వరరావు, సుందరపు శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# ఆర్ఈసిఎస్ లో మంచి అధికారులను నియమించి కోఆపరేటివ్ సెక్టార్‌లో కొనసాగించాలి..

**- అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో రూరల్ ఎలక్ట్రికల్ కోఆపరేటివ్ సొసైటీ ఉందని అటువంటి కోఆపరేటివ్ సొసైటీని మంచి అధికారులు నియమించి కొనసాగే విధంగా చూడాలని ఎమ్మెల్యే కొణతాల శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లిలో ఉన్నట్లే కుప్పం, శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి లో కూడా ఉందన్నారు. 2021లో ఆర్ ఇ సి ఎస్ లలో ఎక్కువ అవినీతి జరుగుతుందని ఉద్దేశంతో వాటికి ఎలక్ట్రిసిటీ రాయితీ ఇవ్వకుండా ఏపీ ఈ ఆర్ సి రెగ్యులరిటీ కమిషన్ ఏపీ ఈపీడీసీఎల్ కు వ్యాపార లావాదేవీలు చూడమని అప్పగించడం జరిగిందన్నారు. వాస్తవానికి అవినీతి జరిగినప్పుడు అవినీతిపై దర్యాప్తు చేయకుండా 51 ఎంక్వైరీ మూడుసార్లు వెళ్లినప్పటికీ ప్రతిసారి కూడా హైకోర్టు లో స్టే తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. వీటిపై ఒక విచారణ ఎంక్వయిరీ చేయాలని కోరారు. అధికారులను మార్పు చేసిన అదే స్థాయిలో అవినీతి జరుగుతుందని ఆరోపించారు. దీనిపై చర్య తీసుకుని ఒక విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలన్నారు. అంతేకాకుండా వాళ్ళ వ్యాపార లావాదేవీలు ఏపీ ఈపీడీసీఎల్ ఇస్తే కోఆపరేటివ్ సంబంధించిన ఆస్తులు డిపాజిట్లు ట్రాన్స్ఫర్ చేసుకోవడం జరిగిందన్నారు. కోఆపరేటివ్ ద్వారా ఒక పాలిటెక్నిక్ కళాశాల నిర్వహిస్తున్నారని వారికి 8 నెలలుగా జీతాలు ఇవ్వకుండా రోడ్డుని పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి జీతాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కో-ఆపరేటివ్ రెండున్నర కోట్లు ఆర్ ఈ సి ఎస్ కు ఇస్తే అవి కూడా ఏపీ ఈపీడీసీఎల్ ఖాతాలో బదిలీ చేసుకున్నారని చెప్పారు. స్టాక్ కూడా సుమారు మూడున్నర కోట్లు బదిలీ చేసుకొని కనీసం జీతాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఒక త్రిశంకు స్వర్గం లో ఆర్ఇసిఎస్ ఉందన్నారు.



అయితే ప్రభుత్వం కోఆపరేటివ్ సెక్టార్ కు అప్పగించాలి లేదా ఏపీ ఈపీడీసీఎల్ కు ఇస్తారా? లేదా అన్నది త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలన్నారు. అవినీతిపై విజిలెన్స్ దర్యాప్తు అప్పటి నుండి ఇప్పటివరకు ఏపీ ఈపీడీసీఎల్ కు వెళ్లిన తరువాత కూడా చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడా ఏపీ ఈపీడీసీఎల్ ఉద్యోగులు పనిచేయకుండా జీతాలు తీసుకుంటున్నారని విమర్శించారు. కొంతమంది పదవి విరమణ చేసిన వాళ్లకి జీతాలు ఇస్తున్నారని చెప్పారు. ఉద్యోగం చేస్తున్న పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయులకు జీతాలు 8నెలలుగా లేవన్నారు. ఈ అక్రమాలపై విజిలెన్స్ ఎంక్వైరీ వేసి దర్యాప్తు చేయాలన్నారు. దీనిపై చర్యలు తీసుకుని కో-ఆపరేటివ్ రంగానికి ఇస్తారా? ఏపీ ఈపీడీసీఎల్ లో విలీనం చేస్తారా? ఒక్క క్లారిటీ ఇవ్వాలన్నారు. కుప్పం సొసైటీ కో-ఆపరేటివ్ రంగంలో కొనసాగుతుందని అదేవిధంగా అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలో మంచి అధికారులు పెట్టి ఆర్ఇసిఎస్ ను యధావిధిగా కొనసాగించి ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా కృషి చేయాలని కోరారు.

## జిఎస్టి ప్రయోజనాలపై ప్రజలకు వివరించండి

**జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 26, మేజర్‌న్యూస్:** జి.ఎస్.టి. సంస్కరణలను, వాటి ప్రయోజనాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో వాణిజ్యపన్నులు, వ్యవసాయ,గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధకశాఖ, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో అమలులోకి వచ్చిన జి.ఎస్.టి.లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మెంబర్లుగా ఉంటూ 56వ జి.ఎస్.టి. కౌన్సిల్ సమావేశం ద్వారా అతి పెద్ద సంస్కరణలు అమలులోనికి వచ్చాయని తెలిపారు. నాలుగు స్లాబులలో గల పన్ను విధానాన్ని రెండు స్లాబులకు కుదిస్తూ 12 శాతం స్లాబులో ఉన్న 99శాతం వస్తువులు, సేవలను 5శాతానికి తగ్గించడం జరిగిందని, 28శాతం స్లాబులో గల 90శాతం వస్తువులు,సేవలను 18 శాతం స్లాబ్ కు తగ్గంచడంజరిగిందని తెలిపారు. దీనివలన ప్రజలకు కలిగిన ప్రయోజనం తెలిపే నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సెప్టెంబరు 25 తేది నుండి అక్టోబరు 19వ తేది వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎగ్జిబిషన్లు, ర్యాలీలు, మేళాలు, మండల,గ్రామస్థాయిలో సభలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖలు పాల్గొనాలని, ప్రజల కు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్ర మాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, కమర్షియల్ టాక్స్ జాయింటు కమిషనరు, జిల్లా వ్యవసాయశాఖాధికారి, డి.ఆర్.డి.ఎ. ప్రోజెక్టు డైరెక్టరు, మెప్మా ప్రోజెక్టు అధికారి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి పాల్గొన్నారు.




## ఈవిఎం గోదాం కలెక్టర్ తనిఖీ



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** ఈవిఎం గోదాము లను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను తెరిపించి, లోపల గదుల్లో ఉంచిన ఈవిఎంలను పరిశీలించారు. మొత్తం ఏడు నియోజకవర్గాల గదులను తనిఖీ చేశారు. అనంతరం సీళ్లను వేయించారు. గోదాములవద్ద భద్రతను సమీక్షించారు. సీసీ కెమెరాలు, టీవీలను పరిశీలించారు. అప్రమత్తుంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆర్‌డిఓ డి.కీర్తి, అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ జేమ్స్, నెల్లిమర్ల తాహసీల్దార్ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ జయరామ్, ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కరరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటి నుండే పిల్లలకు బాధ్యతలు నేర్పాలి

**– శిక్షలు కఠినంగా ఉన్నపుడే భయం కలుగుతుంది – రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ డా.రాయపాటి శైలజ**



**విజయనగరం, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** ఆడ, మగ పిల్లలకు ఇంటి నుండే బాధ్యతలు నేర్పాలని, తల్లి దండ్రులే సంస్కారాన్ని నేర్పించి బయటకు పంపిస్తే చెడు పనులు చేయరని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ డా.రాయపాటి శైలజ తెలిపారు. ఆడ, మగ వివక్ష లేకుండా ఇద్దరినీ సమానంగా చూడాలని ప్రస్తుతం పరిస్థితుల్లో ఇద్దరికీ స్వీయ రక్షణ అవసరం ఉందని అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియం లో శుక్రవారం 8 వ రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న మహిళా కమిషన్ ఛైర్పర్సన్ శైలజ మాట్లాడుతూ ఆడవారికి ఆపదలు పక్కనే పొంచి ఉంటాయని, తెలిసిన వారి నుండే ఎక్కువ ముప్పు కలుగుతుందని పేర్కొన్నారు. ఆడవారి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, మహిళలు సురక్షితంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలు పని చేసే చోట కళాశాలల్లో, కార్యాలయాల్లో , ప్రతి సంస్థల్లో మహిళా రక్షణ కమిటీ లు తప్పక ఉండాలని తెలిపారు. మహిళల పై అఘాయిత్యాలు జరిపిన వారి పై శిక్షలు కఠినంగా ఉండాలని అప్పుడే నేరం చేయడానికి భయం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం పై నమ్మకం ఉంది కనుకనే అనేక మంది బయటకు వచ్చి కేసులు పెడుతున్నారని, మహిళల రక్షణకు, ఆరోగ్యానికి, అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. సోషల్ మీడియా వలన మహిళలకు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసున్న స్త్రీ శక్తి వలన మహిళల స్వేచ్ఛ పెరిగిందని, ఆర్థికంగా భారం తగ్గడం తో వారు మరింత సాధికారత దిశగా అడుగులు వేసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం , గౌరవం పట్ల ప్రధాని మోడీ కి శ్రద్ధ ఉంది కనుకనే అయన పుట్టిన రోజునాడే మహిళల కోసం అనేక ఉపయోగకరమైన పథకాలను ప్రకటించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేసి రవాణా ఖర్చులను మహిళల అవసరాలకు ఉపయోగ పడేలా చేశారన్నారు. గర్భిణీలంతా దేశానికి సేవ చేసే గొప్ప బిడ్డలకు జన్మనివ్వాలని అన్నారు. న్యాస సేవా అధికార సంస్థ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పోష్ చట్టం ప్రకారంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే మహిళల పై లైంగిక వేధింపులకు గురి చేసిన యెడల వారిపై చట్టం ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . పోక్సో చట్టం , గృహ హింస చట్టం పై అవగాహన కలిగించారు. న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలను పొందవచ్చునని తెలిపారు. భార్య భర్తల గొడవలో , ఆస్తుల వివాదాల్లో లోక్ అదాలత్ ద్వారా సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. స్త్రీ శిశు అభివృద్ధి అధికారి విమలా రాణి , చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ హిమ బిందు, మహిళా కమిషన్ డైరెక్టర్ నాగమణి, డి.చం.హెచ్.ఓ డా. జీవన రాణి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.ఆర్.డి.ఏ ఏ.పి.డి సావిత్రి, ఆర్ డబ్ల్యు.ఎస్ ఎస్.ఈ కవిత , సి.డి.పి.ఓ లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15 మంది గర్భిణీ స్త్రీ లకు పూలు, పండ్లు, పౌష్టికాహారం అందించి సీమంతం చేసారు. అనంతరం నహిలా కమిషన్ ఛైర్పర్సన్ ప్రభుత్వ ఆసుపత్రి లో నున్న వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించారు.

## రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యం

**– ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు**




**భోగాపురం, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, రైతులు పండించిన పంటకు నాణ్యమైన ధర కల్పించడంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని వనరులను వారికి నేరుగా అందజేయాలని ఏపీ మార్ఖ్పెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శుక్రవారం విజయవాడ మార్క్‌ఫెడ్ కేంద్ర కార్యాలయంలో మార్క్‌ఫెడ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ తో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కొత్త ప్రాజెక్టులు, మార్కెట్ విస్తరణ, సహకార రంగ బలోపేతంపై విస్తృతంగా వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ఎండి మణిజీర్ జిలానీ, మార్క్‌ఫెడ్ జిఎం శ్రీనివాసరావు, ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ అభివృద్ధి సాధించాలి : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు





**బాడంగి, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎరుకుల పాకల గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గజ రాయిని వలస ఎంపీటీసీ పాలవలస గౌరు కుటుంబం ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం శనివారం జరగనుంది. అయితే ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విశాఖపట్నంలో నూతన రైల్వే లైను ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావాల్సి రావడంతో, ఆయన ముందుగానే శుక్రవారం గౌరు నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్తగా ప్రారంభించబోయే పెట్రోల్ బంకును పరిశీలించగా, గౌరు కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, సన్మానం చేశారు. ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ, "పెట్రోల్ బంకు దినదినాభివృద్ధి చెందాలి. పార్టీ బలోపేతానికి గౌరు కుటుంబం సహా టిడిపి కార్యకర్తలందరూ కృషి చేయాలి"లన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపిటిసి పాలవలస గౌరు లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి గజరాయినివలస సర్పంచ్ ఎం.సత్యం వైస్ ప్రెసిడెంట్ కామునాయుడు, ఇరు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవతార రూపిణి శ్రీ మహాలక్ష్మి రూపంలో...





**పూసపాటిరేగ, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రోత్సవాలు భవానీ భక్తుల నడుమ ఆధ్యాత్మిక భావనతో కొనసాగుతూనే ఉన్నాయి. అందులో భాగంగా మండలంలోని పేరాపురంలో నిర్వహించిన భవాని పీఠం సన్నిధిలో ఐదో రోజైన శుక్రవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి రూపంలో కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి లేత గులాబీ చీరతో పాటు వివిధ పుష్పాలంకరణ తో అమ్మవారికి నిజరూప దర్శనాన్ని అందించారు. భవాని భక్తులు అమ్మవారికి పసుపు కుంకాలతో లలితా సహస్రనామాలు, దేవి ఖడ్గమాల, పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. కుమిలి ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న కాళికాదేవి అమ్మవారికి శ్రీ మహాలక్ష్మి రూపంలో నిజరూప దర్శనాన్ని అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదరావు, కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి శుద్యోదక స్నానంతో పాటు వస్త్రధారణ, వివిధ పుష్పాలంకరణలతో పాటు శ్రీ మహాలక్ష్మి రూపంలో కరెన్సీ నోట్లను కూడా అలంకరించారు. అనంతరం లోక కళ్యాణార్థం ప్రత్యేక హెూమాన్ని కూడా నిర్వహించారు. స్థానిక దుర్గాదేవి ఆలయంలో కూడా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి రూపంలో దర్శనం ఇవ్వగా ప్రత్యేక కొంక మార్చములతో పాటు రవ్వ కేసరి ప్రసాదాన్ని అమ్మవారికి నివేదించారు. పూసపాటి రేగ దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, అమ్మవారి అలంకరణలు ఆకట్టుకున్నాయి. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కొప్పెర్ల లో భవానీ పీఠం ఆధ్వర్యంలో దుర్గాదేవి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి రూపంలో దర్శనమి వ్వ గా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓ ప్లాంట్లను తనిఖీ చేస్తాం : కమిషనర్ నల్లనయ్య వెల్లడి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** నగర పరిధిలో ఉన్న ఆర్‌ఓ ప్లాంట్లను తనిఖీ చేయనున్నట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల విస్తరించిన డయేరియా కేసులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సురక్షితమైన నీటిని అందించే ప్రయత్నంలో భాగమే ఆర్ ఓ ప్లాంట్ల తనిఖీ ప్రక్రియ అని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపడుతున్నామన్నారు. పరిశీలన బృందానికి ఆర్‌ఓ ప్లాంట్ నిర్వాహకులు సహకరించాలన్నారు.

ప్లాంట్ నిర్వహణ అనుమతులకు సంబంధించిన అదీకృత పత్రాలను పరిశీలన బృందం అడిగినప్పుడు తప్పనిసరిగా చూపించాలన్నారు. నీటి నమూనా పరీక్షలకు అవసరమైన రుసుమును నిర్వాహకులే చెల్లించాలన్నారు. ప్లాంట్ ప్రాంగణం యంత్రాలు, పరికరాలను, పరిశీలనకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

**- జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- ధరల పై పోస్టర్లు ఏర్పాటు చేయాలి**

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, సెప్టెంబర్, 26 మేజర్‌న్యూస్:** ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మారిన జియస్టీ పై ప్రభుత్వ శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమంనకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన ధరల విషయంపై ప్రజలకు తెలియజేయాలన్నారు. 4 వారాల షెడ్యూల్ ను సవివరంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇంటింటికి వెళ్ళి జీఎస్టీ తగ్గింపు, తగ్గింపు వలన సేవింగ్స్ గూర్చి ప్రజలకు వివరంగా తెలియజేయాలని ఆదేశించారు. జీఎస్టీ పై పోస్టరు విడుదల చేసి ప్రజలను అవగాహన పరచాలన్నారు. మొదటి వారం షెడ్యూల్ ను విడుదలైనట్లు తెలిపారు. పోస్టర్లు తయారు చేసి సచివాలయాలు, గ్రామ, మండలాల వారీగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా ఎక్కువ ధరలకు విక్రయించరాదన్నారు. జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. జీఎస్టీ డిప్యూటీ కమిషనర్, శ్రీకాకుళం జిల్లా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ నోడల్ ఆఫీసర్ స్వప్న దేవి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై కార్యక్రమం ఈ నెల 22వ తేదీన ప్రారంభమైంది, 25 నుంచి 29 వరకు జరిగే సేవింగ్స్ పై ఇంటింటికి వెళ్లి చెప్పడం, సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులు, అక్టోబరు 7 నుండి 13 వరకు విద్య, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, తదితరమైనవి, అక్టోబర్ 14 నుండి 18 వరకు టూరిజం, సేవా రంగం, రెన్యూబుల్ ఎనర్జీ, ఆటో మొబైల్స్, తదితరమైనవి, అక్టోబరు 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దీపావళి వేడుకలతో ఒక గొప్ప ముగింపు కార్యక్రమం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను వివరించారు. సేవింగ్స్ అయ్యే అమౌంట్ గూర్చి ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.



పేద, మధ్యతరగతి వర్గాల ప్రతి కుటుంబానికి కొంత మేర డబ్బులు ఆదా అవుతాయన్నారు. వ్యాపారులకు అమ్మకాలు కూడా పెరుగుతాయన్నారు. రోజు వారీ ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ 0% లేదా 5% మాత్రమే ఉంటాయని, ప్రస్తుతం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయన్నారు. 99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితంగా ఉన్నాయన్నారు. లేదా 5% లేదా 18% జీఎస్టీ ని కలిగి ఉన్నట్లు వివరించారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ చంద్రకళ మాట్లాడుతూ జీఎస్టీని నాలుగు శ్లాబులు నుండి రెండు శ్లాబులుగా ప్రభుత్వం తీసుకు వచ్చినట్టు చెప్పారు. గ్రామ సచివాలయాలు, స్వయం సహాయక సంఘాలు గ్రామ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. డ్వామా పీడీ సుధాకర్, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మణమూర్తి, డిపిఓ భారతి సౌజన్య, తదితరులు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కు సంబంధించి సూచనలు, సలహాలు అందించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు డిపిఓ కె. భారతి సౌజన్య, మత్స్య శాఖ జిల్లా అధికారి సత్యనారాయణ, ఆర్ఐఓ దుర్గారావు, లీగల్ మెట్రాలజి అధికారి, నరసన్నపేట, ఆమదాలవలస, కాశీబుగ్గ అసిస్టెంట్ జీఎస్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూములను రెవెన్యూ పరిధిలోకి తీసుకురావాలి

**- అసెంబ్లీలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**గార, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** గార మండలంలోని మొగలదలపాడు గ్రామంలో భూములు రెవెన్యూ పరిధిలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అసెంబ్లీలో గార మండలం మొగదలపాడు గ్రామస్తులు తమ భూములపై పడుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తెచ్చారు. గత కొన్నేళ్లుగా అక్కడి భూములు అటవీశాఖ పరిధిలోనూ, కోస్టల్ కారిడార్ పరిధిలోనూ ఉండి పోవడంతో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు నోచుకోవడం లేదని తెలిపారు. దీంతో తమ భూములపై తమకు ఎటువంటి హక్కు లేకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, సంబంధిత రెవెన్యూ మంత్రి స్పందించి మొగదలపాడు భూములను రెవెన్యూ పరిధిలోకి తీసుకు వచ్చి నోటిఫై చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే తమ సమస్యలను అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించడంపై గార మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# నభూతో అన్నట్లు కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు విజయవంతం

**- రేయింబవళ్లూ శ్రమించిన అధికారులు, సిబ్బంది**

**- అన్ని ముఖ్య శాఖల అధికారులక ధన్యవాదాలు చెప్పిన మంత్రి**

**- జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 26, మెజర్ న్యూస్:** కోటబొమ్మాళి మండలం, టెక్కలి నియోజకవర్గం: కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ముఖ్యంగా రేయింబవళ్లూ శ్రమించిన యంత్రాంగానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి పదిరోజులుగా ఏర్పాట్లలో తలమునకలయిన అధికార, అనధికార వర్గాల కృషి అలానే పారిశుద్ధ్య సిబ్బంది అంకిత భావం మరువలేనిదని అన్నారు. సచివాలయంలో ఉంటూ తాను నిర్దేశం ఇచ్చిన ప్రతి మాటనూ పాటించి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అమ్మవారి భక్తులకు ఏ ఆటంకం రాకుండా దివ్య దర్శనం అయ్యేందుకు ఎక్కడా అసౌకర్యానికి తావులేకుండా కృషి చేసిన పోలీసు సిబ్బంది సేవలు స్మరణీయం అని కొనియాడారు. అలానే ఆర్టీసీ సిబ్బంది సేవలు, ఉత్సవాలలో వలంటీర్ల సేవలు ఎంతో బాగున్నాయని, వందేళ్ల ఉత్సవానికి వన్నె తెచ్చే విధంగా కళా బృందాలు ఎంతగానో కృషి చేశాయని, శోభాయాత్రతో ఉత్తరాంధ్రుల సంస్కృతిని చాటి చెప్పారని అన్నారు. ఉత్సవాలను మరిచిపోలేని విధంగా తీర్చిదిద్దిన ప్రతి ఒక్కరికీ తన తరఫున అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలకు వన్నె తెచ్చారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి అంతా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కోటబొమ్మాళి అమ్మవారి దీవెనలు జిల్లా ప్రజలపై ఉండాలని మరొక్కసారి ఆకాంక్షించారు.






# 14 కిలోల గంజాయి తో నిందితుడు అరెస్ట్



**పలాస, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** పలాస రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం పై శుక్రవారం 14 కిలోల గంజాయిని అక్రమంగా తమిళనాడు రాష్ట్రానికి తరలించేందుకు సిద్ధంగా ఉన్న నిందితుడు మెరీను జి.ఆర్.పి. పోలీసులు ఏ.కోటేశ్వరరావు తన సిబ్బందితో కలసి మెరీను అరెస్ట్ చేసి ఆయన వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.నింధితుడు 14 కిలోల గంజాయిని రాయఘడలో 71 వేల రూపాయలకు కొనుగోలు చేసి అక్కడ నుంచి పలాస వరకు బస్సులో రవాణా చేసి పలాస రైల్వే స్టేషన్ నుంచి తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా గంజాయిని తరలిస్తుండడంతో పట్టుపడ్డారని నిందితుడు మెరీను అరెస్టు చేసి ఆయన వద్ద నుంచి గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని కోర్టులో హారుపరిచామని జిఆర్పి పోలీసులు తెలిపారు.

# సాంకేతిక నిఘా, సమగ్ర భద్రతా చర్యలతో శాంతియుతంగా ఉత్సవాలు

**: జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో జరిగిన కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు అశేష భక్తజన సందోహం నడుమ అత్యంత వైభవంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి అని,ఉత్సవాల కోసం పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి చర్యలు చేపట్టడం వల్ల ప్రజలు భక్తి, శ్రద్ధలతో ఉత్సవాలను ఆనందంగా జరిగాయని,జిల్లా పోలీసు శాఖ ముందస్తు ప్రణాళికతో సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగింది అని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శుక్రవారం వెల్లడించారు. మూడు రోజులు పాటు జరిగిన ఉత్సవాల సందర్భంగా పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా వ్యవస్థ, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలను నియమించి, సీసీ కెమెరాలు, డ్రోన్లు ద్వారా నిరంతరం కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షించి ముఖ్యంగా డ్రోన్లు ద్వారా రద్దీ ప్రదేశాలపై ప్రత్యేక నిఘా పెట్టారు.పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి చర్యలు చేపట్టడం వల్ల ప్రజలు భక్తి, శ్రద్ధలతో ఉత్సవాలను ఆనందంగా గురువారం రాత్రి తో ముగించుకున్నారు. రహదారి మార్గాలు,ప్రధాన వీధులు, శోభాయాత్ర మార్గాలు, సంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్ ప్రదేశాలు, హెలికాప్టర్ రైడ్,ఆలయ పరిసరాల్లో పోలీసు అధికారులు,సిబ్బంది తోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం, సమన్వయం చేసి భద్రతను మరింత బలోపేతం చేశారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా అదనపు పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ సాఫీగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.పిల్లలు, మహిళలు తప్పిపోకుండా ప్రత్యేక 'పోలీసు ఔట్ పోస్టు ' ఏర్పాటు చేయగా, ఉత్సవ సమయంలో తప్పిపోయిన పలువురు చిన్నారులను పోలీసులు తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా చేర్చారు. అత్యవసర పరిస్థితులలో వైద్య సహాయం కోసం అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది, భద్రత దృష్ట్యా ఫైర్ ఇంజిన్లను ఉంచారు. ఉత్సవ ప్రాంతాల్లో నిరంతర గస్తీ ప్రత్యేక నిఘా వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ కొనసాగించారు.



# శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

**- మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్**



**ఆరిలోవ, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డు గాంధీ నగర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారిగా దర్శనమిచ్చారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆహ్వానం మేరకు మహా విశాఖ నగర్ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమార్ శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం విశాఖ నగర ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న, సంతోష్, సత్తిబాబు, శివ, అర్జున్, పారిపిల్లి, గోవింద్, సతీష్, అలాగేయ్ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**గాజువాక, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** బానోజీ తోటలోని వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో లక్ష్మీ అమ్మవారు శుక్రవారం దర్శనమిచ్చారు. గరుడాద్రి కొండపై వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడి ఆలయంలో అమ్మ లక్ష్మీదేవి ఈ నవరాత్రుల్లో రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం ఇస్తున్నారు. అమ్మ అనుగ్రహం ప్రతి ఒక్కరికి కూడా ఉండాలని కోరుకుంటూ సాయంకాలం ఆరు గంటలకి ప్రతిరోజు కూడా అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ యొక్క కుంకుమ పూజలో పాల్గొని లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందగలరని ఆలయ ప్రతినిధులు తెలిపారు.

## అక్టోబర్ 4న జడ్పీ సర్వసభ్య సమావేశం

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** అక్టోబర్ 04న జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సీఈవో పి. నారాయణమూర్తి ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 04న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఛైర్పర్సన్ అధ్యక్షతన స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో జరగనుందని సి ఇ ఓ తెలిపారు. సమావేశానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం ఉదయం 10.30 గంటల నుంచి కొనసాగుతుందన్నారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు హాజరుకావాలని కోరారు.


## డాక్యుమెంట్లు పోయినవి

విశాఖపట్నంకు చెందిన చిర్ల సత్యనారాయణ రెడ్డి అను నేను తేదీ 10 -9 -2005న డాక్యుమెంట్ నెంబర్ 341/2001, 342/2001, 344/2001, సబ్ రిజిస్టర్ ఆఫీస్ భీమునిపట్టణంలో రిజిస్టర్ అయినా మూడు ఒరిజినల్ డాక్యుమెంట్లు కలిగిన సంచిని గండిగుండం చెక్కు పోస్ట్ రామవరం హైవే నుండి మార్కెట్ కి వెళ్తుండగా సంచి జారిపోయి పోయినవి ఎవరికైనా దొరికిన దొరికిన ట్లయితే ఈ కింద నెంబర్‌కి 9849315779 సంప్రదించవలసినదిగా కోరడమైనది.

ADVT


# దారపాలెంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి అక్రమ నిర్మాణం

**- పట్టించుకోని ఏసిపి శాస్త్రి**
**- నోటీసులు ఇవ్వడానికి భయపడుతున్న సచివాలయం సెక్రటరీ**
**- తెలుగు తమ్ముడు అక్రమ వసూలు**



**ఆరిలోవ, సెప్టెంబర్ 26 మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు దారపాలెం 12 వ సచివాలయం పరిధిలో వర్మ రాజు అనే స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ ఉద్యోగి స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకొని భారీ నిర్మాణం చేపట్టి దానిపై అదనపు అంతస్తుకు ఎటువంటి అనుమతులు లేకుండా లక్షల లో జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ నిర్మాణం చేపట్టాడు. ఈ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి కాకుండా అక్కడ అసోసియేషన్ సెక్రటరీగా పనిచేస్తున్నాడు. అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణానికి తెలుగు తమ్ముడు ప్రసాద్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేరు చెప్పుకుంటూ నిర్మాణదారుల నుంచి వసూలుకు పాల్పడుతూ భవన నిర్మాణ యాజమానుల వద్ద నుంచి లక్షలు దోచేస్తున్నాడని పలువురు చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో టిడిపిలో వార్డు అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో వార్డుల్లో కొత్త అధ్యక్షులను నియమించడానికి ఎమ్మెల్యే సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే ఈ పదవి నాకేనంటూ ఎమ్మెల్యే నేను ఏదంటే అదే అని ప్రచారం చేసుకుంటున్నాడు. ఇప్పుడే వసూళ్లకు పాల్పడుతుంటే ఈ టిడిపి అధ్యక్షులు పదవి ఇస్తే వార్డు అంతా కబ్జాలకు గురవుతుందని, ఇటువంటి వారిని ఎమ్మెల్యే దగ్గరకు చేరనివ్వకూడదని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్మ రాజు అక్రమ అదనపు అంతస్తుకు నోటీసులు ఇవ్వడానికి సచివాలయం సెక్రెటరీ భయపడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీబీ శాస్త్రి స్పందించి పై అదనపు అక్రమ అంతస్తును పూర్తిగా తొలగించి, కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

# విశాఖలో కన్యాకుమారి సినిమా టీం సందడి..

**సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపిన డైరెక్టర్ అట్టాడ సృజన్**




**విశాఖపట్నం, సెప్టెంబర్ 26 మేజర్‌న్యూస్:** కన్యాకుమారి సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షక దేవుళ్లకు పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పున్నట్లు సినీ దర్శకులు అడ్డాడ సృజన్ కృతజ్ఞతలు తెలిపారు. దాబా గార్డెన్స్ లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటెంట్ ఉంటే చిన్న సినిమా ను సైతం ప్రేక్షకులు ఆదరిస్తారని చెప్పడానికి కన్యాకుమారి సినిమా ఒక నిదర్శనం అన్నారు. తమ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో సినీ థియేటర్లో అనుకున్న స్థాయిలో వేయలేకపోయామని చెప్పారు. అయితే ఓటీటీలో కన్యాకుమారి సినిమాను ప్రేక్షకులు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. ఓటీటీలో టాప్ టెన్ సినిమాల్లో ఒకటిగా తమ సినిమా నిలబడ్డం ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ రచయిత అడ్డాడ అప్పలనాయుడు మాట్లాడుతూ చక్కటి కథతో ఎటువంటి సెక్స్ వేయకుండా నేచురల్ గా తీసిన సినిమా కన్యాకుమారి అన్నారు. ఒక మంచి రైతు కావాలనుకున్న యువకుడు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలనుకునే యువతి ప్రేమ కథ చిత్రం కన్యాకుమారి అని వివరించారు. వారి ఇరువురి ప్రేమకు, వారి జీవిత లక్ష్యం కు మధ్య జరిగిన సంఘర్షణ నేపథ్యంలో కథ నడుస్తుందని చెప్పారు. అంతేకాకుండా ఈ సినిమా తీయడానికి సుమారు ఏడాది కాలం పట్టిందన్నారు. ఇందుకు ప్రధాన కారణం దుక్కు దున్నులోపట్నుంచి పంట చేతికి వచ్చేవరకు అంత సహజంగా తీశారని చెప్పారు. కన్యాకుమారి చిత్ర కథానాయికి గీత షైనీ మాట్లాడుతూ తాను నటించిన కన్యాకుమారి సినిమా ను రోజురోజుకి ఆదరించే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా పెరగడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఆహా లో చూడాలని ప్రేక్షకులను కోరారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు అట్టాడ సృజన్ హీరోయిన్ గీత్ షైని అట్టాడ అప్పల నాయుడు ఎంవీస్ శర్మ మజ్జి దేవిశ్రీ దండు నాగేశ్వరావు జరజాపు త్రినాథ్ మణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి పరకామణిలో చోరీకి పాల్పడిన వైకాపా దొంగలపై ఉక్కు పాదం మోపాలి

**- ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల డిమాండ్**



**గాజువాక, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల ఆలయం పరకామణిలో చోరీలకు పాల్పడిన వైకాపా దొంగల ముఠా పై ఉక్కు పాదం మోపి హిందువుల మనోభావాల్ని గౌరవించాలని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గాజువాక నియోజవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక పార్టీ కార్యాలయంలో మహా పాపం ౦ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ అవమానాన్ని భరించరు అని వైకాపా దొంగలు పాల్పడిన పరకామణి లో చోరీపై గోడ పత్రికలు ఆవిష్కరించారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైకాపా దొంగల ముఠా పథకం ప్రకారము తిరుమలలో వెంకటేశ్వర స్వామికి అడుగడుగునా అవమానాన్ని కలుగజేసింది అన్నారు . స్వామి తో పెట్టుకున్న వ్యక్తి చరిత్రలో మిగలలేదని అన్నారు. అన్యమతస్తుల్ని పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానానికి చైర్మన్గా మరియు పాలక మండలి సభ్యులుగా నియమించి. అనేక ఘోరాలకు, నేరాలకు పాల్పడిందన్నారు. పరకామణి చోరీపై సమగ్రమైన విచారణ జరిపి దోషులపై ఉక్కు పాదం మోపి హిందువుల ఆత్మగౌరవాన్ని గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్, 73 అధ్యక్షులు సింగూరి అనంత్, 72వ వార్డు అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు, 66వ వార్డు అధ్యక్షులు గోమాడ వాసు, 77వ వార్డు అధ్యక్షులు పాల అచ్చం నాయుడు, 73వ వార్డ్ క్లస్ట్ ఇంచార్జ్ బలగ బాలు నాయుడు, 74వ అధ్యక్షులు వియ్యపు కొండబాబు, 65వ టిడిపి నాయకులు బైపల్లి గాంధీ, జిల్లా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, గాజువాక నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కే. గణపతి, గాజువాక నియోజకవర్గం టిఎన్టియుసి అధ్యక్షులు పి అంజిబాబు, సీనియర్ టిడిపి నాయకులు సింగంపల్లి దేవుడు, పసుపులేటి శ్రీనివాసరావు, అప్పలరాజు, కే కృష్ణ, నక్క రాజారావు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ప్లానింగ్ అధికారులు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

భీమిలి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్: భీమిలి( సిఐటియు) జోన్ కమిటీ ఆధ్వర్యంలో భీమిలి జోనల్ జోనల్ కార్యాలయం ముట్టడి అక్రమంగా మా కొట్టులు తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు అథారిటీ వారు స్థలంలో గత 30 సంవత్సరాల నుండి బడ్డీ కొట్లు పెట్టుకొని జీవిస్తున్న 56 కుటుంబాల్ని! బడ్డీ కొట్టు పన్ను విద్యుత్ బిల్లులు కరెంటు మీటర్లు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ జీవీఎంసీ ! టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలా తొలగిస్తారు చెప్పాలని! ఆయన అధికారులు నిలదీశారు! తక్షణమే వారు తొలగించిన చోటే బడ్డీ కొట్టులు పెట్టుకోవడానికి అనుమతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 వీధివిక్రయాల చట్టం తీసుకొచ్చిందని! చట్టంలో ఎటువంటి నోటీసు లేకుండా ఎవరిని తొలగించకూడదని అన్నారు.చట్టాలన ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈరోజు 56 కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు భవిష్యత్తు మసుగడ ఉపాధి జీవీఎంసీ వారు ప్రభుత్వమే కల్పించాలని! బలవంతంగా క్రేన్లతో పగలగొట్టిన బడ్డీ కొట్టులకి నష్ట పరిహారం చెల్లించాలని! జీవీఎంసీ జోనల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో అప్పలనాయుడు డిమాండ్




చేశారు! అనంతరం జోనల్ కమిషనర్ వచ్చి నాలుగు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తానని! అంతవరక మీ ప్లేసుల్లో వ్యాపారాలు చేసుకోవచ్చని నాలుగు రోజుల తర్వాత బడ్డీ కొట్టులు పెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తామని! జోనల్ కమిషనర్ వచ్చి హామీ ఇవ్వడంతో బాధిత కుటుంబాలు ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు! ఈ కార్యక్రమంల సిఐటియు మండలఅధ్యక్షులు నేలాతి రాము బడ్డీ కొట్టల సంఘం నుండి నర్సింగరావు ప్రసాదు రామ్ నాయుడు సురేష్ గంగాధర్ ఇతర బాధితులు మహిళలు పాల్గొన్నారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 12 వినతులు



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 12 వినతులు వచ్చాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరం లో చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తో కలసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 12 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 04, 3వ జోన్ కు 04, 5వ జోన్ కు 03, 6వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను/ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ ఓపెన్ ఫోరమ్ లో విడియో కాన్ఫరెన్స్ ద్వారా డబ్ల్యూ పీ ఆర్ ఎస్ కార్యదర్శులు మీటింగ్ లో పూర్తిగా హాజరు కానందున వారిపై చర్యలు తీసుకోవాలని సిసిపి ప్రభాకారరావు కు కమిషనరు ఆదేశించారు. ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిటీ ప్లానర్లు కె.ధనుంజయరెడ్డి, మీనాకుమారి, డీసీపీలు, ఏసీపీలు, టిపిఒ లు, ఎస్టేట్ ఆఫీసరు సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన 3వ జోన్ 18వ వార్డు పరిధిలోని ఏఎస్ రాజా గ్రౌండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. 18వ వార్డు ఎ.ఎస్ రాజా గ్రౌండ్ పరిసరాలలో తొలగించిన ఆక్రమణలను పరిశీలించి, వాటిని తొలగించిన ప్రాంతంలో వ్యర్థాలను వెంటనే తొలగించి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ను ఆదేశించారు. ఆపరేషన్ లంగ్స్ ద్వారా తొలగించిన ఆక్రమణల ప్రదేశం లో డెబ్రీస్ ను, వ్యర్ధాలను వెంటనే తొలగించి పరిశుభ్ర పరచే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం శానిటరీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు హాజరును పరిశీలించి ఎన్ని గంటలకు విధులలో పాల్గొంటున్నారని శానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ ను ఆరా తీశారు. నగరంలో విరివిగా వర్షాలు పడుతున్నందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున, ఎప్పటికప్పుడు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని, నిత్యం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కాలువలలో వ్యర్థాలు లేకుండా శుభ్రపరిచి ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని శానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ ను కమిషనరు ఆదేశించారు.


## పాలవలస లో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్



ఆనందపురం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలంలో పాలవలస గ్రామ పంచాయతీలో మహిళలు అందరికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్ ఆరోగ్య వంత మైన మహిళ– శక్తి వంత మైన కుటుంబం అను సమగ్ర ఆరోగ్య ప్రచార్ సేవా, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యం తో ఈ కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు ఆరోగ్యం పై అవగాహన పెంచడం. తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్ ఆరోగ్య వంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన సమాజానికి ఆధారం మహిళల లో గుండె జబ్బులు,మధు మేహం,నోటి కాన్సర్ మరియు గర్భాశయ కాన్సర్ లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్స లను రెఫరల్ సేవలను అందించడం జరుగుతుందితెలిపారు. ఈ కార్యక్రమంలో అనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ తనని అప్పలరాజు, నిమ్మల అప్పలరాజు, మద్ది శేఖర్, డాక్టర్ల బృందం, ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి నవరాత్రులు

– మహాలక్ష్మి దేవిగా దుర్గమ్మ



ఆరిలోవ, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి గ్రామంలో జనసేన యువ నాయకులు దూళి రఘు సౌజన్య దంపతులు ఆధ్వర్యంలో దసరా నవరాత్రులు వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం శ్రీ లక్ష్మి దేవి రూపంలో అలకరించి భక్తులకు దర్శనమిచ్చారు. సరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం పర్వదినం కావడంతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. దుర్గామాతను ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలను జరుపుతున్నట్లు దూళి రఘు సౌజన్య దంపతులు వెల్లడించారు.

## కళాజాత వారిచే డెంగ్యూ, మలేరియా వ్యాధులపై యూత్ నృత్య ప్రదర్శనతో ప్రజల కు అవగాహన




కూర్మన్నపాలెం, గాజువాక, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి గాంధీ బొమ్మ జంక్షన్లో జీవీఎంసీ ఆధ్వర్యంలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వ్యాధులపై ప్రజలకు అవగాహన చేసేటట్టు కళాజాత కళాబృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అవగాహన చేస్తూ దోమల నివారణ పై మరియు పరి శుభ్రంగా ఉండుటకు కాలువలు శుభ్రంగా ఉంచాలని, పూల కుండీలు, కొబ్బరి బొండాలు, నేల కుండీలు, టైర్లు లో దోమలు ఎక్కువగా ఉంటాయన్నారు. వాటి వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ, సచివాలయం సిబ్బంది, మలేరియా సిబ్బంది, 87 వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, దుగ్గపు దానప్పలు,సచివాలయం సిబ్బంది జి జగన్నాథరావు, జి జానకి, వై వరలక్ష్మి, కే దేముడు, నర్సు మూర్తి పాల్గొన్నారు.

## స్రవంతి ట్రావెల్స్ అధినేతకు సన్మానం



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్: కార్పొరేటర్ల అధ్యయన యాత్ర సఫలీకృతం అయిందని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు పేర్కొన్నారు. 8 రోజుల కార్పొరేటర్ల అధ్యయన యాత్ర విజయవంతం చేసిన స్రవంతి ట్రావెల్స్ అధినేత రమణ ను నగర మేయర్ పీలా శ్రీనివాసరావు సూచనల మేరకు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు కార్పొరేటర్లు అధ్యయన యాత్ర పూర్తయిన సందర్భంగా ఆయనను అభినందిస్తూ సన్మానించడం జరిగిందని శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా 8 రోజుల యాత్రలో స్రవంతి ట్రావెల్స్ కనబరిచిన సేవలు అభినందనీయమని, ఈ అధ్యయన యాత్రలో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ద్వితీయంగా పూర్తి చేయడంలో స్రవంతి ట్రావెల్స్ అధినేత రమణ సఫలీకృతులయ్యారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి , బిజెపి పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ స్టాలిన్ తో పాటు అన్ని పార్టీల కార్పొరేటర్లు పాల్గొన్నారు.




## శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.అదే విధంగా మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆల యంతో పాటు రావుపల్లి,నాగూరు, శివ్వాం, రావివలస, పెద్దూరు, తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీదుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్ర మాలు జరుగుతున్నాయి. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రీదుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న పాలకొండ పోలీస్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ వీరఘట్టం రోడ్డులో గల ఇటుక బట్టీ దగ్గర మరణించి ఉన్న ఒక వ్యక్తిని పాలకొండ ఎస్సై ప్రయోగమూర్తి మరియు తన సిబ్బందితో పాలకొండ ఏరియా హాస్పిటల్ తరలించారు. ఊరు పేరు లేని మనిషి ఆయనదేవరో తెలియదు అలాంటి మనిషిని ఎస్సై ప్రయోగమూర్తి తన సిబ్బంది కలిపి సొంత వెహికల్‌లో హాస్పిటల్ తరలించిన సంఘటన పాలకొండలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మక్కువ గ్రామానికి చెందిన బుడుమూరు రవి 43 సంవత్సరాలు గల వ్యక్తిగా గుర్తించిన కుటుంబీకులు. మక్కువ గ్రామం నుంచి వచ్చిన బుడుమూరు రవి కుటుంబీకులు పాలకొండ పోలీసులకు జేజేలు పలికారు. అలాగే పాలకొండ ప్రజలు, అధికారులు ఎస్సై ప్రయెగమూర్తిని అభినందించారు.

# పార్వతీపురం మున్సిపాలిటీలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

– మున్సిపాలిటీ కి కావలసింది 9 కెఎల్డి అయితే ప్రస్తుతం వస్తున్నది 3 ఎంఎల్‌డి – తాగునీటి కోసం ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు

– మంచినీటి నిర్వహణ కోసం ఏ స్కీమ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు – అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** చరిత్ర కలిగిన పార్వతీపురం మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కోరారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ 1970లో ఏర్పడిందన్నారు. అయితే ప్రధాన సమస్య తాగునీటి సమస్యపై మీ ద్వారా సంబంధిత మంత్రికి తెలియజేస్తున్నానని స్పీకర్‌కు తెలిపారు.

ప్రస్తుతం సరఫరా అవుతున్న మంచినీరు తాగడానికి కాదు మరి ఏ ఇతర ప్రయోజనాలకు కూడా పనికిరాని విధంగా ఉందని, ఇది గత 50 ఏళ్ల క్రితం నుంచి జరుగుతున్న పరిణామమని అన్నారు. అయితే ప్రస్తుతం మా మున్సిపాలిటీకి కావలసిన తాగునీరు 9 కె ఎల్ డి అయితే కేవలం 3 ఎం ఎల్ డి తాగునీటిని సరఫరా చేస్తున్నారని, దీనివల్ల మున్సిపాలిటీ ప్రజలు చాలా నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మీ ద్వారా సంబంధిత మంత్రికి తెలియజేస్తు న్నానని అన్నారు. ప్రధానంగా మంచినీటి సరఫరాకు సంబంధించి మున్సిపాలిటీకి ఏఏ పథకాల నిధులు మంజూరు అవుతున్నాయో తక్షణమే తెలియజేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులు బట్టి చూస్తే మున్సిపాలిటీలో లక్ష మందికి తాగునీరు అందించాలంటే పెద్ద ఛాలెంజ్‌తో కూడుకున్న విషయం అన్నారు. ఈ సమస్య పరిష్కారం అవ్వాలంటే ఈ పిటిషన్‌ను మంత్రికి తెలియజేయాలన్నారు.

## అసెంబ్లీలో విప్‌లకు కేటాయించిన ప్రత్యేక ఛాంబర్స్

– నేడు లాంఛనంగా ప్రారంభించిన విప్ జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్) :** అమరావతిలో ఏడవ రోజు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపద్యంలో శుక్రవారం ప్రభుత్వ విప్ లకు అసెంబ్లీ హాల్ వెలుపల కేటాయించిన ప్రత్యేక చాంబర్‌లో కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అడుగుపెట్టి ప్రారంభించారు. ఈ మేరకు ఇకపై శాసనసభ కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో విప్ లందరూ వారికి కేటాయించిన ప్రత్యేక వారి విధులను నిర్వహిస్తుంటారు.

# జీవనశైలి మార్పుతో ఆరోగ్యం సొంతం



**సీతానగరం,సెప్టెంబర్26, మేజర్ న్యూస్ :** ఆరోగ్యకరమైన జీవనశైలితో వ్యాధులు దూరం చేయవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు వెల్లడి చేశారు. సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ పి.ఉషారాణి ఆధ్వర్యంలో పెదభోగిలలో నిర్వహించిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద అందజేస్తున్న ఆరోగ్య పరీక్షలు,వైద్య సేవలు పరిశీలించారు.ఎంత మంది వైద్య సేవలు వినియోగించుకున్నారో రికార్డులో పరిశీలించి,అందుతున్న సేవలపై,వారి అనారోగ్య సమస్యలపై అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమ వివరాల ఆన్లైన్ నమోదు తీరుపై సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్17న ప్రారంభమై అక్టోబర్ 2 వరకు కొనసాగనున్న స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. పలు ఆరోగ్య సూత్రాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. సరైన జీవన శైలి,ఆహార నియమావళి పాటించాలని నూనె,కొవ్వుతో కూడిన,తీపి పదార్థాలు ఆహారంలో సాధ్యమైనంత వరకు తగ్గించాలని,ఉప్పు కూడా మితంగా వాడాలని,పోషకాహారం తీసుకోవాలని, రోజులో కనీసం కొంత శారీరక శ్రమ ఉండాలని,నీరు ఎప్పటికపుడు త్రాగాలని,మనం నివసించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దినచర్యలో వీటిని అలవాటుగా మార్చుకోవాలని తద్వారా దీర్ఘకాలిక రోగాలు, క్యాన్సర్ బారిన పడకుండా, ఇంకా అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు, సిహెచ్.ఓ ఎస్వీ.రమణ,సూపర్వైజర్ భవాని,వైద్య సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పగూడ లో పైనాపిల్ పంట బాగుంది

– ఉద్యానవనంలో అంటుకట్టు విధానం పరిశీలన – ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఎ ద్వారా పంపిణీ చేసిన కొత్తరకం మారిషస్ పైనాపిల్ పంట బాగుందని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శుక్రవారం ఆయన సీతంపేట మండలంలోని బిల్ల గూడ, ఇప్పగూడ గ్రామాల్లో సాగు చేస్తున్న పైనాపిల్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట యొక్క సాగు విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. సక్రమమైన పద్ధతిలో సాగు చేసినట్లయితే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. దీనిద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. అదే విధంగా జీడి, మామిడి పునరుద్ధరణ పథకంలో భాగంగా జీడి, మామిడి పంట అధిక దిగుబడి వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు పీవో తెలిపారు. వచ్చే ఏడాది సీతంపేట మండలంలో ఈతమానుగూడ, కీసరజోడు, బిల్లగూడ భామిని మండలంలో పాలిష్ కోట, నల్లరాయిగూడ, మనుమకొండ గ్రామాల్లో జీడి మామిడిని ప్రయోగాత్మకంగా సాగు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల ప్రతి చెట్టుకు రెండు నుంచి మూడు కేజీల దిగుబడి పెరుగుతుందని తెలిపారు. అనంతరం సీతంపేట తురాయపువలస ఉద్యానవన నర్సరీని పరిశీలించారు. అక్కడున్న మొక్కలను పరిశీలించి, అంటుకట్టు విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఉద్యానవన శాఖ అధికారి ఎస్.వి గణేష్, హెచ్ వో జయశ్రీ, రైతులు తోట మొఖలింగం, పార్వతి, శీను తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు




**మక్కువ, సెప్టెంబర్ 26(మేజర్ న్యూస్) :** శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడిలో శరన్నవరాత్రి పేరు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఐదవ రోజైన చవితి పంచమి శుక్రవారం శ్రీ పోలమాంబ అమ్మవారు, శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు అందించి, అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షణలో కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ముందుగా మండప పునః పూజలు, లక్ష్మి సహస్ర నామ హెూమం,108 వెలగ కాయలతో చండీ సహిత శ్రీఫల హెూమం, పరివారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ సిబ్బంది ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలనూ విజయ నగరం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కె శ్రీనివాస శర్మచే శాస్త్రవేత్తంగా నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమంలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేపట్టారు.

# బాడంగి వైసీపీ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం





బొబ్బిలి, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్) : బాడంగి మండల పరిషత్ అధ్యక్షురాలు భోగి గౌరీ, వైస్ ఎంపీపీ రమేష్‌పై టిడిపి ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. గురువారం టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు ఆధ్వర్యంలో తొమ్మిది మంది ఎంపీటీసీలు బొబ్బిలి ఆర్డిఓ రామ్మోహన్ రావుకు దరఖాస్తు సమర్పించారు.మండల పరిషత్‌లో మొత్తం 14 స్థానాలు ఉండగా, గత ఎన్నికల్లో వైసీపీ ఆధిపత్యం సాధించింది. అయితే ఇటీవల కోడూరు ఎంపీటీసీ శ్రీదేవి, గూడెపువలస ఎంపీటీసీ పూడి సింహాచలం టిడిపిలో చేరడంతో పార్టీ బలం తొమ్మిదికి పెరిగింది. దీంతో వైసీపీ బలం ఐదుగురికి తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం విజయవంతం కావడం ఖాయమని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.బాడంగి ఎంపీపీ ఎస్సీ రిజర్వేషన్ కావడంతో, టిడిపి తరఫున బొత్సవాని వలస ఎంపీటీసీ యజ్జల లక్ష్మి ఎంపీపీగా ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనా వేయబడుతోంది.

**వైస్ ఎంపీపీ పదవికి గౌరు పేరు ముందుకు :**

వైస్ ఎంపీపీ పదవికి పాలవలస గౌరు పేరు ముందుకు వస్తోంది. ఎరుకులపాకల గ్రామానికి చెందిన గజరాయిని వలస ఎంపీటీసీ గౌరు, పార్టీ ఆవిర్భావం నుంచే తెంటు కుటుంబంపై విశ్వాసంతో టిడిపిలో కొనసాగుతున్నారు. గతంలో వైసీపీ పలుమార్లు ప్రలోభపెట్టినా, తన రాజకీయ గురువు తెంటు జయప్రకాష్ వద్ద నేర్చుకున్న టిడిపి సిద్ధాంతాలు, నైతిక విలువలపై కట్టుబడి, బెదిరింపులకు లొంగకుండా టిడిపినే నమ్ముకున్నట్లు చెబుతున్నారు.ఎస్సీ కేటగిరికి చెందిన మహిళకు ఎంపీపీ పదవి దక్కడం ఖాయమవుతుండగా, బీసీ కేటగిరికి చెందిన నాయకుడు వైస్ ఎంపీపీగా ఉండనే ఉన్నారు మండలంలో సీనియర్ నాయకుడిగా, గ్రామాన్ని ఏకతాటిపై నిలబెట్టి టీడీపీకి బలమైన ఓటు బ్యాంకు కాపాడిన ఎస్ టి కేటగిరికి చెందిన పాలవలస గౌరు కి వైస్ ఎంపీపీ టు పదవి ఇవ్వడం ద్వారా రిజర్వేషన్ పరంగా సమన్యాయం జరిగే అవకాశం ఉందని రాజకీయ మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## సాయినగర్‌లో ఘనంగా కుంకుమ పూజలు



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** సాయినగర్‌లో కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. దుర్గా దేవి నవరాత్రుల మహోత్సవములు సందర్భంగా శుక్రవారం శ్రీ దుర్గామాతను శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించి, సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు,విద్యాసాగర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా నిర్విరామంగా మా గ్రామ ప్రజల సహకారంతో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాతను ఒక్కొక్క రోజు ఒక్కో అవతారంలో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలను జరుపుతున్నట్లు చెప్పారు.ఈనెల 30వ తేదీన శ్రీ దుర్గా దేవి అమ్మవారి పేరు మీద అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కుంకుమ పూజలు ,ఆలయ పురోహితులు. విశ్వరాచర్మ పూజలు గణముగా. నిర్వ హించియారు రామభద్రపురం. చుటూ పక్క ప్రాంతాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో పొలం బడి కార్యక్రమం




**బాడంగి, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని భీమవరం గ్రామంలో పొలం బడి కార్యక్రమం శుక్రవారం మండల వ్యవసాయ అధికారి జి.సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముందుగా క్షేత్ర పరిశీలన నిర్వహించి, వరి పంటలలో నత్రజని ఎరువులను అధికంగా వాడితే పురుగులు, తెగుళ్లు విస్తరించే అవకాశం ఎక్కువగా ఉంటుందని రైతులకు తెలియజేశారు.అలాగే వరి నాటే సమయంలో సరైన దూరం పాటించడం ద్వారా కాలి బాటలు ఏర్పడి, పురుగు-తెగుళ్ల సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. ప్రస్తుతం సాంబ మాషూరి, సంపద వరి రకాలలో పొడ తెగులు, ఆకు ముడత పురుగులను గుర్తించినట్లు అధికారులు వివరించారు.వీటి నివారణకు పొడ తెగులకు హెక్సకోనాజోల్-2 మి.లీ/లీటరు నీటికి, పచ్చ పురుగుకు క్లోరోపైరిఫాస్ 2 మి.లీ/లీటరు నీటికి కలిపి, ఎకరాకు 200 లీటర్ల నీటితో పిచికారీ చేయాలని సూచనలు ఇచ్చారు.తరువాత గ్రామ సభను నిర్వహించి, రైతులకు పంట సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమర్థవంతమైన పద్ధతులను ఎంఏఓ వివరించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వ్యవసాయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ ధైర్యం.. ఆమెకు కలిసొచ్చేను వరం




**భోగాపురం, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** మెగా డీఎస్సీలో హిందీ (స్కూల్ అసిస్టెంట్) ఉపాధ్యాయునిగా భోగాపురం మేజర్ పంచాయతీకి చెందిన రామిశెట్టి నారాయణ స్వాతి ఎంపికవ్వడం అభినందనీయం. 2018 లో రాసిన డిఎస్సిలో అరమార్కు తక్కువగా రావడంతో అంది వచ్చిన అవకాశం కోల్పోయింది. అయినా పట్టువదలని విక్రమార్కునిలా ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఆమెలో మరింత పెరిగింది. దీనికి ఆమె భర్త శ్రీధర్, కుమార్తె హిమజ, మామగారు ప్రకాశరావు ప్రోత్సాహంతో విజయనగరంలో సాయి హిందీ కోచింగ్ సెంటర్ లో చేరి డీఎస్సీ ఎగ్జామ్ కు మరింత పట్టు సాధించింది. దీంతో ఇటీవలో విడుదలైన డీఎస్సీలో విజయనగరం జిల్లాలో హిందీ స్కూల్ అసిస్టెంట్ ఓపెన్ క్యాటగిరిలో ఆరో ర్యాంకు సాధించి సత్తా చాటింది. దీంతో కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే బేబీనాయనని కలిసిన 1998 ఏపీ డీఎస్సీ, ఎస్.జి.టి,ఎంటీఎస్ ఉపాధ్యాయులు



**బొబ్బిలి, సెప్టెంబర్ 26: మేజర్ న్యూస్ :** అమరావతిలో గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)ని 98 డీఎస్సీ, ఎస్.జి.టి, ఎంటీఎస్ ఉపాధ్యాయుల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, వినతిపత్రాన్ని అందజేశారు.తాము 1998 సం?లో డీఎస్సీ పరీక్ష వ్రాసి మౌఖిక పరీక్షకు హాజరై 25 సం?లు నిరుద్యోగులగానే ఉండిపోయారని.. గత ప్రభుత్వం 12-04-2023 వ తేదీన కాంట్రాక్టు పద్ధతిలో కనీస కాలపరిమితి వేతనముతో (ఎంటీఎస్) 11 నెలల వేతనము చెల్లిస్తూ, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా నియామకాలు చేసారని చెప్పారు. కానీ వారికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారిని రెగ్యులర్ ఉపాధ్యాయులు గా నియమించవలసి ఉన్నప్పటికీ, కేవలం కాంట్రాక్టు పద్ధతిలో మాత్రమే నియమించారని అన్నారు. 1998 డీఎస్సీ నోటిఫికేషన్ ప్రాప్తికి 4534 క్యారీ ఫార్వార్డ్ చేయబడిన ఖాళీల మేరకు వారి నియామకాలు చేశారని తెలిపారు.కావున, ఆ నోటిఫికేషన్ ప్రాప్తికి 1998 డీఎస్సీ, ఎంటీఎస్ ఉపాధ్యాయులందరి సర్వీసులను క్రమబద్ధీకరణ చేస్తూ 62 సం?ల వరకు సర్వీసు పొడిగింపు, 12 నెలల వేతనముతో వారికి న్యాయం చేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన తనవంతుగా అభ్యర్థనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

## ఆయిల్ ఫాం పంటపై రైతులకు అవగాహన : ఉద్యాన వన అధికారి యం.అనూష



**మెరకముడిదాం, సెప్టెంబరు 26, మేజర్ న్యూస్ :** ఆయిల్ ఫాం తోటల పెంపకం వలన తక్కువ ఖర్చు అధిక దిగుబడితో రైతుకు మేలు జరుగు తుందని చీపురుపల్లి ఉద్యాన వన అధికారి యం.అనూష అన్నారు. మండలంలో గల గరుగుబిల్లి గ్రామంలో ఉద్యాన శాఖ మరియు రాధిక ఆయిల్ పామ్ కంపెనీ వారు సంయుక్తంగా ఆయిల్ పామ్ పంట పై రైతులకి అవగాహన సదస్సును శుక్ర వారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు ఉద్యాన అధికారి, చీపురుపల్లి యం. అనూష మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను, ప్రాముఖ్యతని వివరించారు. దళారీ వ్యవస్థ లేని, ఖచ్చితమైన మార్కెటింగ్ సదుపాయం గల పంట ఆయిల్ పామ్ ఒక్కటేనని అన్నారు. ఆయిల్ ఫాం తోటల పెంపకం ను ప్రోత్స హించేందుకు పామాయిలు మొక్కలును ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి ఉచితంగా కంపెనీ వారి నుంచి రైతులు కు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అంతే కాకుండా ఇతర అంతర పంటలు, పంట నిర్వహణ కొరకు ఒక హెక్టార్ కి ప్రతి సంవత్సరం 10, 500 రూపాయలు చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు రాయితీ ప్రభుత్వం నిండి ఉంటుందని తెలిపారు .నీటి సదుపాయం ఉన్న పెద్ద రైతులే కాకుండా చిన్న , సన్నకారు రైతులందరూ ఆయిల్ పామ్ పంట వేసుకోవాల్సిందిగా ఆమె సూచించారు. ఆయిల్ ఫాం పంట వలన ఒక ఎకరాకి ఖర్చులు పోను నికర ఆదాయం 1 లక్ష నుంచి 1,30,000 రూపాయలు వరకు ఉంటుందని తెలియజేశారు. అంతేగాక మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ తోటలలో మొక్కజొన్న, పత్తి, కూరగాయలు , అరటి, బొప్పాయి వంటి అంతర పంటలు వేసుకున్నట్లయితే వాటి ఆదాయంతో పాటు, సబ్సిడీ కూడా తీసుకోవచ్చని తెలియజేశారు. ప్రస్తుతం టన్ను ధర 19,095 రూపాయలు ఉందని కంపెనీ వారు తెలియజేశారు. ప్రస్తుతం పండిస్తున్న సాంప్రదాయ పంటలైన వరి , చెరుకు కూలీలు మరియు శ్రమతో కూడుకున్న పంటలు కావున, ఆయిల్ పామ్ పంట వేసుకోవడానికి రైతులు కూడా మొగ్గు చూపుతున్నారని ఉద్యాన వన అధికారి యం అనూష తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, మాజీ సర్పంచ్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకురాలు పాల్గున్నారు.

## డ్రోన్ సాయంతో 30 ఎకరాల్లో ద్రావణం పిచికారీ-పంటల అభివృద్ధికి తోడ్పాటు



**బాడంగి, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్) :** ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ ద్వారా ప్రకృతి వ్యవసాయం ద్రావణం పిచికారి చేయడం వలన తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని విజయనగరం ప్రకృతి వ్యవసాయ అధికారి డిపిఎం ఆనంద్ రావు అన్నారు శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలోగల ఎం.బుజ్జివలస గ్రామంలో 30 ఎకరాల పొలాల్లో పలుపత్ర ద్రావణం, జిల్లేడు ద్రావణం పిచికారి చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎం.టి. శ్రీను, ఎల్-1 పి. సూర్యలక్ష్మి, ఐసిఆర్‌పి కె. కన్నం నాయుడు, శ్రీరాములు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, రైతులు కూడా హాజరై డ్రోన్ పిచికారీని పరిశీలించారు, ఈ ద్రావణం వాడకం వల్ల పంటలకు తెగుళ్ల నివారణ, పురుగుల నియంత్రణతో పాటు మంచి ఎదుగుదల కలుగుతుందని డిపిఎం తెలిపారు.

# నైతిక విలువలతో కూడిన విద్య అవసరం : సిఐ సతీష్ కుమార్






**బొబ్బిలి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా విద్యను అభ్యసించాలని బొబ్బిలి పట్టణ సర్కిల్లో ఇన్స్పెక్టర్ కె సతీష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక సత్య సాయి జూనియర్ కాలేజ్ లో రోటరీ ఆధ్వర్యంలో ప్రాథమిక విద్య అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే నైతిక జీవన విలువలు పెంపొందుతాయన్నారు.

నైతిక విలువలు లేకుండా ఎంత విద్యావంతులైన వారి చదువు నిష్ప్రయోజనం అన్నారు. ప్రతి బిడ్డ తల్లితండ్రులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. మంచి చెడులు విచక్షణతో విద్యానభ్యసించాలన్నారు. 18 సంవత్సరాలు నిండితేనే లైసెన్సు తో వాహనాలు నడపాలన్నారు. హెల్మెట్ ధరించకుండా, సెల్ ఫోన్ లు వాడుతూ వాహనాలను నడపకూడదన్నారు.

రోటరీ జిల్లా అధ్యక్షులు జెసి రాజు మాట్లాడుతూ నిజ సంఘటనలు తెలుసుకోవటమే విద్యకాదని మనసుకు ఆలోచించగలిగేలా శిక్షణ ఇవ్వటమే విద్య అన్నారు. మానవుల జీవితాన్ని మార్చగలిగే శక్తి గల ఆయుధం విద్యాన్నారు.బాలికల విద్య ద్వారా సమాజం పరివర్తన చెందుతుందన్నారు.

లింగ భేదం లేకుండా ప్రతివారు విద్యను అందిపుచ్చుకుని ముందుకు సాగాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ చింత అప్పారావు మాట్లాడుతూ విద్యాద్వారా సామాజిక గుణం, ప్రేమ, దయ పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు విద్యా ప్రాముఖ్యత పై మాట్లాడారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సిఐ చేతులమీదుగా బహుమతులను అందించారు. అనంతరం రోటరీ సభ్యులు, సాయి కాలేజ్ సిబ్బంది సిఐ సతీష్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వంశీ, రోటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కె.రామ కృష్ణ, చిన బాబు, చందు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ ప్రాణాలను కాపాడి మానవత్వం చాటుకున్న మానవతవాది

## – కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ రోటరీ జిల్లా అధ్యక్షులు జేసీ రాజు

**బొబ్బిలి, సెప్టెంబర్ 26: మేజర్ న్యూస్ :** పట్టణం గాయత్రి కాలేజ్ దారిలో రోడ్డు మధ్యలో ఓ మహిళ స్పృహ తప్పి పడిపోయి ఉంది. అనేక మంది చూస్తూ వెళ్ళిపోతున్నారే తప్ప మహిళను పట్టించుకోకపోవడంతో అదే సమయంలో అటుగా వస్తున్న కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు మానవత్వాన్ని చాటుకొని స్పృహ తప్పి పడిపోయిన మహిళకు సపర్యలు చేశారు. ఎంతకు స్పృహలోకి రాకపోవటంతో వైద్య సహాయం కోసం 108 వాహనానికి సమాచారం అందించారు. కాని 108 వాహన సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పట్టణ సీఐ సతీష్ కుమార్ కు సమాచారం అందించడంతో ఆటోలో



మహిళను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించాలని సూచించారు. వెంటనే స్పృహ తప్పి పడిపోయిన మహిళ ను చంద్రశేఖర్ అనే వ్యక్తిసహాయంతో ఆటోలో బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చేర్పించారు. వెంటవెంట నే వైద్య సిబ్బంది చికిత్సను అందించారు వెంటనే పోలీస్ సిబ్బంది సంబంధికులు సమాచారం అందించారు. సుమారు 5 గంటల ప్రాంతంలో సదరు వ్యక్తు స్పృహ లోనికి రావటంతో సంబంధికులు చినభోగిలి తీసుకొని వెళ్లారు. స్పృహ తప్పి పడిపోయిన మహిళది పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలం చిన బొగిల గ్రామానికి చెందిన రాపాక యసోదగా ఆధారకార్డును బట్టి గుర్తించారు. సరైన సమయంలో హాస్పత్రికి తీసుకొని రావటంతో ప్రాణాపాయం తప్పిందనిఆస్పత్రి వర్గాలు తెలియచేసారు. మాష్టారుని అభినందించారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుంది



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుందని వైస్ చైర్మన్ సముద్రపు రామారావు వెల్లడించారు.

## – వైస్ చైర్మన్ సముద్రపు రామారావు

నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేట అర్బన్ పిహెచ్ సిలో శు క్రవారం స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. మేనరికం, బాల్య వివాహాల వల్ల అనారోగ్యంగా ఉన్న పిల్లలు పుడుతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ మిల్లెట్స్ ఆహారాన్ని పెంచి రైస్ తగ్గిస్తే రోగాలను నివారించొచ్చని చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శిరీష, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, నాయకులు నల్లి బంగారు చంద్రశేఖర్, ఎం.ఎం నాయుడు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, మద్దిల వాసు, తుమ్ము నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రొటేరియన్లు సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వాలి : జెసి రాజు

**బొబ్బిలి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** రోటరీ సభ్యులంతా సామాజిక సేవాకార్యక్రమాలకు అధిక ప్రాముఖ్యత నిచ్చి రోటరీ సంస్థకు సమాజంలో గుర్తింపు తీసుకొని రావాలని రోటరీ జిల్లా 3020 పూర్వ మెంబర్ షిప్ చైర్మన్పి వి.రంగారావు సభ్యులకు సూచించారు. శనివారం ఆయన బొబ్బిలి రోటరీ క్లబ్ ను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన క్లబ్ అధ్యక్ష, కార్య



దర్శులు శ్రీహరి, శివకాంత్ల నుండి బొబ్బిలి రోటరీ క్లబ్ చేస్తున్న కార్యక్ర మాలను, ప్రాజెక్ట్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోటరీ కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆదర్శవంతమైన, సేవాదృక్పదం కలిగిన వ్యక్తులను సభ్యులుగా చేర్పించాలన్నారు. పోలియో నియంత్రణకు నిధుల సేకరణ చేయాలన్నారు. అలాగే యువతకు వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. అనంతరం జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లా డుతూ రోటరీ జిల్లా గ్రాంట్ ద్వారా సమకూర్చిన కుట్టుమిషన్ లను, మెట్రీస్ లను పంపిణీ చేస్తామ న్నారు. అలాగే కోమటిపల్లిలో నిర్వహిస్తున్న మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్లో కంప్యూటర్ శిక్షణ నిమిత్తం యువతను పంపించి శిక్షణ ఇప్పిస్తామన్నారు. అనంతరం బొబ్బిలి రోటరీ సభ్యులు రంగారావు ను సత్కరించారు. ఈ సమావేశంలో బొబ్బిలి పూర్వ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసరావు, సభ్యులు కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

# పశు సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

## – జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎన్.దామోదర రావు



**భోగాపురం, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** పశు సంరక్షణ ఒక బాధ్యతగా తీసుకోవాలని, ఇచ్చిన లక్ష్యాలను అధిగమించేందుకు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉందని జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎన్.దామోదర రావు సూచించారు. శుక్రవారం భోగాపురం ఏరియా పశు వైద్యశాలలో భోగాపురం, డెంకాడ వైద్యాధి కారులతో పలు అంశాలపై సమీక్షించారు. ప్రధానంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు3,10,600 టీకాలు వచ్చాయన్నారు. ప్రతి మండలానికి అవసరమైన వ్యాక్సిన్లు పంపిణీ చేశామని, వీటిని పశువులకు వేయడంతో పాటు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్.ఉమాశంకర మహాపాత్రో, పశు వైద్యాధికారులు రామరాజు, కమలకుమారి, శ్రీకాంత్, దినేష్, సాగర్ పాల్గొన్నారు.

# పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**తెర్లాం, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోనీ డిగదబవలస జన్నివలస గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ జె నరేంద్ర కుమార్ డాక్టర్ ఈ అరుణ కుమారిల ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలి కుంటి వ్యాధి సోకకుండా నివారణకు జాతీయ పశు సంవర్ధక శాఖ అందిస్తున్న మందులను ఆయా గ్రామాల పాడి రైతులు పశు వులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వం ఈ వైద్య శిబిరాల ద్వారా పాడి పశువులకు ముందు జాగ్రత్తగా వ్యాధుల నివారణ కోసం ఏర్పాటు చేయబడిన ఈ శిబిరాలను ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులు రాకుండా అందుకోసం తగిన వైద్య సహాయాన్ని కూడా అందిస్తున్నామని వాటిని కూడా రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు జావాన రమేష్, బి.విజయ బాబు పశు వైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

# పిన్నవలసలో సామూహికంగా పలు పత్ర ద్రావణం తయారీ



**బాడంగి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** మండలంలోని పిన్నవలస గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్–2 వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో 20 మంది రైతులతో కలిసి సామూహికంగా 200 లీటర్లు పలు పత్ర ద్రావణం తయారు చేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై.సత్యనారాయణ రైతులకు ద్రావణం వినియోగంపై అవగాహన కల్పిస్తూ, ఎకరానికి 30 లీటర్లు చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. ఈ ద్రావణం పంటలకు తెగుళ్ల నివారణతో పాటు మంచి ఎదుగుదలకు ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి జగన్నాధరావు హాజరై రైతులను ప్రోత్సహించారు. అలాగే గ్రామ ప్రజలు, రైతులు, సచివాలయ సిబ్బంది, ఐసిఆర్పి ఎం.సుభద్ర, ట్రైనింగ్ ఐసిఆర్పి పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ డేన్ గ్యాస్ పంపిణీలో అధిక వసూళ్లు

## – ప్రశ్నిస్తే సిబ్బంది దాడులు – ట్యూబ్‌కు గ్యాస్ బండకు లింకులు




**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న రేణు ఇన్ డేన్ గ్యాస్ ఏజెన్సీ అరాచకాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. ఉచితంగా పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ అధికంగా వసూళ్లు చేస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నాయి. మండల కేంద్రంలో కూడా ప్రతీ సిలిండర్ పై 22 రూపాయలు బిల్లు పై అధికంగా వసూలు చేస్తున్నట్లు వినియోగ దారులు చెపుతున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొన్ని కిలోమీటర్ల పరిధిలో ఉచిత పంపిణీ చేయాలి కానీ వీరు మండలకేంద్రంలో వారి కార్యాలయం, గోడౌన్ పక్కన ఉన్న వారైనా రూ 22 చెల్లిస్తేనే సిలిండర్ ఇస్తామని డెలివరీ బాయ్స్ ఖరా ఖండిగా చెప్పడం విశేషం. ఇప్పుడు ఈ అధిక వసూళ్లతో పాటు గ్యాస్ ట్యూబ్ పేరిట బలవంతంగా రూ.190 చెల్లిస్తేనే సిలిండర్ డెలివరీ చేస్తామని లేదంటే ఆన్లైన్ బుకింగ్ ఉన్నా ఇచ్చే ప్రసక్తే లేదని రుబాబు చేస్తున్నట్లు "ప్రజాశక్తి " కి శుక్రవారం పిర్యాదులు వెల్లువెత్తాయి. ముఖ్యంగా గొల్లపేట రైతుసంఘం నాయకుడు లెంక ఈశ్వరరావు పిర్యాదు చేస్తూ ఇటీవలే ఐ ఎస్ఐ మార్కు గ్యాస్ ట్యూబ్ కొన్నట్లు చూపించినా డెలివరీ బాయ్ గ్యాస్ బండ ట్యూబ్ కొనకుండా ఇవ్వమని చెప్పి వాగ్వివాదం చేసినట్లు చెప్పారు. అంతే కాకుండా బిల్లుపై ఉన్న మొత్తం కన్నా రూ.50 నుంచి100 వరకు అధికంగా వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి డెలివరీ సమయంలో నింపు సిలిండర్ తూకం చూపించేందుకు కాటా కూడా ఉంచడం లేదు.డెలివరీ బాయ్స్ కు ఏజెన్సీ జీతాలు ఇవ్వకపోవడంతో పాటు,వినియోగదారుల నుంచే జీతాలు సంపాదించుకోవాలని ఆంక్షలు విధించి ఉద్యోగాలు ఇవ్వడం కోసమెరుపు. ఇలా ఏజెన్సీ నిర్వాహకులు అలుసు ఇవ్వడంతో ఆన్లైన్ బుక్ చేసుకొని అనివార్య పరిస్థితుల్లో సిలిండర్ పొందని వినియోగదారుల బండలు బ్లాక్ మార్కెట్లో హోటళ్ళు, దాభాలకి బాయ్స్ అమ్ముకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గట్టిగా ఎవరైనా ప్రశ్నిస్తే బండ ఇవ్వమని తగువులాటకు వస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఏజెన్సీల అక్రమాలు కట్టడి చేయాల్సిన నిఘా వ్యవస్త మామూళ్ల మత్తులో నిద్ర పోతున్నంత కాలం ఇలా వినియోగదారుడు నష్టాలు చవి చూడక తప్పదని పలువురు ఉసూరు మంటున్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేసి అక్రమ వసూళ్లు నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

**కేంద్రప్రభుత్వ ఆదేశాలు పాటిస్తున్నాం :** కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల రక్షణ కోసం కొత్త గ్యాస్ ట్యూబ్ లు పంపిణీ చేయాలని దీని ఖరీదు రూ 190 వసూలు చేయాలనే నిబంధన మేరకు అమ్మకాలు చేస్తున్నాం అన్నారు. అయితే ప్రమాదాల నివారణ భీమా చెల్లింపు సక్రమంగా ఉండేందుకు ఈ సురక్షా ట్యూబ్ వాడాలని ఏజెన్సీ నిర్వాహకురాలు శాంతకుమారి వివరణ ఇచ్చారు.

# అవంతిలో ఫ్రెషర్స్ డే అదరహో

– అలరించిన విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు





**భోగాపురం, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** నేటి విద్యార్థులు ఇచ్చిన లక్ష్యాలను ఛేదించేలా ఉండాలని అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. భోగాపురం మండలం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో రీసెర్చ్ అండ్ టెక్నాలజీ, కౌలువాడ పాలి టెక్నికల్ కళాశాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముత్తంశెట్టి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి డిగ్రీ చదువుతోపాటు, కమ్యూని కేషన్స్ స్కిల్స్‌తో పాటు, కోడింగ్ స్కిల్స్ , నేర్చుకోవాలన్నారు. 2028 సంవ త్సరం కల్లా అవంతి విద్యాసంస్థలను యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లడమే తమ ఆశయమన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన విజయ నగరం జెఎన్టీయు డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ప్లానింగ్ డాక్టర్ కె చంద్రభూషణ రావు, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏయు ప్రొఫెసర్ బల్ల అప్పారావు విద్యా ర్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే పలు అంశాలను వివరించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థుల కేరింతలు అమోఘం.. అద్వితీయం హుషారైన గీతాలకు నృత్యాభినయాలతో అలరించారు. వివిధ విభాగాలలో నైపుణ్యం కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ,మెమోటోస్ అందజేశారు. అవంతి రీసెర్చ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి.గోవిందరావు, పాలిటెక్నికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ మల్లేశం దొర, అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఏ చంద్రశేఖర, వైస్ ప్రిన్సిపల్ కే.భాస్కర్ రావు, అవంతి విద్యా సంస్థల ప్రతినిధి ముత్తం శెట్టి మహేష్, అవంతి కళాశాలల ఏవో జి.అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## బొబ్బిలి మోడల్ రైల్వే స్టేషన్లో సౌకర్యాలు కల్పించాలని వినతి




**బొబ్బిలి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** బొబ్బిలి రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్ గా మారుస్తున్నామని చాలా సౌకర్యాలు వస్తాయని రైల్వే అధికారులు ప్రకటించారు. ప్లాట్ ఫారాలు పెంచారు. పాత వే బ్రిడ్జ్ పగలగొట్టి కొత్త బ్రిడ్జ్ కట్టారు. హార్ట్ పేషెంట్లు, ముడుకులు నొప్పులు ఉన్నవాళ్లు, ఆస్మా ఉన్నవాళ్లు, ముసలి వాళ్లు, అంగవైకల్యం, ఆయాసం ఉన్నవాళ్లు ఎవరు ఈ బ్రిడ్జి ఎక్కలేని పరిస్థితి. ఎక్స్లేటర్ లేదు. లిఫ్ట్ సౌకర్యం లేదు. స్టేషన్ పొడవునా ఒకటే బ్రిడ్జి ట్రైన్ ఎక్కి దిగే పాసింజర్స్ బ్రిడ్జిని చూసి భయపడి ప్రమాదమని తెలిసినా ట్రాకల మీదే నడుస్తున్నారు. సంఘాల నాయకులు పి. శంకర్రావు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు వి. శేషగిరి ఎస్.గోపాల్ అన్నారు. స్టేషన్లో వైద్య సౌకర్యం టాయిలెట్స్ సౌకర్యం లేవు. అసలు మోడల్ రైల్వే స్టేషన్ లో ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణానికి కావలసినవి ఏవీ లేవు, అలాగే విశాఖపట్నం వైపు వెళ్లే ట్రైన్స్ అన్ని తెల్లవారి 8 గంటలులోపే వెళ్తున్నాయి. మళ్లీ మధ్యాహ్నం రెండు వరకు ఒక్క ట్రైన్ లేదు. భవానిపట్నం విశాఖపట్నం ఉదయం 9:00 కి వచ్చేటట్లు టైమును మార్చాలి, సాయంత్రం విశాఖపట్నం నుండి బయలుదేరే దుర్గ్ ఎక్స్ప్రెస్ కు ముందు విశాఖపట్నం భవానిపట్నం టైంను మార్చాలి. విద్యార్థులకు ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉండే టైం పెట్టాలి. బొబ్బిలి విశాఖపట్నం కు రోజు వేలాది మంది ప్రయాణం చేస్తున్నారు. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని బొబ్బిలి విశాఖపట్నం పాసింజర్ ట్రైన్ నడపాలి. అని స్టేషన్ ఇన్చార్జి కోటేశ్వరరావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# లెప్రా సొసైటీకి సౌత్-ఈస్ట్ ఆసియా పబ్లిక్ హెల్త్ ఛాంపియన్ అవార్డు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** లెప్రా సొసైటీ, 1989 నుండి కుష్టు వ్యాధి సంరక్షణలో ముందంజలో నేపథ్యంలో సౌత్ ఈస్టు అసియా పబ్లిక్ హెల్త్ చాంపియన్ అవార్డు లభించిందని లెప్రా సొసైటీ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణ వెల్లడించారు. నెల్లిమర్లలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లెప్రా స్వచ్ఛంద సంస్థ వైద్య రంగంలో వినూత్నతలో అగ్రగామిగా నిలుస్తూ, వికలాంగత్వ నివారణకు కస్టమ్-మేడ్ ఫుట్‌వేర్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేసినందుకు ఈ అవార్డు వరించిందన్నారు. 11 రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న లెప్రా, చేరుకోలేని ప్రాంతాలలో కూడా ఆరోగ్య సేవలను అందిస్తోందన్నారు. కుష్టు వ్యాధితో పాటు, క్షయవ్యాధి, హెచ్ఐవి, భోదకాలు, కోవిడ్-19 వంటి ఇతర ఆరోగ్య సమస్యలను కూడా పరిష్కరించడానికి తన సేవలను విస్తరించిందన్నారు. పరిశోధన, ఆవిష్కరణ, మరియు దయతో కూడిన సంరక్షణ కలయిక ద్వారా, ఈ సంస్థ ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తూ, ప్రభావితులపై ఉన్న మచ్చను తగ్గిస్తోందని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌత్-ఈస్ట్ ఆసియా రీజియన్, లెప్రా సొసైటీకి పబ్లిక్ హెల్త్ ఛాంపియన్ (ఇనిస్టిట్యూషన్ కేటగిరీ) అవార్డు ప్రదానం చేసిందని గుర్తు చేశారు. ఈ గుర్తింపు, లెప్రా అభివృద్ధి చేసిన డిజిటల్ మెజర్‌మెంట్ ఫర్ పడుకా అనే వినూత్నతకు లభించిందని వెల్లడించారు. దీని ద్వారా పాదాల కొలతలు, చిత్రాలను డిజిటల్‌గా సేకరించి, రిమోట్ ఫ్యాబ్రికేషన్ ద్వారా కస్టమ్-మేడ్ ఫుట్‌వేర్ తయారు చేయబడుతుందని చెప్పారు. ఇది లెప్రసీ ప్రభావితులకు స్వావలంబనను కల్పించి, వారి జీవిత నాణ్యతను మెరుగుపరుస్తుందని తెలిపారు. ఈ అవార్డు లభించడానికి లెప్రా సొసైటీ సీఓఓ ప్రసాంత కుమార్ నాయక్ ప్రోత్సాహం ఉందన్నారు. సొసైటీ ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్ల భాగస్వామ్యం అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు.

# బుదరాయవలసలో స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్



**మెరకముడిదాం సెప్టెంబరు 26 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ ఆదేశాలతో మహిళలు, వృద్ధులు కోసం గ్రామాలలో నిర్వహించబడుచున్న ప్రత్యేక వైద్య శిబిరాలులో వైద్యులు అందిస్తున్న సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడున్నాయని గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అనిల్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ అజయ్ కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ పేరుతో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు లో దాదాపు 123 మంది కి వైద్య పరీక్షలు కు హాజరయ్యారు. వారందరికీ తనిఖీలు చేసి తగిన మందులు అందజేశారు.ఈ 123 మందిలో 12మంది కౌమారదశలో ఉన్న పిల్లలుకు,111 మందికి మహిళలు కి వైద్యపరంగా తనిఖీ చేసి అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. కౌమారదశలో ఉన్న పిల్లల కు హెచ్ బి పరీక్షలు చేసి, వారికి ఆరోగ్య పరమైన సలహాలు ఇవ్వడం జరిగింది. మరియు మహిళలకు పోషకహారం

# లైఫ్ సైన్సెస్‌లో సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి




**నెల్లిమర్ల, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** లైఫ్ సైన్సెస్‌లో సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థ వంతంగా ఉపయోగించడం ఎలా అనే అంశంపై కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ రోల్ మేనేజర్ పావని ఆత్మకూరి వివరించారు. శుక్రవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఇండస్ట్రియల్ టాక్ ఆన్ ఐటి అప్లికేషన్స్ ఫర్ లైఫ్ సైన్సెస్ అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా మానవ జోక్యాన్ని తగ్గించడానికి అవకాశం ఉంటుందన్నారు. దీనికి ముందర ఆమె వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతితో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, విభాగాధిపతి లక్ష్మణరావు, బయోసైన్స్ విభాగాధిపతి సుమన్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్కడ శంకర్ రావే సర్వాంతర్యామి



## జిల్లా విద్యా వ్యవస్థ అంతా తన గుప్పిట్లోనే..

## ఇంతాచూస్తే శంకర్రావు కేవలం ఎస్జిటీ మాత్రమే!!

## మన్యం జిల్లా విద్యాశాఖలో వింత పోకడలు..




**గుమ్మలక్ష్మీపురం,(పార్వతీపురం) సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్)** : ఏగిరెడ్డి శంకర్ రావే అక్కడ సర్వాంతర్యామి. జిల్లా విద్యా వ్యవస్థ అంతా తన గుప్పట్లోనే ఉంచుకుంటున్న వైనం. విద్యాశాఖ కార్యాలయంలో ఏ పని కావలసినా శంకర్రావుని కలిస్తేనే పని జరుగుతుంది. లేదంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయం చుట్టూ రోజు తిరగవలసిందే. జిల్లా విద్యాశాఖ అధికారి దగ్గరకు వెళ్లిన శంకర్రావును కలవండి అని చెబుతున్న పరిస్థితి అక్కడ. జిల్లా విద్యాశాఖలో ఏ కార్యక్రమం నిర్వహించినా శంకర్రావు లేనిదే జరగదట. ఎందుకంటే డీఈవో కార్యాలయ ఫైల్స్ అన్నింటిని తన చేతిలోనే పెట్టుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల దగ్గర దండిగా కలెక్షన్లు కూడా చేసి ఘనంగా నిర్వహిస్తాడు కనుక. 10 వేలు రూపాయలు ఖర్చు చూపిస్తే కేవలం అయ్యేది రెండు లేక మూడు వేలే. ఉపాధ్యాయులకు అవార్డులు రావాలన్న శంకర్ రావే. ఉపాధ్యాయులు పని జరగాలన్న ఆయనే. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో సమావేశాలు జరిగినా కూడా డీఈవో వెనకే ఉంటాడు. ఏ అధికారంతో వస్తున్నాడో కనీసం ఎవరికి తెలియని పరిస్థితి. ఆయన ఉద్యోగం మాత్రం సీతానగరం మండలం, బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ ఉపాధ్యాయునిగా. కానీ అక్కడకు వెళ్లిన పరిస్థితి ఎప్పుడు లేదు. ఏ ఆర్డర్ లేకుండా డీఈవో కార్యాలయంలో ఏపీవోగా విధులు నిర్వహిస్తుంటాడు. ఇకపోతే జిల్లాస్థాయిలో సైన్స్ ఫెయిర్ లు నిర్వహించిన, సమావేశాలు నిర్వహించినా శంకర్ రావే అన్నీ. జిల్లా ఉన్నతాధికారులను ప్రతిరోజు ప్రసన్నం చేసుకుని వారి దగ్గర మెప్పు పొంది జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తిష్ట వేసుకుని కూర్చుంటున్నాడు. జిల్లా విద్యాశాఖ పరిపాలన కూడా భ్రష్టు పట్టించి తానే అంత అని అనిపించుకుంటున్నాడు. ఈయన కోసం పలు గిరిజన సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు పలుమార్లు ఉన్నతాధికారుల దగ్గర మొరపెట్టుకున్న, ధర్నాలు వంటి కార్యక్రమాలు నిర్వహించిన ఈయన మాత్రం కార్యాలయాన్ని వదిలే ప్రసక్తే లేదు. ఈయన మాటలు విని జిల్లా ఉన్నతాధికారులు కూడా తమ ఇష్టానుసారంగా ఉత్తర్వులు ఇచ్చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖలో గతంలో జరిగిన కేజీబీవీ పాఠశాలల్లో నియామకాలులో కూడా ఈయన హస్తం ఉందంటే నమ్మసక్యం కాదు. ఈయన ఆగడాలకు ముఖ్య కారణం.. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్థవంతమైన విద్యాశాఖ అధికారి నియామకం లేనందున ఇలా జరుగుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత, సమర్థత లేకపోయినప్పటికీ ఒక ఎంఈఓ స్థాయి అధికారిని ఏకంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమించడం పట్ల శంకర్రావు ఆగడాలకు చెక్ పెట్టడం లేదని పలువురు అంటున్నారు. మన్యం జిల్లాలో ఒక క్యాబినెట్ మంత్రి ఉన్నప్పటికీ ఆమె కూడా జిల్లా విద్యాశాఖ కార్యకలాపాలపై దృష్టి పెట్టకపోవడం ఎంతో ఆవేదనగా ఉందని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖలో ఎంతోమంది సీనియర్ అధికారులు ఉన్నప్పటికీ వాళ్లని కాదని ఒక జూనియర్ ఎంఈఓ ను జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమించడంతో అవగాహన లేమీతో విద్యాశాఖ కార్యకలాపాలు పక్కదోవ పడుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై గతంలో పలు పత్రికల్లోనూ, టీవీ ఛానల్ లోనూ వచ్చినప్పటికీ చర్యలు మాత్రం శూన్యం అనే చెప్పొచ్చు. మన్యం జిల్లా విద్యాశాఖ కార్యకలాపాలపై పలు దఫాలు పత్రికల్లోనూ నాయకులు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు ఎండగడుతున్నప్పటికీ పాలకులు, ఉన్నతాధికారుల్లో ఏమాత్రం చలనం లేకపోవడం బాధాకరమని అన్నారు. అయితే గత కొన్ని నెలల ముందు రాజ్ కుమార్ డీఈవో రాకముందు ఇన్చార్జ్ డీఈవోగా రమాజ్యోతి విధులు నిర్వహిస్తున్నప్పుడు శంకర్రావును అమరావతిలో ఉన్న విద్యాశాఖ సంచాలకుల కార్యాలయానికి కొన్ని ఫైల్స్ తో పంపించగా, ఆ పనులు మధ్యలోనే వదిలేసి వచ్చేయడంతో ఆయనను ఆమె గట్టిగా నిలదీశారు. తర్వాత శంకర్రావు ను రిలీవ్ చేసి కృష్ణ పల్లి ప్రాథమిక పాఠశాలకు పంపిస్తూ రమాజ్యోతి ఉత్తర్వులు ఇచ్చారు. అయితే రమాజ్యోతిని కూడా తప్పించేందుకు శంకర్రావు తనకు తన కుటుంబానికి ఉన్నత వర్గాల్లో ఉన్న పరిచయాలను ఉపయోగించినట్లు అప్పట్లో చట్టనీయాంశం అయింది. మరలా రాజ్ కుమార్ ఇన్చార్జి డీఈవో గా వచ్చిన తర్వాత శంకర్రావు ఆటలు పాటలుగా మారీ విజృంభించేస్తున్నాడు. అయితే ప్రస్తుతం పార్వతిపురం మన్యం జిల్లాకు నూతన కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి వచ్చిన తర్వాత ఇకపై శంకర్రావు పరిస్థితులు ఎలా ఉంటాయో చూడాలని పలు ఉపాధ్యాయ సంఘాలు, గిరిజన సంఘాలు, విద్యార్థి సంఘాలు అనుకుంటున్నారు. శంకర్రావు పై గతంలో కూడా రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు కూడా పలు దపాలుగా ఫిర్యాదులు వెళ్లినప్పటికీ చర్యలు ఏమాత్రం లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇన్ని ఆరోపణలు వెల్లువెత్తుతున్న శంకర్రావు పై జిల్లా ఉన్నతాధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లిలికొస మెరుపు: శంకర్రావు మీద పలువురు పలు రకాలుగా ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో డీఈవో కార్యాలయం నుంచి సర్వ శిక్ష అభియాన్ కార్యాలయానికి తిష్ట వేసేందుకు ఒక పథకం ప్రకారం అర్హతలు లేకపోయినప్పటికీ ఎంఐఎస్ కోఆర్డినేటర్ పోస్ట్ కి దరఖాస్తు చేసుకున్నాడు. రాష్ట్ర విద్యాశాఖ నిబంధనలు ప్రకారం కేవలం ఎస్జిటి ఉపాధ్యాయునికే ఆ పోస్టును కేటాయించాలి. కానీ శంకర్రావు సీతానగరం మండలం, బూర్జ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్లస్టర్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నాడు. క్లస్టర్ ఉపాధ్యాయులకు ఎటువంటి అదనపు బాధ్యతలు మండల విద్యాశాఖ కార్యాలయంలో గాని, జిల్లా విద్యాశాఖ కార్యాలయములో కానీ ఇవ్వకూడదని నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. అయితే శంకర్రావు క్లస్టర్ ఉపాధ్యాయునిగా కాకుండా పాత స్కూలు కృష్ణ పల్లి లో విధులు నిర్వహిస్తున్నట్టు తప్పుడు సమాచారంతో ఎంఐఎస్ కోఆర్డినేటర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. మరి ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

పేద మధ్య తరగతి ప్రజలకు

## సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం

**- నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్ భూదేవి**



**సీతంపేట సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** పేద, మధ్య తరగతి ప్రజల కు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అని పడాల భూదేవి అన్నారు. దేశంలో జిఎస్టి సంస్కరణలు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది. ప్రతి కుటుంబానికి 15000 వరకు ఆదాయం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. కిరాణా సామాగ్రి పైన 13%వరకు, రోజువారీ నిత్యావసరాలపైన 13%, ఆరోగ్యం, జీవితభీమా పైన పూర్తిగా 0%, దుస్తులు, చెప్పులు పైన 7%, మందుల పైన 7%నుండి 12% వరకు, పిల్లలు వాడే స్టేషనరీ పైన 7%వరకు జి ఎస్టీ తగ్గించి పేదల ప్రభుత్వం గా మన్ననలు పొందారు. అని పడాల. భూదేవి అన్నారు.ఈ కార్యక్రమం లో ఎక్స జడ్పీటీసీ రాజు బాబు ,ఎక్స ఎంపీపీ లక్ష్మయ్య ఎక్స సర్పంచ్ సూర్యరావు టీడీపీ నాయకులు ఎక్స ఎంపీటీసీ జయలక్ష్మి,ఏ ఎం సి డైరెక్టర్స్ మూర మోహన్ రావు,సవర మంగయ్య, కూర్మారావు,అప్పారావు, సిమ్మయ్య, శరత్,బాలరాజు, రాము, విశ్వనాథం, తోటయ్య, చిన్నారావు, సుధ,ఉమాకాత్, బాలరాజు, భాస్కరరావు,కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలి

### అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి



**పార్వతీపురం, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. అందరి అధికారులు, సిబ్బంది భాగ స్వామ్యం, సహకారంతోనే అది సాధ్యవుతుందని అన్నారు. ఇందుకోసం జిల్లాలోని అందరి శాఖాధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమానికి ప్రతిపాదనలు చేయాలని, శిక్షణకు మాస్టర్ ట్రైనీలను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ యస్.వి.మాధవ్ రెడ్డి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి విధిగా శిక్షలు పడేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అటవీ ప్రాంతం గుండా, బస్సులు, ఇతర వాహనాల ద్వారా జరిగే మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే చెడు ప్రభావాలపై గ్రామ స్థాయిలో, విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యా సంస్థలలో మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు అక్రమ రవాణా కాకుండా అడ్డుకట్ట వేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ అంత రాష్ట్ర సరిహద్దులలో చెక్ పోస్టులు, సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిత్యం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 17 కేసుల్లో 40 మందిని అరెస్టు చేసి 2,054 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నా మని, 16 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనుమానంగా ఉండే దుకాణాలు, పదార్థాలు, స్థలాలపై పటిష్ట నిఘా పెట్టి కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. యువత మత్తుకు బానిసలు కాకుండా ఉండేందుకు కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నామని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందరి అధికారుల సహ కారంతో పూర్తిగా నిర్మూలించేందుకు కృషిచేస్తున్నట్లు ఎస్పీ వివరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డీఎస్పీ ఎం.రాం బాబు, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డీఎఫ్ఓ జి.ఎ.పి. ప్రసూన, జిల్లా రవాణా అధికారి టి.దుర్గా ప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్లు ఎ.సంతోష్, జీవన్ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వై.నాగేశ్వర రావు, జిల్లా ప్రజా రవాణా అధికారి పి.వెంకటేశ్వరరావు, బీసీ, సాంఘిక సంక్షేమ అధికారులు ఇ.అప్పన్న, ఎం.శ్యామల, డ్రగ్ కంట్రోల్ అధికారి ఆషా షేక్, ఇతర జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మక్కువ జగనన్న కాలనీ వద్ద ఆక్రమణల పర్వం ప్రారంభం

– ఆర్ అండ్ బి రోడ్డును సైతం ఆక్రమించి నెలకొల్పుతున్న షాపులు – శాశ్వత నిర్మాణాలు చేపడుతున్న చోద్యం చూస్తున్న అధికార ఘనం – నాలుగు షాపులతో ఆక్రమణల పర్వం ప్రారంభం.? – రాజకీయ అండతో పేట్రేగిపోతున్న ఆక్రమణదారులు.? – అడ్డుకొనకపోతే భైరసాగరం దుస్థితే దాపురించక తప్పదు.? – అధికారులు తక్షణమే స్పందించాలని పలువురు డిమాండ్ – జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని మండల ప్రజలు విజ్ఞప్తి





**మక్కువ, సెప్టెంబర్ 26, (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండల కేంద్రంలో ఆక్రమణలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఎక్కడపడితే అక్కడ , గెద్దలు వాలిపోయినట్టు ఆక్రమణ దారులు ఖాళీ దొరికిన చోటల్లా ఆక్రమణలకు తెర లేపుతున్నారు. రాజకీయ అండను అడ్డుపెట్టుకొని ఇష్టమొచ్చిన చోటల్లా ఆక్రమించుకొని శాశ్వత నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. ఇంత జరుగుతున్న అడ్డుకోవలసిన అధికారులు కళ్ళు మూసుకొని తమకు పట్టనట్టు వ్యవహరించడంతో ఆక్రమణలకు అడ్డు లేకుండా పోతుంది. ఇప్పుడిప్పుడే నిర్మాణాలు జరుగుతున్న మక్కువ జగనన్న కాలనీని ఆనుకొని ఆర్ అండ్ బి రోడ్డు సైతం ఆక్రమించుకొని షాపులు వేలిసిపోతున్నాయి. ఇప్పటికే శాశ్వత నిర్మాణాలతో రెండు షాపులు ఆర్ అండ్ బి రోడ్డు ప్రదేశమును ఆక్రమించుకొని జగనన్న కాలనీ ఆనుకొని నెలకొల్పారు. మరో రెండు బడ్డీలు కూడా ఇదే ప్రదేశంలో ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు నెలకొల్పారు.

మొత్తం ఈ ప్రదేశంలో జగనన్న కాలనీ వద్ద ఆర్ అండ్ బి రోడ్డు ఆనుకొని ఇప్పటికీ నాలుగు షాపులు నెలకొల్పడం జరిగింది. మరో విశేషం ఏమిటంటే.? జగనన్న కాలనీకి , మక్కువ నుండి చెముడు వెళ్లే రోడ్డు కి మధ్య పంట పొలాలకు సాగునీరందించే విఆర్ఎస్ పిల్ల కాలవ కూడా ఉంది. జగనన్న కాలనీ కి వెళ్లేందుకు ఈ పిల్లకాల్వపై కల్వర్టు కూడా నిర్మించారు. కానీ ఆక్రమణ దారులు మాత్రం పంట పొలాలకు సాగునీరు అందించే పిల్ల కాలువపై సిమ్మెంటు కట్టడం చేపట్టి దానిపై షాపులు నిర్మాణం చేపట్టారు. రోడ్డుకు పక్కనే బహిరంగంగా ఆక్రమణలు జరుగుతున్న ఏ అధికారికి పట్టకపోవడంతో మండల ప్రజలు బహిరంగ విమర్శిస్తున్నారు. రోడ్డులు ఆక్రమణలకు గురవుతున్న రోడ్లు భవనాల శాఖ కనీసం స్పందించకుండా, గోళ్లు గిల్లు కుంటూ కార్యాలయాల్లో కాలక్షేపం చేస్తున్నారని, ఆ శాఖ ఇంజనీరింగ్ అధికారుల తీరుపై పలువురు విమర్శి స్తున్నారు. ఆక్రమణలను ఆక్రమణలను ఆదిలోనే ఇటు అధికారులు , అటు రాజకీయ ప్రముఖులు సమిష్టిగా అడ్డుకట్ట వేయకుంటే..? రానున్న రోజుల్లో చెముడు రోడ్డులో నేడు భైరసాగరం దుస్థితి , రానున్న రోజుల్లో జగనన్న కాలనీలో వద్ద కూడా దాపరించే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాడు మక్కువ నుండి చెముడు వెళ్లే ఆర్ అండ్ బి శాఖకు చెందిన రోడ్డు లో కూడా తొలి దశలో ఇటు భైరసాగరం చెరువు గట్టు , అటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడను ఆనుకొని ఒకటి రెండు షాపులు ఆక్రమణతో నెలకొన్నాయి. నేడు వాహనం కూడా వెళ్లలేని విధంగా రెండు వైపులా అటు భైరసాగరం గట్టు, ఇటు ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమించుకొని కుప్పలు తెప్పలుగా ఆక్రమణదారులు షాపులు నెలకొల్పారు. వాటిని తొలగించడం ఎవరి సాధ్యము కావడం లేదు. అదే విధంగా తొలిత నాలుగు షాపులతో నేడు ప్రారంభమైన జగనన్న కాలనీలో ఆక్రమణలు , మరికొద్ది రోజులకు భైరసాగర చెరువు మాదిరిగా తయారవక తప్పదు అనేది నగ్నసత్యం.! నేటికైనా అధికార యంత్రాంగం స్పందించి మక్కువ జగనన్న కాలనీని ఆనుకొని , ఆర్ అండ్ బి రోడ్డుకి అనుసరించి జరుగుతున్న అక్రమ షాపుల నిర్మాణాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు. అలాగే మండల కేంద్రంలో ఇతర ఇతర ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా జరుగుతున్న ఆక్రమణలను తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మక్కువలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి జరుగుతున్న నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# తక్షణమే చెత్తను వెయ్యడం నిలుపుదల చేయండి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీకి సంబంధించి కొద్ది నెలలు కిందట తాత్కాలిక డంపింగ్ యార్డును జగనన్న కాలనీ, ఓని రహదారికి అనుకుని ఉన్న బత్తులవాని చెరువు వద్ద ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చెత్తను పారేయడం తప్పా.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తీసుకోవడంతో చెత్తను కొండల్లా పెరిగిపోయింది. దీంతో చెరువుతోపాటు, ఓని రహదారిని కప్పేసింది. కొన్ని సందర్భాల్లో చెత్తను నిప్పు పెట్టడంతో చుట్టూ పక్కలు దుర్వాసన వెదజల్లుతుంది.

ఈ విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న జగనన్న కాలనీ వాసులతోపాటు, ఓని, లుంబూరు, గురుగుబిల్లి గ్రామస్థులతోపాటు, పెద్దలు ఆందోళనకు దిగారు. శుక్రవారం ఉదయం వీరంతా తాత్కాలిక డంపింగ్ యార్డు వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. దీనిపై వైస్ ఎంపీపీ కణపాక సూర్యప్రకాషరావు, లుంబూరు సర్పంచి తిర్లింగి ఉపేంద్ర కుమార్‌లు మాట్లాడుతూ తాత్కాలిక డంపింగ్ యార్డు అని చెప్పి మా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బత్తులవాని చెరువు వద్ద ఉన్న స్మశానవాటిక రహదారి లేకుండా కప్పేయడంతో కొంత మంది గట్టుపైన పూడ్చి పెడుతున్నారని, దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. అలాగే చెరువు పూర్తిగా కలుషితమవుతుందన్నారు. దీనిపై ఇప్పటికే కమిషనర్‌ను కలిసి పలుదఫాలగా సమస్యలను వివరిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో ఆందోళన తీవ్ర తరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ కోట దుర్గమ్మ తల్లి కి విజ్ఞాపన పత్రం ఇచ్చిన పాలకొండ జిల్లా సాధన సమితి

**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ రెవెన్యూ డివిజన్ ను జిల్లా చేయాలని లేదా పాలకొండను శ్రీకాకుళం జిల్లాలో కలపాలని కోరుతూ ఈ ప్రాంత ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన కోరికను పాలకపక్షాలు చర్యను తీసుకోవాలని జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరి నాయుడు,అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు,కార్యదర్శి వండాన కూర్మారావుతో పాటు బీసీ నాయుడు తదితరులు అమ్మవారికి విజ్ఞాపన పత్రాం అందించిన వారిలో ఉన్నారు. ఇదే అంశంపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ని మరియు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడుకు, మరియు సీనియర్ శాసన సభ్యులు మాజీ మంత్రివర్యులు కిమిడి కళా వెంకట్రావు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను తెలుపుతూ విజ్ఞాపన పత్రాలు అందించుటకు కార్యక్రమాన్ని రూపొందించుతున్నామని సాధన సమితి అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులకు గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరి నాయుడు లేఖలు వ్రాసిన అంశాన్ని గుర్తు చేశారు. అదే సందర్భంలో పాలకొండ సబ్ కలెక్టర్ కి మరియు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కి అనేక మంది ఈమెయిల్ ద్వారా విజ్ఞాపన పత్రాలు అందించడం జరిగిందని,మరింత మందితో విజ్ఞాపన పత్రాలు అందించే కార్యక్రమం కొనసాగుతుందని అప్పలనాయుడు తెలియజేశారు.



# గర్భిణీలు బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

- గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్
- పోషణ మా ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ మహేష్
- రక్తహీనత నివారణకు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి
- ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి...



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** రక్తహీనత నివారణే ధ్యేయం గా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు, బాలింతలు విధిగా తీసుకోవాలని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో పోషణ మా కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడి వర్కర్లు ర్యాలీ నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) మాట్లాడుతూ పోషకాహారము యొక్క ప్రాముఖ్యత గురించి అంగన్వాడి వర్కర్లు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న పోషణ మా కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించాలని సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు. గరుగుబిల్లి ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహార నిర్వహణపై మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుం దని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ ఎం.సావిత్రి, చింతల అరుణకుమారి, పి.మంగ, సంగమ్మ, పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, పెద్దింటి మీనాక్షి, సిహెచ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల కేఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

– ప్రారంభించిన జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్) :** చిరుధాన్యాలతో తయారు చేసిన కేఫ్‌ను చదును యోగం చేసుకోవాలని పార్వతీపురం మన్నెం జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి తెలిపారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురం మండలం, మండ గ్రామంలో చిరుధాన్యాల కేఫ్ ను ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఇటువంటి ఆర్థిక వనరులను మహిళలకు కల్పిస్తుందన్నారు. ఈ మేరకు మహిళలు వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌డిపిఎం శ్రీనివాసరావు, గుమ్మలక్ష్మీపురం వెలుగు ఏబీఎన్ సతీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు, మహిళా సంఘ సభ్యులు హాజరయ్యారు.

# ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**పాలకొండ,మేజర్ న్యూస్ సెప్టెంబర్ 26 :** పాలకొండలోని మండల స్థాయి నిత్యావసర సరుకుల గోదామును పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ స్టాక్ రిజిష్టర్లలో పేర్కొన్న విధంగా నిల్వలు ఉన్నవి, లేనివి తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, మార్గ దర్శకాలను జారీచేశారు. రికార్డులు పారదర్శకంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ రమేష్, పౌర సరఫరాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న 1600 మంది గిరిజన ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

**– విద్యాశాఖా మంత్రిని కోరిన జయకృష్ణ**




**సీతంపేట సెప్టెంబర్ 26మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో బుధవారం మాట్లాడారు. గిరిజన గురుకులాలు ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 1600 మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుచున్న గిరిజన ఉపాధ్యాయులు, మంత్రి ప్రకటించిన మెగా డీఎస్సీ ద్వారా నూతనంగా ఉద్యోగం పొందిన వారు సదరు ఉద్యోగాల్లో జాయిన్ అవ్వడం వలన, వారు ఉద్యోగ భద్రత లేకపోవడంతో సదరు ఉద్యోగాలు కోల్పోయిన గిరిజనలకు ఏదైనా రూపంలో ఉద్యోగ అవకాశాలు కల్పించమని విద్యాశాఖ మంత్రి శాసన సభ్యులు జయకృష్ణ కోరారు.

## విశ్రాంతి భవనం ప్రారంభం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో గొట్టమంగళాపురం గ్రామం విశ్రాంతి భవనం షెడ్ ప్రారంభోత్సవం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కరణం బాబ్జి మాస్టారు ప్రారంభించారు సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు పంచాయతీ కార్యదర్శి బి.వెంకటరమణ వివిధ విభాగాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇటువంటి కార్యక్రమాలకు, మత, రాజకీయాలకు, అతీతంగా సేవా కార్యక్రమాలకి అందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణం కార్మిక సంఘం బాధ్యత తీసుకున్నప్పటికీ, సుమారు 77 మంది దాతల సహాయంతో ఈ నిర్మాణం ఏర్పాటు పూర్తయిందని ఈ సందర్భంగా వారు అందరికి అభినందనలు తెలియజేశారు. విద్యా కమిటీ చైర్మన్ గొర్లి రవికుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మజ్జి వీరనాయుడు, కార్యదర్శి బబ్బాది శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థిని మృతి

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మిపురం మండలం, దుడ్డుఖల్లు పంచాయతీ, కంబగూడ గ్రామానికి చెందిన పువ్వల అంజలి అనే గిరిజన విద్యార్థిని జ్వరం, కడుపునొప్పి లక్షణాలతో అనారోగ్యంతో బాధ పడుతూ తన ఇంటి వద్ద గురువారం రాత్రి మృతి చెందింది. విద్యార్థినీ కురుపాం గిరిజన గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. అంజలి అనారోగ్యంగా ఉందని ఈ నెల 20న హాస్టల్ నుంచి ఇంటికి వెళ్ళింది. జ్వరంగా ఉండటంతో తల్లిదండ్రులు దుడ్డుఖల్లు పీహెచ్‌సిలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్యం అందించారు. విద్యార్థిని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దసరా సెలవుల కోసం తండ్రి శనివారం పాఠశాలకు వెళ్ళగా విద్యార్థిని అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గుర్తించారు. తమ బిడ్డకు అనారోగ్యం వాటిల్లతే పాఠశాల సిబ్బంది కనీసం సమాచారం ఇవ్వలేదని వాపోయారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని గిరిజన, సంఘం నాయకులు పువ్వల తిరుపతిరావు, విద్యార్థి సంఘ నాయకులు పల్లా సురేష్‌లు కోరారు.

## గురుకులాలకు కూరగాయలు టెండర్లు



**సీతంపేట సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఎ పరిధిలోని గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు కూరగాయలు, అరటి పండ్లు, చికెన్ సరఫరాకు టెండర్లను శుక్రవారం ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ కూరగాయలు, పండ్లు, చికెన్ సరఫరాలో నాణ్యత లోపించ కూడదన్నారు. అదే విధంగా సకాలంలో సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ జి.చిన్నబాబు, డిడి అన్నదొర, ఏటీడబ్ల్యూవో సూర్యం, మల్లిఖార్జున రావు జిసిసి మేనేజర్ డి కృష్ణ గురుకులాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అత్యంత వైభవంగా సామూహిక కుంకుమ పూజలు



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ :** నగరంలో మయూరి జంక్షన్ (నాగోజీపేట) లో వేంచేసిన శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు సిడగం రమణ కుమారి దంపతుల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమమార్చన, లలితా పారాయణ నిర్వహించారు.

## బయో రిసోర్స్ సెంటర్స్‌లను బలోపేతం చేయాలి

**ప్రకృతి వ్యవసాయ ప్రబందకులు శ్రావణ్ కుమార్ నాయుడు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** బయో రిసోర్స్ సెంటర్లను బలోపేతం చేయా లని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకలు ఎం శ్రావణ్ కుమార్ నాయుడు అన్నారు.మండల పరిధి లోని తోటపల్లి గ్రామంలోని జట్టు ట్రస్ట్ కార్యాలయంలో బయో రిసోర్స్ సెంటర్స్ యజమానులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు.ఈసందర్భంగా ప్రకృతి వ్యవ సాయ ప్రబంధకులు శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఎన్ పి ఎం షాప్ ల లో అన్ని రకాలు కషాయలు, ద్రావణా లు, కూరగాయలు, విత్తనాలు,నవ ధాన్య విత్తనాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.పంటలకు తెగుళ్లు, పురుగులు ఆశించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా సిబ్బంది ప్రతీ రోజూ రైతులు అందు బాటులో ఉండి తగు సూచ నలు సలహాలను అంద జేయాల న్నారు.ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధ తులతో పంటలు పండించేలా చూడాలని, అదే విధంగా మన ఆరోగ్యం మరియు భూమి ఆరోగ్యం బాగుండే విధంగా కష్టపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ వై ఎస్ ఎస్ కన్సల్టెంట్ పి ప్రవీణ్ కుమార్, కిరణ్ , సత్యన్నారాయణ, గొల్లు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్రాస్ ఐఐటీ వృత్యాంతర శిక్షణలో ప్రిన్సిపల్ శ్రీవరం



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్) :** మద్రాస్ ఐఐటీలో వృత్యాంతర శిక్షణకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీవరం వెళ్లారు. ఈమె ఈ శిక్షణలో భాగంగా డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆధునిక విద్యాబోధన, నూతన టెక్నాలజీ వాడకం, డిజిటల్ క్లాస్ రూమ్‌లో భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉన్న కోర్సులు తదితర అంశాలలో ఐఐటి ప్రొఫెసర్లు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపల్‌గా తన అడ్మినిస్ట్రేషన్‌కు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ శ్రీవరం అభిప్రాయపడ్డారు.

## స్మశాన వాటికల చుట్టూ వెదురు ప్లాంటేషన్

**– ఉపాధి నిధులతో వెదురు పెంపకంకు ప్రతిపాదనలు – ఉపాధి హామీ పథకం ఈసి డి.తేజేశ్వరరావు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 26, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో స్మశాన వాటికల్లో వెదురు పెంపకం చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. ఈమేరకు డుమా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలోని స్మశాన వాటికల్లో వెదురు ప్లాంటేషన్ చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయడం జరుగుతుందని మండల ఉపాధి హామీ పథకం ఇంజనీరింగ్ అసిస్టెంట్ డి.తేజేశ్వరరావు వెల్లడించారు.గ్రామ పంచాయతీల వారీగా స్మశాన వాటికలలో వెదురు ప్లాంటేషన్ వేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ముందుగా స్మశాన వాటికల హద్దులను గుర్తించి చుట్టూ వెదురు ప్లాంటేషన్ ను వేయడం జరుగుతుం దని ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజేశ్వర రావు తెలిపారు. మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలలో స్మశాన వాటికల చుట్టూ వెదురు ప్లాంటేషన్ వేసేందుకు ప్రతిపాదనలను తయారు చేసి డుమా ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

## మూడవ లైన్‌లో స్పీడ్ ట్రయల్ రన్

**సీతానగరం/పార్వతీపురం, సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ :** పార్వతీపురం – డొంకినవలస మధ్య కొత్తగా వేసిన మూడవ లైనులో స్పీడ్ ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయిందని రైల్వే సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్ కుమార్ మిశ్రా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పార్వతీపురం రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ట్రయల్ రన్, అమృత భారత్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇది వాల్తేరు డివిజన్‌కు మరో మైలురాయిగా, ఈ ప్రాంతంలో రైలు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తుందన్నారు. డొంకినవలస, బొబ్బిలి, సీతానగరం, పార్వతీపురం స్టేషన్లను కలిపే 36 కి.మీ కొత్తగా నిర్మించిన, విద్యుదీకరించబడిన మూడవ లైన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత స్పీడ్ ట్రయల్‌ని పర్యవేక్షించినట్లు తెలిపారు. రాయగడ–విజయనగరం మార్గంలో డబ్లింగ్‌లో భాగంగా ఉందన్నారు. డివిజన్ లోని నిర్మాణం, ఇతర శాఖల మధ్య ప్రమేయం ఉన్న అన్ని విభాగాల అంకితభావాన్ని, సమర్థవంతమైన సమన్వయాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. అనంతరం అధికారులు స్టేషన్ యార్డ్ క్రాస్ ఓవర్లు, హైలెవల్ ప్లాట్‌ఫారమ్‌లు, వంతెనలతో పాటు కొత్తగా అందించిన సౌకర్యాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కన్‌స్ట్రక్షన్ అంకుష్ గుప్తా, చీఫ్ బ్రిడ్జ్ ఇంజనీర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె.పాత్రో, వాల్టెయిర్ డివిజన్ నుండి సివిల్ ఇంజనీరింగ్, సిగ్నల్&టెలికాం, ఎలక్ట్రికల్, ట్రాఫిక్ విభాగాల నుండి ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



# డిజిటల్ బుక్ ఆవిష్కరణ

– జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు

: వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు కృష్ణదాస్



**నరసన్నపేట, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా రాష్ట్రస్థాయిలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించిన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా కూడా కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ నెల 27వ తేదీ శనివారం జిల్లా పార్టీ కార్యాలయం లో డిజిటల్ బుక్ ఆవిష్కరణ జరుగుతుంది . అలాగే ఈ నెల 28వ తేదీ ఆదివారం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నియోజకవర్గ సమన్వయకర్తల ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ జరుగుతుందని, అలాగే 29వ తేదీన ఆయా మండలాలలో సమన్వయకర్తల సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తారని మాజీ మంత్రివర్యులు, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్షగా నిలిచే ఈ డిజిటల్ బుక్‌ను ప్రతి స్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులందరికీ పిలుపునిచ్చారు.

# ముందే చేతికొచ్చిన వరి పంట



**ఆమదాలవలస, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలంలో మునగవలస, జొన్నవలస, రామచంద్రాపురం, చెవ్వాకులపేట గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో భాగంగా వరి పంటను రైతులంతా సాగు చేస్తున్నారు. వరి పంట వేసిన 135 రోజులకు పంట చేతికి వస్తుంది. ఈ ఏడాది తేలిక రకం విత్తనాలు అందుబాటులోకి రావడంతో రైతులు వాటిపై దృష్టిసారించి సాగు చేస్తున్నారు. తేలిక రకం వరి విత్తనాలు నెల రోజుల ముందే వెన్ను రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంట దీపావళి పండగ తరువాత వరి కోతలు జరుగుతుంటాయి. కానీ కొందరు రైతుల పంటపొలాల్లో తేలికపాటి వరి విత్తనాలు జల్లుకోవడం వలన ముందస్తునే వరి వెన్నులు రావడంతో కోతలు ముందస్తుగా జరుగుతాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనివలన భవిష్యత్‌లో వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు కురిసిన పంటకు ఎటువంటి నష్టం రాదనే నమ్మకం ఉందని రైతులు భావిస్తున్నారు. సాధారణ వరి పంట రకాలకు తేలికపాటి వరి విత్తనాలు నెల రోజుల ముందుగానే వరి పంట చేతికి రావడంతో దిగుబడులు కూడా ఆశించినస్థాయిలో వస్తావని రైతులు అంటున్నారు.

# కొత్తమ్మ తల్లి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాం..

– పోలీస్ అధికారులు అందరికీ కృతజ్ఞతలు

– ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలంలో జరిగిన శ్రీ కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు అశేష భక్తజన సందోహం నడుమ అత్యంత వైభవంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి అని,ఉత్సవాల కోసం పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి చర్యలు చేపట్టడం వల్ల ప్రజలు భక్తి, శ్రద్ధలతో ఉత్సవాలను ఆనందంగా జరిగినాయి అని,జిల్లా పోలీసు శాఖ ముందస్తు ప్రణాళికతో సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగింది అని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శుక్రవారం వెల్లడించారు. మూడు రోజులు పాటు జరిగిన ఉత్సవాల సందర్భంగా పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా వ్యవస్థ, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలను నియమించి, సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతరం కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షించి ముఖ్యంగా డ్రోన్ల ద్వారా రద్దీ ప్రదేశాలపై ప్రత్యేక నిఘా పెట్టారు.పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి చర్యలు చేపట్టడం వల్ల ప్రజలు భక్తి, శ్రద్ధలతో ఉత్సవాలను ఆనందంగా గురువారం రాత్రి తో ముగించుకున్నారు. రహదారి మార్గాలు,ప్రధాన వీధులు, శోభాయాత్ర మార్గాలు, సంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్ ప్రదేశాలు, హెలికాప్టర్ రైడ్,ఆలయ పరిసరాల్లో పోలీసు అధికారులు,సిబ్బంది తోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం, సమన్వయం చేసి భద్రతను మరింత బలోపేతం చేశారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా అదనపు పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ సాఫీగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.పిల్లలు, మహిళలు తప్పిపోకుండా ప్రత్యేక 'పోలీసు ఔట్ పోస్టు ' ఏర్పాటు చేయగా, ఉత్సవ సమయంలో తప్పిపోయిన పలువురు చిన్నారులను పోలీసులు తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా చేర్చారు. అత్యవసర పరిస్థితులలో వైద్య సహాయం కోసం అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది, భద్రత దృష్ట్యా ఫైర్ ఇంజిన్లను ఉంచారు. ఉత్సవ ప్రాంతాల్లో నిరంతర గస్తీ ప్రత్యేక నిఘా వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ కొనసాగించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూలి,"భక్తుల భద్రత కోసం సాంకేతిక ఆధారిత భద్రతా చర్యలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో పాటు పోలీసు అధికారులు సిబ్బంది సమష్టిగా నిరంతర కృషి, ప్రజల సహకారం వల్లే ఈ ఉత్సవాలు అంత ప్రశాంతంగా ముగిశాయి అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్సవాల కోసం మరింత సాంకేతిక ఆధారిత భద్రతా చర్యలను అమలు చేస్తాము" అని తెలిపారు.ప్రజలు కూడా పోలీసు శాఖ చేపట్టిన ఈ సమగ్ర భద్రతా ఏర్పాట్లను అభినందిస్తూ, భక్తులు ఎలాంటి ఆందోళన లేకుండా, విశ్వాసంతో,భక్తి భావంతో ఉత్సవాలను జరుపుకున్నారని ఎస్పీ తెలిపారు. ప్రజలు అబిప్రాయం. ఉత్సవాల భద్రతపై పోలీసుల చర్యలను ప్రజలు అభినందిస్తూ, పోలీసులు అందించిన సేవల వలన భక్తులు విశ్వాసం, భక్తి, ఆనందంతో ఉత్సవాలను జరుపుకున్నారని అభిప్రాయపడ్డారు.

# ఆఫర్ల పేరుతో హోరెత్తిస్తున్నారు



**నరసన్నపేట, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో ప్రధాన రహదారి, వీధులలో చెవులు చిల్లులు పడే ధ్వని కాలుష్యంతో వ్యాపార ప్రకటనల జోరు హోరూ హుషార్ గా సాగుతుంది. దసరా సందర్భంగా ఈ హోరు ఇంకా పెరిగింది. ఫ్రీ బస్ టికెట్ చూపిస్తే ఆఫర్ ఉందంటూ ఒక బట్టల షాపు, మెగా ఎగ్జిబిషన్ షో అంటూ మరో మైక్, మూడు కేజీలు 100 అంటూ మరో మైక్, 100 కే బిర్యానీ అంటూ మరో మైక్, కూరగాయల బండిమీద, పళ్ళు బండిమీద ఒక్కచోట కాదు అన్నిచోట్లా స్పీకర్ల ల హోరు పెరిగింది. సౌండ్ పొల్యూషన్ విపరీతంగా పెరగడంతో ప్రయాణికులు, పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రకటనల హోరుకు, మైకుల జోరుకు అధికారులు అనుమతులు ఇస్తున్నారా? వారు అనుమతులు ఇచ్చే ఆటోలు ఎన్ని? నిర్వాహకులు ఎన్ని ఆటోలు తిప్పుతున్నారు. సౌండ్ పర్మిషన్ ఎంత? ఆటోలతో వీధులలో పుట్టిస్తున్న అలజడి ఎంత అనేది అర్థం కాని ప్రశ్నలే.

# స్టాప్ డ్రగ్స్ - స్టార్ట్ స్పోర్ట్స్ పోస్టర్ ఆవిష్కరణ



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** భగత్ సింగ్ స్ఫూర్తితో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో స్టాప్ డ్రగ్స్ – స్టార్ట్ స్పోర్ట్స్ పోస్టర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్ ఆవిష్కరించారు. మత్తు పదార్థాల భారీ నుండి యువత రక్షణ పొంది, క్రీడలను ప్రోత్సహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో ఏఐవైఎఫ్ నాయకులుతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక మంది యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిసై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో యువత పాత్ర చాలా కీలకమైనదని, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలంటే చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నడవాలని, భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా జిల్లాలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సదస్సులు నిర్వహించి యువతలో చైతన్యం తీసుకువస్తామని అన్నారు. ఈనెల 28 నుండి అక్టోబర్ 4 వరకు మత్తు పదార్థాలను నిలువరించండి, క్రీడలను ప్రోత్సహించండి అనే నినాదంతో సదస్సులు నిర్వహించి మత్తు పదార్థాల భారీ నుండి యువతను మేల్కొల్పేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# ప్రత్యేక అవసరాల గల పిల్లల నిర్ధారణ పరీక్షలు



**నరసన్నపేట, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారికి ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం ఇస్తున్నటువంటి సేవలు ను తల్లిదండ్రులు గ్రహించి అనుకరించాలని సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు డాక్టర్ ఎస్ శశిభూషణ్ తెలియపరిచారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణ నందు నిర్వహించినటువంటి నియోజకవర్గస్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల పరికరాల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కాన్పూర్ కు చెందిన అలింకో సంస్థ మరియు సమగ్ర శిక్ష కలిసి నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో అలింకో నుండి డాక్టర్ రంజాన్, అజిత్ లు హాజరయ్యి ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పరీక్షించడం జరిగింది. ఈ పరీక్ష లో అర్హులైన వారికి వీల్ చైర్లు ,ట్రైసైకిల్స్ ,సిపి చైర్లు, రొలేటర్స్, హియోరింగ్ మిషన్లు ఉచితంగా అందజేస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో విజయానంద్ , జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బుడుమూరు గోవిందరావు సహ సమన్వయకర్త వి ఉమా ,నాలుగు మండలాల ఎంఈఓ లు ఉప్పాడ. శాంతరావు ,పేడాడ.దాలినాయుడు, బమ్మిడి.మాధవరావు మరియు ఎంఆర్పి సిబ్బంది, నాలుగు మండలాలకు చెందినటువంటి సహిత ఉపాధ్యాయులు,ప్రత్యేక ఉపాధ్యాయులు మరియు ప్రత్యేక అవసరాలు పిల్లలు వారి తల్లిదండ్రులు హాజరవ్వడం జరిగింది.

# మాకనపల్లి శివాలయానికి దువ్వాడ శ్రీధర్ వితరణ

**– ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం నా పూర్వజన్మ సుకృతం**

**పలాస, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** పలాస మండలం మాకన్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మితమవుతున్న శివాలయం నిర్మాణానికి పలాస పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,పలాస శివాజీ నగర్ షిరిడీ సాయిబాబా ఆలయ ధర్మకర్త దువ్వాడ శ్రీధర్(బాబా) 4 లక్షల రూపాయలు విలువ చేసే గ్రానైట్ పలకలను వితరణ గావించారు.ఆలయ నిర్మాణం లో తనను భాగస్వామ్యం చేయడం తన పూర్వ జన్మ సుకృతం అని ఆనందం వ్యక్తం చేశారు.శుక్రవారం గ్రామ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయం పనులను పరిశీలించారు.కాగా ఈ దేవాలయ ప్రాంగణంలో ప్రధాన మైన శివాలయంతో పాటు గణపతి,పార్వతీదేవి,సుబ్రహ్మణ్యం స్వామి,శనీశ్వరుడు (నవగ్రహ దేవాలయం) ఉప దేవాలయాలను కూడా నిర్మిస్తున్నారు.అలాగే ధ్వజ స్థంభం, గాలి గోపురం, గుడులను సైతం ఏర్పాటు చేస్తున్నారు.ఈ మొత్తం దేవాలయం అంతటికి అవసరమైన ఫ్లోరింగ్ కోసం సుమారు 4లక్షల విలువ చేసే గ్రానైట్ పలకలను దువ్వాడ శ్రీధర్ వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న గ్రానైట్ ఫ్లోరింగ్ పనులను ఆయన పరిశీలించి కమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు.70 సెంట్లు విస్తీర్ణంలో సుమారు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శివాలయాన్ని నిర్మిస్తున్నామని, దేవాలయ నిర్మాణం పూర్తి చేసేందుకు దాతల సహకారం తీసుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.ఉద్దాన ప్రాంతంలో ఇటువంటి అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించేందుకు కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని దువ్వాడ శ్రీధర్ ఈ సందర్భంగా ప్రశంసించారు.దేవాలయం నిర్మాణ పనుల పరిశీలన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైని దేశయ్య,మాజీ సర్పంచ్ కుత్తుమ ధర్మారావు,కుత్తుమ లోకనాధం,బత్తిన వీరాస్వామి,తెప్పల భీమా రావు,బత్తిన పోలయ్య తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నరసన్నపేటలో జిఎస్టి అధికారుల తనిఖీ

**– బంగారం షాపులు మూసివేత**

**– ఇటీవల జరుగుతున్న పరిణామాలపై వ్యాపారుల ఆందోళన**

**నరసన్నపేట, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో శుక్రవారం ఉదయం విశాఖపట్నం నుండి వచ్చిన వాణిజ్య శాఖ అధికారులు( జిఎస్టి ) తనిఖీలు నిర్వహించారు. అమ్మకాలు, కొనుగోలు జీఎస్టీ చెల్లింపులపై ఆరా తీసినట్టు సమాచారం. అధికారులు వ్యాపారులు, ఎటువంటి సమాచారం తెలియకుండా గోప్యత పాటించారు. జీఎస్టీ అధికారుల వచ్చారన్న సమాచారం మేరకు పట్టణంలోని బంగారం షాపులన్నీ మూసి వేశారు. పట్టణంలో ఇటీవల జరిగిన బంగారం అమ్మకాలలో ఉన్న అవకతవకులు, నేరాలు మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా బంగారు వ్యాపారాలపై జీఎస్టీ అధికారుల దృష్టి సారించారని, ఒక సమాచారం ఇటీవల విజయవాడ నుంచి అధికారులు తనిఖీలు నిర్వహించిన సందర్భంలో బంగారం వ్యాపారంలో పెద్ద మొత్తంలో గోల్మాల్ జరుగుతుందని, వినియోగదారులకు స్వచ్ఛత లేని బంగారు అమ్మకాలు జరుగుతున్నాయని, హాల్ మార్క్ లేని బంగారాన్ని గుర్తించి కేసులు నమోదు చేయడం, ప్రస్తుతం విశాఖ నుంచి జిఎస్టి అధికారులు తనిఖీల పేరటతనిఖీల పేరట నరసన్నపేట రావడంతో బంగారం వ్యాపారులు ఒక్కసారిగా ఉలిక్కిపాటు గురయ్యారు. దీంతో షాపులన్నీ మూసి వేసినట్లు సమాచారం. అధికారుల తనిఖీలు జరిపిన వివరాలు తెలియవలసి ఉంది.



# పురుషోత్తపురంలో దుర్గాదేవికి కుంకుమ పూజలు

**ఆమదాలవలస, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో శ్రీ దుర్గా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి పూజల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆరవెల్లి భాస్కర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి, మహిళల మహిళలచే కుంకుమార్చనలు జరిపించారు. ప్రతి ఏడాది గ్రామంలో నిర్వహించే దుర్గాదేవి శరన్నవరాత్రి ఈ ఏడాది భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. పూజల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాద స్వీకరించాలని కోరారు.



# సత్యవరంలో కుంకుమ పూజలు

**నరసన్నపేట, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం అగ్రహారం కామేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ బాబు ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూజారి కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదం స్వీకరించారు. మహిళలకు భవానీల ఆధ్వర్యంలో పూజా సామగ్రి అందించారు.



# కొత్తూరు లో ఎయిడ్స్ పై అవగాహన



**కొత్తూరు, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాలు మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కొత్తూరు మండలంలో సమగ్ర ఆరోగ్య ప్రచార రథం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు.ఈ ప్రచార రథం ద్వారా వ్యాధి నియంత్రణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ జేశారు.ఐసిటిసి కేంద్రంలో ఉచిత హెచ్ఐవి వ్యాధి సోకిన వారు తీసుకోవల్సిన ఆర్ట్ డ్రగ్ గురించి , రోగులకు సంబంధించి ప్రభుత్వం ఇస్తున్న పథకాలు గురించి ప్రచార రథం లెడ్ స్క్రీన్ ద్వారాఅవగాహన కల్పించారు.స్థానిక ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ లీలాకుమార్ ,డాక్టర్లు రాకేష్, సురేంద్ర ,దేవిప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది,ఐ సి టి సి కౌన్సిలర్ సిహెచ్ భాస్కరరావు ,లాబ్ టెక్నీషియన్ జనార్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి భవిష్యత్తు నేడు మన చేతులలో అంశం పై వ్యాసరచన పోటీ



**పలాస, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సత్యసాయి సంస్థ అధ్వర్యంలో శుక్రవారం మానవతా విలువలు జోడించే విధంగా భవిష్యత్ నేడు మన చేతులలో అనే అంశంపై తెలుగు,ఆంగ్ల భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో 20 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి.ప్రసాద్, కె.మధుబాబు, సత్యసాయి జిల్లా సాధన శిభిరం ఇన్ చార్జీ జె.సి.హెచ్. శ్రీనివాస్, పలాస కన్వినర్ తిరుమల, పి.శ్రీనివాస్, కామేశ్వరరావు, కొండలరావు,పలాస సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నేటి అలంకరణ శ్రీ మహాలక్ష్మీ దేవి



**పాతపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రుల మహెూత్సవాల్లో భాగంగా ఐదవ రోజున శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ దేవిగా పాతపట్నం శ్రీ నీలమణి దుర్గమ్మ దర్శనమిచ్చారు. మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అనే రూపాల్ని ఆదిపరాశక్తి ధరించి, దుష్ట రాక్షస ఆశ్వయుజ శుద్ధ చవితి – మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అనే రూపాల్ని ఆదిపరాశక్తి ధరించి, దుష్ట రాక్షస సంహారం చేసిందనీ, క్షీరాబ్ధి పుత్రికగా అవతరించిన లక్ష్మీదేవి... డోలాసురుడనే రాక్షసుణ్ణి సంహరించిందనీ పురాణాలు చెబుతున్నాయి. రెండు చేతులలో కమలాలు ధరించి, అభయ, వరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, గజరాజు సేవిస్తుండగా... భక్తుల అభీష్టాలను తీర్చే మహాలక్ష్మి సర్వ మంగళకారిణి. లోక స్థితికారిణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజలక్ష్ములుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్ముల సమష్టి రూపమైన మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మ ఈ రోజు భక్తులను అనుగ్రహిస్తారు. ఈ అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించి, పూజిస్తే... ధన , కనక, వస్తు, వాహన ప్రాప్తి కలుగుతుందనీ, సుఖ సంతోషాలు చేకూరుతాయనీ, దారిద్ర్యం, దుఃఖాలు తొలగిపోయి సకల శుభాలూ కలుగుతాయనీ భక్తుల నమ్మికం.

# జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించిన మంత్రి

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ముఖ్యంగా రేయింబవళ్లు శ్రమించిన యంత్రాంగానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి పదిరోజులుగా ఏర్పాట్లలో తలమునకలయిన అధికార, అనధికార వర్గాల కృషి అలానే పారిశుద్ధ్య సిబ్బంది అంకిత భావం మరువలేనిదని



అన్నారు. సచివాలయంలో ఉంటూ తాను నిర్దేశం ఇచ్చిన ప్రతి మాటనూ పాటించి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అమ్మవారి భక్తులకు ఏ ఆటంకం రాకుండా దివ్య దర్శనం అయ్యేందుకు ఎక్కడా అసౌకర్యానికి తావులేకుండా కృషి చేసిన పోలీసు సిబ్బంది సేవలు స్మరణీయం అని కొనియాడారు. అలానే ఆర్టీసీ సిబ్బంది సేవలు, ఉత్సవాలలో వలంటీర్ల సేవలు ఎంతో బాగున్నాయని, వందేళ్ల ఉత్సవానికి వన్నె తెచ్చే విధంగా కళా బృందాలు ఎంతగానో కృషి చేశాయని, శోభాయాత్రతో ఉత్తరాంధ్రుల సంస్కృతిని చాటి చెప్పారని అన్నారు. ఉత్సవాలను మరిచిపోలేని విధంగా తీర్చిదిద్దిన ప్రతి ఒక్కరికీ తన తరపున అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలకు వన్నె తెచ్చారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి అంతా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కోటబొమ్మాళి అమ్మవారి దీవెనలు జిల్లా ప్రజలపై ఉండాలని మరొక్కసారి ఆకాంక్షించారు.

# పాత పింఛను విధానం సాధించే వరకు పోరాటం ఆగదు

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** సీపీఎస్ ఉద్యోగులకు పాత పించను సాధించేవరకు పోరాటం అగదని ఏపీసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో జిల్లా అసోషియేషన్ అద్యక్షుడు చల్ల సింహాచలం అధ్యక్షతన జరిగిన అవగాహన సమావేశంలో ఆయన




పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పించను విధానం కొనసాగించేవరకు ప్రభుత్వాలు మారుతాయని ఆయన హెచ్చరించారు. నాలుగు లక్షలు మ ంది సీపీఎస్ ఉద్యోగులు రావాల్సిన డీఏ బకాయిలు 20వేలు కోట్లు ఉండగా చివరిగా హైకోర్టులో కేసు కూడా నమోదు చేశామన్నారు. త్వరలోనే అవి పరిష్కారమవుతాయని సీపీఎస్ ఉద్యోగుల చైతన్య యాత్ర ఉత్తరాంధ్ర జిల్లాల్లో చేపట్టడానికి సిద్ధమవుతున్నామని ఆయన తెలిపారు. వ్యవస్థాప సభ్యులు బి. బాలక్రిష్ణ మాట్లాడుతూ 2003 వారికి న్యాయంగా అమలు చేయాల్సిన 57ను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో బొంతల ఆదినారాయణ, రమేష్, వైకుం ఠరావు, ప్రశాంత్, షణ్ముఖరావు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి అప్పలరాజు పరామర్శ

**పలాస, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** పలాస మండలం పరిధిలో ఇటీవల మృతి చెందిన మృతుని కుటుంబాలకు మాజీ రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం పరామర్శించారు.పలాస మండలం లొద్దబద్ర గ్రామానికి చెందిన ప్రకృతి ప్రేమికుడు, సేవా తత్పరుడు చిన్నాచారి ఇటీవల హఠాన్మరణం చెందారనే విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించి



తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే పలాస మండలం మహాదేవిపురం గ్రామానికి చెందిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బురిలీ.మాధవరావు ఇటీవల అనారోగ్యంతో మరణించారనే విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పలాస మండలం చినంచల గ్రామానికి చెందిన పొట్నూరు.కాంతమ్మ ఇటీవల మరణించారనే విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి అప్పలరాజు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలాస మండలం మాజీ ఎం.పి.పి బత్తిని.హెమేశ్వరరావు,వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి.దుర్యోధనరావు, వైస్సార్సీపీ పలాస-కాశీబుగ్గ పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ, పలాస పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ.మాధవరావు, వైస్సార్సీపీ పలాస ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, లండ.జోగరావు మరియు స్థానిక వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి, ఒకరికి గాయాలు

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలం కొతపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాధంలో అదే గ్రామానికి చెందిన వాన వైకుంఠరావు (55) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం మృతుడు వైకుంఠరావు గురువారం సాయంత్రం మండలం సరియాపల్లి గ్రామ సమీపంలో ఉన్న పొలం పనులు ముగించు కొని నడుచుకుంటూ ఇంటికి వెలుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కప్పల రమణ తన ద్విచ క్రవాహనం పై వెనుక నుంచి అతివేగంగా ఢీ కొనడంతో



వైకుంఠరావు అక్కడకక్కడే మృతి చెందగా, రమణకు గాయాలయ్యాయి. రమణకు టెక్కలి ప్రభుత్వ అసుపత్రికి చికిత్స కోసం తరలించి, వైకుంఠరావు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ అసుపత్రికి పోస్టు మార్టంకు తరలించామని తెలిపారు. మృతుడు భార్య రత్నాలు ఇచ్చిన పిర్యాదు వే రకు శుక్రవారం కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు. మృతుడుకు భార్యతోపాటు కుమారుడు శశిభూషణరావు ఉన్నారు.

# కొత్తమ్మతల్లి ఉత్సవాలు ఆదాయం రూ.22 లక్షలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాల ద్వారా మంగళ, బుధ, గురువారాల్లో రూ. 22.08.481.00 లు ఆదాయం లబించినట్లు ఆలయ కార్యనిర్వహాణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధర్మహూండీలను దేవాదాయ శాఖాదికారులు, సమక్షంలో విప్పి లెక్కించారు. స్పెషల్ దర్శనం టిక్కెట్లు ద్వారా 4.25.000 రూపాయిలు, మ్రొక్కుబడి రుసుము ద్వారా 2.38.600 రూపాయిలు, హూండీల ద్వారా 15.44.881 రూపాయిలు ఆదాయం లబించిందన్నారు. గత యేడాదితో పోల్చితే ఈ యేడాది రూ. 3.86.964లు ఆదాయం పెరిగిందని ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో శ్రీకాకుళం ఏసీ బి.ఆర్.వి.వి. ప్రసాద్ పట్నాయక్, గ్రామ పెద్దలు బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ ఉత్సవాల నిర్వాహణకు సహకరించిన అన్నిశాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా జైలు ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

**శ్రీకాకుళం, సెప్టెంబర్, 26 మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా శుక్రవారం స్థానిక ఆంపోలు జిల్లా జైలును సందర్శించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, అలాగే వారి యొక్క బెయిల్ పిటిషన్లు



ఇప్పటి వరకు పెట్టిన వారికి దరఖాస్తులు తీసుకున్నారు. ఆహారం పరిశీలించి, పరిసర ప్రాంతాలను సందర్శించి తగు సూచనలు జారీ చేశారు. అలాగే నరసన్నపేటలో గల సబ్ జైలును ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో జైలర్ దివాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రా సెన్స్ ప్రాసెసర్‌తో ఎస్ 90 క్యూ ఎల్ఈడి టీవీ ఆవిష్కరిస్తున్న హైయర్ ఇండియా

**విశాఖపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** వరుసగా 16 ఏళ్లుగా నంబర్ 1 గ్లోబల్ మేజర్ అప్లయన్సెస్ బ్రాండ్ అయినటువంటి హైయర్ అప్లయన్సెస్ ఇండియా... ఇప్పుడు టీవీ అనుభవాన్ని మరింత పెద్దగా,




సరికొత్తగా మార్చేసిందని హైయర్ అప్లయెన్సెస్ ఇండియా అధ్యక్షుడు ఎన్.ఎస్. సతీష్ చెప్పారు. బిగ్ స్క్రీన్ 100"(254సెం.మీ) ఎస్ 90 సిరీస్ క్యూ ఎల్ఈడి టీవీని ప్రారంభించడం ద్వారా గృహ వినోద స్థాయిని భారీ స్థాయికి తీసుకువెళ్లింది. ఇంట్లో ప్రీమియం, థియేటర్ లాంటి అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఈ బిగ్ టీవీ. స్క్రీన్ కు మరియు వాస్తవికత మధ్య తేడాను ఇది చెరిపివేస్తుంది. ఇది స్పోర్ట్స్ యొక్క థ్రిల్, బ్లాక్‌బస్టర్ సినిమాల మాయాజాలం, గేమింగ్ యొక్క అనుభవాలను సరికొత్తగా సజీవంగా అందిస్తుంది. ప్రతి చిన్న చిన్న డిటైల్ కూడా.. మరింత అనుసంధానించబడిన వినోద అనుభవాన్ని అందించడానికి పెద్దవిగా చేయబడతాయన్నారు.

# స్కోడా ఒక్టావియా ఆర్ఎస్ కు ముందస్తు బుకింగ్ లు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** స్కోడా ఆటో ఇండియా ఓ సరికొత్త లెజెండ్‌ని తిరిగి తీసుకొస్తోందని, స్కోడా ఒక్టావియా ఆర్ఎస్ ను మరల నూతనంగా ప్రవేశపెడుతున్నట్టు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. ఈ మేరకు స్కోడా ఒక్టావియా ఆర్ఎస్ కు ముందస్తు బుకింగ్ లు అక్టోబర్ ఆరవ తేదీ నుంచి కానున్నాయన్నారు. దీంతో స్కోడా ఆటో వారి అత్యంత పనితీరు చూపించే సెడాన్ తిరిగి మార్కెట్లోకి వచ్చినట్టయిందన్నారు. ఈ గ్లోబల్ ఐకాన్ భారతదేశంలో పూర్తివినిర్మిత యూనిట్ (ఎఫ్ బీయూ)గా పరిమిత లభ్యతతో అందుబాటులోకి రానుందన్నారు. ఈ ప్రారంభంతో స్కోడా ఆటో ఇండియా వారు సరిలేని డ్రైవింగ్ డైనమిక్స్, అద్భుతమైన డిజైన్, సాటిలేని ఆర్ ఎస్ చైతన్యం అన్ని కలగలసిన గొప్ప పనితీరు కనబరిచే వాహనాన్ని మళ్లీ ప్రవేశపెడుతున్నామన్నారు. ఒక్టావియా ఆర్ఎస్ మళ్లీ మార్కెట్‌లోకి రావడం తో ఈ ఏడాది మొదట్లో భారతదేశానికి గ్లోబల్ ఐకాన్ తిరిగి వస్తోందన్నారు.



# తేనెటీగల పెంపకం ద్వారా గిరిజనులకు ఆర్థిక ఉపాధి

### - తేనెటీగల ప్రాసెసింగ్ పై నిర్వహించిన శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగకరం

### - ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అబ్బాయి నాయుడు :చెన్నకేశవ నాయుడు

### - హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం



**చింతపల్లి, సెప్టెంబర్ 26, మేజర్న్యూస్:** తేనెటీగల పెంపకంలో మెలకువలు తెలుసుకోవడం ద్వారా గిరిజనుల జీవనోపాధి, పారిశ్రామిక రంగం వైపు అడు గులు వేసే దిశగా ఖాది విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కె వి ఐ సి) చేస్తున్న కృషి అభినంద నీయమని పి ఎ సి ఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నకేశవ నాయుడు లు అన్నారు. తేనెటీగల పరిశ్రమ ద్వారా గిరిజనుల జీవనోపాధి పెంపొందించు టలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వీట్ కార్న్ ఉద్యమం ద్వారా ఆత్మ నిర్భర్ భారత్ అనే కార్యక్రమం ద్వారా తేనె ప్రాసెసింగ్ యూనిట్ పై హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనై జేషన్ వద్ద నిర్వహించిన పది రోజుల శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అబ్బాయి నాయుడు, చెన్నకేశవ నాయుడు లు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో ఇటువంటి శిక్షణ తరగతులు నిర్వహించడం ఈ ప్రాంతీయులకు ఎంతో ఉప యోగకరం అన్నారు. సహజ సిద్ధంగా లభించే తేనె సేకరణ లో గిరిజనులు పాత పద్ధతు లను ఉపయోగించడం ద్వారా తేనెటీగలు కనుమరుగు అయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి శిక్షణ ల ద్వారా తేనెటీగల సంరక్షణ పట్ల కూడా గిరిజనులకు అవగాహన ఏర్పడుతుందన్నారు. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ (కె వి ఐ సి) ద్వారా ఉచితంగా అందిస్తున్న ఈ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో తాము ముఖ్య అతిథులుగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనై జేషన్ సహకారంతో ప్రోగ్రాం అధికారి ఎం కిరణ్ కుమార్ పర్యవేక్షణలో తణుకు నుంచి వచ్చిన మాస్టర్ ట్రైనర్ ఎస్ టి పి ఏ వీ రమేష్ కుమార్ 20 మంది గిరిజనులకు పది రోజుల పాటు ఇచ్చిన శిక్షణ తరగతులు శుక్రవారంతో దిగ్విజయంగా ముగిసా యన్నారు. తేనెటీగల పెంపకం లోనూ, తేనె పరిశ్రమ నిర్వహ ణలో మెలకువలు నేర్పడం లోనూ కె వి ఐ సి ద్వారా అందించే ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని రెండు బృందా లుగా విభజించడం జరిగింద న్నారు. ఒక్కొక్క బృందంలో 20 మంది గిరిజనులు పది రోజులపాటు శిక్షణ పొందార న్నారు. ఈ శిక్షణాకాలంలో గిరిజనులు తేనెటీగల పెంపకం, తేనె సేకరణ, తేనె ప్రాసెసింగ్ పై అనేక మెలకువలు నేర్చుకున్నా రన్నారు. ఇటువంటి శిక్షణలు తేనెటీగల పెంపకానికి, వాటి సంరక్షణకు, తేనె సేకరణకు గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పది లక్షల రూపాయల ఈ ప్రాజెక్ట్ లో ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ (కే వి ఐ సి)ద్వారా అందించే ఈ శిక్షణ ఉచితమ న్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో తేనే పెట్టెలు ఎలా పెంచాలి తేనె ఎలా సేకరించాలి? , దానిని ఏ విధంగా మార్కెటింగ్ చేసుకోవాలి ? అనే దానిపై 20 మంది చొప్పున రెండు గ్రూపు లుగా విభజించి ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తేనె పెట్టెను లైవ్ ద్వారా తీసుకువచ్చి ఎంపి కైన సభ్యులకు ప్రాక్టికల్ గా శిక్షణ ఇవ్వడం ద్వారా పది రోజులపాటు అందించిన శిక్షణ కార్యక్రమంలో తేనెటీగల పెంపకం పై గిరిజనులు అనేక మెలకువలు నేర్చుకున్నా రన్నారు. తేనెటీగల పెంపకం వలన రైతులకు ఆదాయం రావడంతో పాటు వారు పారిశ్రామికంగా ఎదిగేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహద పడుతుందన్నారు. పూత అభివృద్ధి చెందే దశలో తేనె దిగుబడి పెరిగి రైతులకు అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. శిక్షణ అనంతరం ఒక్కొక్క సభ్యునికి సుమారు 60 వేల నుంచి లక్ష రూపాయల విలువచేసే విధంగా ఒక్కొక్కరికి 10 తేనె పెట్టెలను అందించడం జరుగు తుందన్నారు. వాటి ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నా మన్నారు. ఈ సదవకాశాన్ని రెండు గ్రూపులుగా ఉన్న సుమారు 40 మంది గిరిజనులు సద్వినియోగం చేసుకోబోతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించు కునేందుకు లంబసింగి ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ వారు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఐ ఎం ఆర్ కో ఆర్డినేటర్, తేనెటీగల ప్రాసెసింగ్ మాస్టర్ ట్రైనర్ రమేష్, లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సీఈఓ రాజేష్, సభ్యురాళ్లు కూడా సరోజ (రూతు), కూడా ఇందిర, అధిక సంఖ్యలో రైతులు, హనీ మిషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయా పోస్ట్ కు దరఖాస్తు ఆహ్వానం

### : ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి



**చింతపల్లి, సెప్టెంబర్ 26, మేజర్న్యూస్:** మండలంలోని కుడుము సారి పంచాయితీ జడుగూరు లో అంగన్వాడి ఆయా పోస్టుకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి అన్నారు. పీఎం జన్మన్ పథకంలో భాగంగా 8 అంగన్వాడీ ఆయాలు మంజూరైన విషయం తెలిసిందే. వాటిలో ఏడుగురు నియమింపబడినప్పటికీ ఒక అంగనవాడి కేంద్రం మాత్రం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు రాకపోవడంతో అది మరల ఖాళీ చూపించ డంతో మరల దానికి సంబం ధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. సదరు పోస్టు కు సంబంధించి ఈనెల 24 నుండి అక్టోబర్ 8 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు లు స్వీకరించడం జరుగు తుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు పై తేదీలలో కార్యాలయం నందు దరఖాస్తులు సమర్పించ వలసిందిగా ఆమె కోరారు.

## ఎంపీటీసీలుగా నాలుగేళ్లు పూర్తి చేసుకోవడం సంతృప్తికరం

### : ఎంపీపీ అనూష దేవి



**చింతపల్లి, సెప్టెంబర్ 26, మేజర్న్యూస్:** ఎంపీటీసీలుగా నాలు గేళ్లు పూర్తి చేసుకోవడం సంతృప్తికరంగా ఉందని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. శు క్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షత న మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల 24 తో ఎంపీటీసీల పదవీకాలం నాలుగేళ్లు పూర్తయిన శుభ సంద ర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ లు, ఎంపీటీసీలు ఒకరికొకరు శుభా కాంక్షలు తెలుపుకోవడం తోపాటు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలీ ని ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఈ నాలు గేళ్లలో సర్పంచ్లుగా, ఎంపీటీసీ లుగా తాము చేసిన అభివృద్ధి కార్య క్రమాలను, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ఒకరికొకరు చర్చించుకున్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపీపీ గోపి నాయక శారద తో పాటు సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన మాజీ మంత్రి గౌతు శివాజీ



**పలాస, సెప్టెంబర్ 26, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శుక్రవారం విజయవాడ తాడేపల్లిలో మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌతు శ్యామ సుందర శివాజీ,ఆయన కుమార్తె,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలాస నియోజకవర్గంలో గల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనేక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాల్సి అవసరం ఉందని వివరించారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులపై తయారు చేసిన నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చూపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**చింతపల్లి, సెప్టెంబర్ 26, మేజర్న్యూస్:** స్వస్థ్ నారీ సశక్తీ పరి వార్ అభియాన్ కార్య క్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైకాపా) సీని యర్ నాయకుడు, లంబసింగి మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్య క్రమానికి స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళలు ఆరోగ్య పరంగా శక్తివంతంగా ఉండేం దుకు ఈ పథకం ఎంతో దోహ దపడుతుందన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలు వాటి పరిష్కారాల కోసం గ్రామాల స్థాయిలో తీసుకో వలసిన జాగ్రత్తలు, సకాలంలో తీసుకో వలసిన సమతుల్య ఆహార ము మొదలగు అంశాలపై ఈ సందర్భంగా వైద్యాధికారి దినేష్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో పేసా కమిటీ మండల కన్వీనర్ సరమండ వెంకట నాగరాజు, తెలుగుదేశం పార్టీ పంచాయతీ ఇంచార్జ్ బోనంగి సోమలింగం పడాల్, ఆసుపత్రి సిబ్బంది, అధిక సంఖ్యలో ఆశా కార్య కర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అమెజాన్ ఫెస్టివల్ లో

### అలెక్స ఆధారిత ఎకో స్మార్ట్ స్పీకర్లు, ఫైర్ టీవీ పరికరాలు పై రాయితీలు




**విశాఖపట్నం, సెప్టెంబర్ 26, మేజర్న్యూస్:** అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 లో అలెక్స ఆధారిత ఎకో స్మార్ట్ స్పీకర్లు,ఫైర్ టీవీ పరికరాలు, కిండ్ల్ పై 50 శాతం వరకు తగ్గింపు స్మార్ట్ హెూమ్ కాంబోలు, స్ట్రీమింగ్ స్టిక్, ఫైర్ టీవీ ఇన్-బిల్ట్ స్మార్ట్ టీవీ, సరికొత్త కిండిల్ పేపర్ వైట్ తో ఉత్కంఠ రేకెత్తించే ఆఫర్లు అందుబాటులోకి వచ్చాయి. స్మార్ట్ హెూమ్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు లేదా టీవీ స్ట్రీమింగ్ అనుభవాన్ని మెరుగుపరచుకునేందుకైనా ప్రస్తుతం కొనసాగుతున్న షాపింగ్ ఈవెంట్ సమయంలో మీరు ఈ పరికరాలపై భారీ మొత్తంలో రాయితీని అందుకుని నగదు ఆదా చేసుకోవచ్చు.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

**– ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన ప్రతి సమస్యను పరిష్కరించాలి**

**– అధికారులకు సూచించిన ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య**






**చింతపల్లి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశాలలో ప్రజా ప్రతి నిధులు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించడంలో అధికారు లు ఉదాసీన వైఖరి చూపడా న్ని ఉపేక్షించేది లేదని చింత పల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య లు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరం లో ఎంపీడీవో సీతా మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీపీ అనూష దేవి అధ్యక్ష తన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భం గా ప్రజా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు తూతూ మంత్రంగా సమా ధానం చెప్పారు. ప్రతి సర్వ సభ్య సమావేశంలోనూ తాము లేవనెత్తిన సమస్యలు నేటికీ నెరవేరకపోవడం అధికారుల అసమర్థతగా పలువురు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకువచ్చిన జలజీవన్ మిషన్ నిర్మాణ పనులపై ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. నిధులు లేని పనులు పక్కన పెడితే ఉన్న వాటిని కూడా సక్రమంగా నిర్వహించక పోవడంపై ప్రజా ప్రతినిధులు అభ్యంతరాలు వ్యక్తం చేశా రు.మండలంలో పలు రహ దారుల నిర్మాణానికి రూ. కోట్లాది నిధులు ప్రభుత్వం మంజూరు చేసినా ఆటవీశాఖ అధికారులు అడ్డంకిగా మారు తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే రహ దారుల నిర్మాణాలకు సంబం ధించి అనుమతులు మంజూ రు చేయకపోతే సంబంధిత ప్రభుత్వ కార్యాల యాల ఎదుట ధర్నా నిర్వ హిస్తా మన్నారు. పెద్దగెడ్డ నుంచి సాడిక, ఎర్ర బొమ్మల మీదుగా పెద్దూరు వరకు గల ప్రధాన రహదారి నేటికి నిర్మాణానికి నోచుకోకుండా అసంపూర్తిగానే ఉన్న విషయాన్ని ఈ సందర్భం గా ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు గుర్తు చేశారు. దీనివలన కొండ వంచుల, ఎర్రబంద గ్రామాలకు బస్సు సౌకర్యం రద్దు చేశారని, కొమ్మంగి కుదుపు సింగి మీదు గా తారు రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సు సౌకర్యం లేకపోవడం పై ఆ ప్రాంత ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఎంపీటీసీ సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. బలపం కోరుకొండ రహదారి నరక ప్రాయంగా తయారైందని, ఆ రహదారిని పునర్నిర్మించి బస్సు సర్వీసు వేళలు మార్పు చేయాలని ఆర్టీసీ అధికారు లను బలపం సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపీటీసీ మచ్చ మ్మ లు కోరారు. పలువురు అధికారులు ఫోన్లు చేస్తే స్పందించడం లేదని, పలు శాఖల అధికారులు సర్వసభ్య సమావేశాలకు రావడంలేదని, ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఉండా లని, అన్ని శాఖల అధికారులు విధిగా సర్వసభ్య సమావేశాల కు హాజరుకావాలని లేని పక్షం లో సంబంధిత ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువెళ్లి వారిపై చర్యలకు డిమాండ్ చేయవలసి ఉంటుందని ఎంపీపీ అనూష దేవి జడ్పిటిసి బాలయ్య లు అన్నారు. ఈ సందర్భంగా నూతన నియమి తులైన స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కిల్లో ఊర్మిళను ప్రజా ప్రతిని ధులు, అధికారులు దుస్సాలు వాతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ గోపి నాయక శారద, సాగిన వెంగళరావు, అన్ని పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తడి, పొడి వ్యర్థాల విభజనపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**: ఎం పి డి ఓ.సీతా మహాలక్ష్మి**



**చింతపల్లి, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** తడి, పొడి వ్యర్థాల సేకరణ పై పంచాయతీ కార్య దర్శులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు అవగాహన పెంచు కుని తద్వారా ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాలని చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీతా మహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన చింతపల్లి లోనీ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లతో శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భం గా చెత్త నుండి సంపద కేంద్రంలో తడి పొడి వ్యర్థాల సేకరణ పై పంచాయితీ కార్యదర్శు లతో పాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి వ్యర్థాల విభజనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ మేరకు గ్రామాల్లో ని ప్రతి ఇంటిని (గృహం ) సందర్శించి, తడి, పొడి వ్యర్థాల విభజనపై ప్రజల్లో అవ గాహన కల్పించేందుకు కార్య దర్శులతోపాటు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాలకు చెందిన పంచాయతీల కార్య దర్శులతో పాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె సైరన్!



**అరకులోయ, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** అరకులోయ వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె సైరన్ మ్రోగించారు.వేతనాలు పెంచాలన్న డిమాండ్ తో సమ్మెకు సిద్ధమవుతున్న పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులు స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాముకు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. చాలీచాలని వేతనాలతో రేయింబవళ్లు పనిచేస్తున్న తమకు వేతనాలు పెంచాలని అనేకసార్లు అధికారులు, పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ నేటికీ వేతనాలు పెంచకపోవడాన్ని నిరసిస్తూ సమ్మె బాట పట్టాలని నిర్ణయించుకున్నట్లు స్థానిక ఏరియా ఆసుపత్రి పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు రఘు, ద్రౌపతి,బాలన్న విలేకరులకు తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు నేతృత్వంలో వచ్చేనెల 15వ తేదీ నుంచి సమ్మె చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు వారు చెప్పారు. ప్రభుత్వం జీవో ప్రకారం వేతనాలు చెల్లించేందుకు ముందుకు వస్తే అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర రావు సూచనల మేరకు సమ్మెను విరమించుకుంటామన్నారు. ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వం 2024వ సంవత్సరంలో విడుదల చేసిన జీవో ప్రకారం 18,600 చొప్పున పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ,ఆ జీవో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని వివరించారు.ఎఫ్ ఎస్ ఆర్ తో ముడిపెట్టి కార్మికులకు వేతనాలు చెల్లించాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వేతనాల పెంపుతో పాటు మరికొన్ని సమస్యల సాధన కోసం సమ్మెబాట పట్టాలని నిర్ణయించి ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సమ్మె నోటీసు ఇచ్చి సహకరించాలని కోరినట్లు ఆయన చెప్పారు. సమ్మె నోటీసు ఇచ్చే ముందు పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉమామహేశ్వరరావు తెలిపారు

## వారపు సంతలో దసరా సందడి

**– మేకలు నాటు కోళ్లకు గిరాకీ**



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని శు క్రవారం జరిగిన అరకు దసర సందడి నెలకొంది.వారపు. పండగ సందర్భంగా నూతన వస్త్రాలు కొనుగోలు చేయడానికి రావడంతో వస్త్రదికాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడి కనిపించాయి. ఈ పండగ సీజన్ కు చివరి శుక్రవారం సంత రోజు కావడంతో మేకలు నాటు కోళ్ల కొనుగోలు చేయడానికి అధికమంది రావడంతో వాటికి బాగా గిరాకీ పెరిగింది. రెండు కేజీల నాటుకోడి రూ 1200లునుంచి రూ 2000 లు వరకు ధర పలకగా, మేకలకు రూ 10000 లు నుంచి రూ 15000 లు వరకు ధర పలికింది. ధర అధికంగా ఉన్నప్పటికీ నాటు కోళ్లు, మేకలు హార్ట్ కేకుల అమ్ముడుపోయాయి. దసరా సంతకావడంతో అధిక సంఖ్యలో గిరిజనులు తోపాటు మైదాన ప్రాంత వ్యాపారస్తులు కూడా అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో అరకు వారపు సంత కిటకిటలాడింది.

## ఘనంగా జ్యోతి ఊరేగింపు ప్రదర్శన



**టెక్కలి, సెప్టెంబర్ 26,మేజర్‌న్యూస్:** 26 మండలంలోని విక్రాంపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని సన్నిధానం భవానీలు నేతింటి రాజారావు ఆధ్వర్యంలో అమ్మవారికి విశిష్ట పూజలు చేసి జ్యోతి ఊరేగింపు ప్రదర్శనలు ఘనంగా జరిగాయి.ముందుగా గ్రామంలో ఉన్న నీలమణి అమ్మవారుకి పంచామృత అభిషేకాలు నిర్వహించి, దీపారాధన కార్యక్రమం చేశారు.అనంతరం భవాని తల్లిలు గ్రామస్తులు కలిసి వివిధ అమ్మవారు శ్లోకాలతో గ్రామమంతా జ్యోతి ప్రదర్శనతో ఊరేగించారు.ఈ కార్యక్రమాన్ని తిలకించటానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా గురుభవాని రాజారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నీలమణి అమ్మవారి సన్నిదనంలో భవానీల మాలలు ధరించి దేవీ నవరాత్రుల భజనలు చేస్తూ అమ్మవారికి కుంకుమ పూజలు,ప్రత్యేక అభిషేకాలు, దీపారాధనలు నిర్వహిస్తామని తెలిపారు.నేడు జ్యోతి ప్రదర్శనతో పాటు సోమవారం ఉదయం కుంకుమ పూజలు, మధ్యాహ్నం మహా ప్రసాదం, రాత్రి కోలాటం బృందంతో అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.ఈ విశిష్ట అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గురుభవాని నేతింటి రాజారావు,బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ,భవానీలు,గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "చైత్రదీపికను అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంకు చెందిన పెదిరెడ్ల కృష్ణబ్బాయి మనవరాలు, భారతీయ స్కేటింగ్ క్రీడాకారిణి కుమారి పి. చైత్రదీపిక శుక్రవారం అసెంబ్లీలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసింది. ఇటీవల ఆస్ట్రేలియాలోని మౌంట్ వారెన్ లో జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో చైత్రదీపిక భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో పేర్ స్కేటింగ్, ఇన్‌లైన్, కపుల్ డాన్స్ విభాగాల్లో బంగారు పతకం సాధించి, ఒక్కసారిగా మూడు బంగారు పతకాలు గెలుచుకుంది. ఈ విజయాలతో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది. అని స్పీకర్ అయిన పాత్రుడు అభినందించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అంతర్జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి దేశానికి పేరుప్రతిష్టలు తెచ్చినందుకు చైత్రదీపికను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో పతకాలు సాధించి భారతదేశాన్ని గర్వపడేలా చేయాలని ఆకాంక్షించారు.

## అనకాపల్లి వైసిపి పార్లమెంట్ సమన్వయకర్త గా బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి వైసిపి పార్లమెంట్ సమన్వయకర్తగా బొడ్డేడ ప్రసాదను మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ నియమించారు, శుక్రవారం ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీని, బొడ్డేడ ప్రసాద్ ను భారీ గజమాలతో నియోజకవర్గ, మండలాల, గ్రామాల వారిగా భారీగా సత్కరించారు, వైయస్ జగన్ హాయంలో ఆర్ ఇ సి ఎస్ చైర్మన్,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ , వంటి పదవులు చేపట్టారు, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ,కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజలలోనికి తీసుకెళ్లడం, ఫార్మల్ లో అగ్ని ప్రమాదాలపై వ్యతిరేకించడం, ప్రశ్నించడం వంటి కార్యక్రమాల్లో ముఖ్య పాత్ర పోషించిన ప్రసాదు సేవలను గుర్తించి అనకాపల్లి, అరుకు పార్లమెంట్ పరిశీలకునుగా ప్రసాద్ కొనసాగుతున్నారు, ఈ కార్యక్రమంలో దాసరి అప్పారావు, ఆడారి అచ్చం నాయుడు, మద్దాల వీర్ నాయుడు, బొడ్డేడ బుజ్జి, బీసెట్టి గంగప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, మొల్లేటి శంకర్ ,పిట్టా చిన్నమంగారెడ్డి, కోనపల్లి రామ మోహన్ రావు, ఆడారి కాశి బాబు,దొడ్డి బుజ్జి, కాండ్రేగుల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన తీరు ఆయన మానసిక అస్థిరత్వానికి నిదర్శనం

- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారు

- వై.యస్.ఆర్.సి.పి అచ్చుతాపురం కో జడ్పిటిసి సభ్యులు నర్మల కుమార్



అచ్చుతాపురం సెప్టెంబర్ 26 అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన తీరు ఆయన మానసిక అస్థిరత్వానికి నిదర్శనం ఈరోజు వై.యస్ జగన్మోహన్ రెడ్డి గురించి బాలకృష్ణ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఆయన అహంకారాన్ని అహంభావాన్ని ఈరోజు అసెంబ్లీలో చూపించడం జరిగింది. ముఖ్యంగా అసెంబ్లీ ప్రొటోకాల్స్ కూడా పాటించకుండా అసెంబ్లీలో గుండిలిప్పి నెత్తిమీద కళ్ళజోడు పెట్టుకొని అధికారం ఉంది కదా మాబావ ముఖ్యమంత్రి కదా మాఅల్లుడు షాడో ముఖ్యమంత్రి కదా అని ఈరకంగా అహంకారకంగా మాట్లాడటాన్నీ మేము తీవ్రంగా కండిస్తున్నాము. ముఖ్యంగా మొదటి నుండి బాలకృష్ణ కి చిరంజీవి ని చూస్తే ఒక అసూయ చిరంజీవి పై ఆయనికి ఉన్న అసూయని ఆరోజు అసెంబ్లీలో వాడు,వీడు అని వెళ్లగక్కడం జరిగింది.ముఖ్యంగా ఒక మాజీ ముఖ్యమంత్రిని ఈవిదంగా మాట్లాడటం దాన్ని సభలో స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తులు కూడా వెరీగుడ్ అనడాన్ని కూడా మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎవరైతే మానసికంగా అస్థిరత్వ0గా ఉంటారో ఇలాంటి వాళ్ళే వెర్రి చేష్టలు, పిచ్చి చేష్టలు చేస్తావుంటారు దాన్నే సైకోఇజం అంటారు. ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఏవిదంగా వెర్రి చేష్టలు, పిచ్చి చేష్టలు చేస్తుందో చూస్తావున్నాం ఈవిదంగానే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారు.గతంలో కూడా ఇదే మానసిక అస్థిరత్వంతో బాలకృష్ణ మాట్లాడుతూ ఆడవాళ్లు కనిపిస్తే ముద్దేనా పెట్టాలి, కడుపైన చేయాలని మాట్లాడటం, అభిమానులను కొట్టడం, వేదికలుమీద మైక్ లు విసరడం చూసాము. ఏది ఏమైనా ప్రజలు ఇచ్చిన అధికారంతో సహకారంతో మాట్లాడుతున్న కూటమి నాయకులు ముఖ్యంగా బాలకృష్ణ తక్షణం వై.యస్ జగన్మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.

## దుర్గాదేవి శరన్న నవరాత్రుల సందర్భంగా భారీ అన్న సమారాధన

**కూర్మన్నపాలెం, గాజువాక, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి కాలనీలో దసరా సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ రథాలమ్మ రదాలమ్మ శెట్టి బలిజి సేవా సంఘం ఆధ్వర్యంలో నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారు 5 రోజు శుక్రవారం దుర్గాదేవి అమ్మవారి శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం అలంకారంలో దర్శనం ఇచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బొడ్డ గోవిందా, కణితి గ్రామదేవతల కమిటీ చైర్మన్ ప్రగడ శ్రీనివాస్ ,గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ, దుగ్గపు దానప్పలు, బుద్ద వెంకట సూరి, ముద్దపు దామోదర్, బోండా గోవిందరాజులు, గెద్దాడ రాంబాబు, గెద్దాడ అప్పారావు, గెద్దాడ చిన్నప్పన్న, అంగటి నూకరాజు, గెద్దాడే ఈశ్వర రావు, అధిక



సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు

## కరెంటు స్తంభాల పనులు పరిశీలిస్తున్న అధికారులు



**మునగపాక, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పెద్ద బ్రిడ్జి దగ్గర పెద్ద విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చెట్టు తొలగింపు కార్యక్రమం, విద్యుత్తు తీగ లైన్లో సరి చేయడం శుక్రవారం ఈ ఈ రామకృష్ణ, ఏడీఈ ఎన్ సురేష్, ఏఈ ఎస్ జగదీష్, ఎల్ ఐ రవి, మణికంఠ, దగ్గరుండి పనులను పర్యవేక్షించారు, ఉమ్మలాడ బైపాస్ నుంచి అచ్యుతాపురం వరకు రోడ్డు విస్తరణలో విద్యుత్ స్తంభాలను తొలగింపు ప్రక్రియలో అడ్డుగా ఉన్న చెట్లను నరికివేత కార్యక్రమం చేపట్టారు, ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్కు అంతరాయం ఏర్పడింది, మండలంలో గల లైన్ మాన్, హెల్పర్లు, చెట్లు నరికే కార్మికులు పాల్గొన్నారు.

## బెల్లం తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్



**రావికమతం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో గుడివాడ పంచాయతీ మట్టవానిపాలెం లో కె శేషుబాబు బెల్లం తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఫుడ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తనిఖీ చేశారు. ఇక్కడ తయారవుతున్న బెల్లం లో నిషేధిత రసాయన పదార్థాలు, రంగులు ఉపయోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళిందన్నారు. ఆమె ఆదేశాల మేరకు తయారీ కేంద్రాన్ని సందర్శించి యజమాని శేషుబాబు వద్ద వాంగ్మూలం తీసుకున్నామన్నారు. అలాగే తయారీ కేంద్రంలో ఉన్న వస్తువులు, బెల్లం శాంపిల్స్ సేకరించి ఎనాలసిస్ కు పంపుతున్నామని చెప్పారు.. ల్యాబ్ రిపోర్టు ఆధారంగా యజమానిపై చర్యలు ఉంటాయని ఆయన విలేఖరులకు తెలిపారు.

## ఘనంగా 5వ రోజ

## దేవీ శరన్నవరాత్రుల మహోత్సవములు

### పూజలో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ రావు సాహిబ్ దస్త్రాల రామారావు పంతులు , రామారావు పేట ఇండియన్ గ్యాస్ సమీపంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఐదవ రోజు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సూర్యచంద్ర మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు..ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు.

## అయ్యన్నపాత్రుడు ను కలిసిన ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** అమరావతిలో అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనస బాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు.

## విథ్యార్థి ప్రణాళిక బద్దంగా చదువుతూ ఉన్నత స్థాయి కి ఎదగాలి




**తగరపువలస, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం అవంతి రీసేర్చ్ కళాశాల రావాడ అద్యాపకులు ఆద్వర్యంలో ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన విథ్యార్థి విద్యార్థిని లు కు అవంతి శుభాకాంక్షలు తెలిపారు.అవంతి కళాశాల అనేది మాకు విద్యాలయం మాత్రమే కాదు మా సొంత ఇంట్లో ఉన్నట్లు భావించేలా చేసింది అని విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులు గా అవంతి సంస్థల అధినేత మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు – ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రోపేసర్ బల్ల అప్పారావు – విజయనగరం జిల్లా JNTU GV అకాడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ డా.కే.చంద్రభూషణ్ రావు – బ్రహ్మ కుమారీ సేవా పీఠం కుమారి పార్వతి లు హాజరయ్యారు. రావాడ అవంతి రీసెర్చ్ కళాశాల విద్యార్థులు సాంప్రదాయ మరియు నవీన ఆటపాటలతో అందరని అలరించారు. ముఖ్య అతిథులు కు కళాశాల యాజమాన్యం ఘనమైన సాదర స్వాగతం పలకడం చేశారు. అవంతి మరియు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అవంతి కళాశాల విజ్ఞాన కెంద్రం అని ముఖ్య అతిథులు కొనియాడారు. మంచి క్రమశిక్షణ తో నడుస్తూ పట్టుదలతో చదివి ఉన్నత స్థాయి కి వెళ్ళాలని విద్యతో పాటు మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి వ్యాయామం యోగా చేయడం పై క్రీడలు ఆడటం పై దృష్టి సారించి ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలి విద్యార్థులు కు సూచించారు.

## విశాఖలో యిమ్మడి సిల్వర్ జ్యువలరీ షోరూమ్ ప్రారంభం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ కాంప్లెక్స్ సమీప సంపత్ వినాయఘర్ ఆలయం ప్రక్కగా కొత్తగా ఏర్పాటు చేసిన యిమ్మడి సిల్వర్ జ్యువలరీ షోరూం బుధవారం ప్రారంభ మైంది. జూవలరీస్ సంస్థ సీఈఓ యిమ్మడి సునీత, చైర్మన్ యిమ్మడి రమేష్ లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో అతి పెద్ద వెండి ఆభరణాల బ్రాండ్ గా ప్రసిద్ధి చెందిన యిమ్మడి సిల్వర్ జ్యువలరీ, విశాఖపట్నంలో తన 14వ షోరూంని ప్రారంభించిందని ఈ ల్యాండ్ మార్క్ షోరూమ్ అద్భుతమైన వెండి ఆభరణాలు అత్యుత్తమ హస్తకళ మరియు సృజనాత్మకతకు అద్దంపడుతూ వినియోగదారులకు అందివ్వనుందన్నారు.ప్రసిద్ధి చెందిన బ్రాండ్, సంప్రదాయం మరియు ఆధునికతను మిళితం చేసే డిజైన్లతో బ్రైడల్ సిల్వర్ జ్యువెలరీలో ప్రత్యేకత కలిగి ఉందన్నారు. బ్రైడల్ సిల్వర్ జ్యువెలరీకి పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి ప్రత్యేకంగా అభరణాలు రూపొందించబడిందన్నారు. ప్రత్యేక సందర్భాలలో స్టేట్ మెంట్ పీస్ లను కోరుకునే ఎవరికైనా వన్ స్టాప్ గమ్యంగా మారుతుందన్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా, యిమ్మడి కస్టమర్లకు బంపర్ ఆఫర్ లని అందిస్తుందని లక్ష రూపాయల కొనుగోళ్లపై 50,000 రూపాయల విలువగల సెలెక్టెడ్ సిల్వర్ జ్యువలరీ ఉచితమని. 50000 రూపాయల విలువగల సిల్వర్ జ్యువలరీ కొనుగోళ్లపై 25000 రూపాయల విలువ గల సెలెక్టెడ్ సిల్వర్ జ్యువలరీ ఉచితం. 25000రూపాయల కొనుగోళ్లపై 12500 విలువ గల పెర్ల్ నక్షిమాల ఉచితం. 10,000 రూపాయల విలువగల సిల్వర్ జ్యువలరీ కొనుగోళ్లపై 5000విలువ గల పెర్ల్ మాల ఉచితమన్నారు. ఈ సమావేశంలో యిమ్మడి జ్యువలరీ డైరెక్టర్లు రాకేష్, జాబిలి, రాజేష్, మౌనిక పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**పద్మనాభం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జోన్ 3 విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అనుమతితో శనివారం బోని సబ్ స్టేషన్ శిర్లపాలెం పీడర్ పై గ్రామాలలో 24 గంటల విద్యుత్ సరఫరా పనుల నిమిత్తం కొత్త స్తంభాలు వేస్తున్న పనులు చేస్తున్న కారణం చేత, శనివారం అనంతవరం, గంధవరం, కొత్త కొవ్వాడ,పాత కొవ్వాడ, తిమ్మాపురం గ్రామాలకు ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీరు జగన్మోహన్ తెలిపారు. ఈ గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదు కావున వినియోగదారులు సహకరించగలరని తెలిపారు.

## ఫార్మా పరిశ్రమల వారికి మిథనాల్, ఇథనాల్ వినియోగంపై అవగాహన సదస్సు



**పరవాడ, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** ఫార్మా పరిశ్రమలకు మిథనాల్ మరియు ఇథనాల్ వినియోగం నిర్వహణ మరియు రవాణా గురించి ఫార్మా కంపెనీల సిబ్బందికి ప్రత్యేకం గా నిర్వహించిన అవగాహన సదస్సులో వివరించారు. తదుపరి నిర్వహణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడంపై శుక్రవారం ఫార్మాసిటీలో గల ఎం ఏ ఎస్ ఆర్ ఎమ్ భవనంలోఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు సుమారు 90 పరిశ్రమల నుంచి సిబ్బంది హాజరయ్యారు. ఈ సదస్సు ఉన్నత అధికారులు డి. రామచంద్ర మూర్తి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, విశాఖపట్నం, సిహెచ్. వి. మహేష్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, అనకాపల్లి మరియు వి. సుధీర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్, అనకాపల్లి ఆదేశాలు మేరకు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ తరఫున బి. ఈశ్వరరావు, టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇండెంట్, అనకాపల్లి, కె. సురేష్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇండెంట్, అనకాపల్లి, డి అనిల్ కుమార్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సబ్బవరం, వి.వి రమణ ఎక్సైజ్ సబ్– ఇన్స్పెక్టర్, సబ్బవరం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారాయణ ను కలిసిన ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలిక మరియు మున్సిపల్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు పొంగూరు నారాయణ ని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి ఎలమంచిలి మున్సిపాలిటీ కి సంబంధించిన అభివృద్ధికి నిధులు కేటాయించాలని మరియు ఇటీవల అకాల వర్షాల వలన ఎలమంచిలి పట్టణంలో దెబ్బతిన్న విద్యుత్ మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరడం జరిగింది.

## పి4 కార్యక్రమంపై అవగాహన సదస్సు

**పద్మనాభం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన పి4 కార్యక్రమం పై మండలంలోని అన్ని సచివాలయల సిబ్బందికి ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎఫ్ఎసి ) వి నగేష్ , పరిపాలన అధికారి జి జయ ఉమా, సి వి ఏ పి బృందం వారు ఈ అవగాహన సదస్సులో సచివాలయ సిబ్బందికి పి4 పై తీసుకోవలసిన మెలకువలు గురించి తెలియపరచి, ప్రతి గ్రామంలో బంగారు కుటుంబాలను గుర్తించి వారిని మార్గదర్శకులకు అనుసంధానం చేయాలని అన్నారు. ఈ మార్గదర్శకులు బంగారు కుటుంబంలో ఉన్న వ్యక్తులకు సూచనలు, సలహాలు అవసరమైతే సహాయ సహకారాలు అందిస్తారని ప్రతి గ్రామంలోని పేదరికం నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన పి4 పథకం ప్రజల వద్దకు చేరవేసే బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని వారన్నారు. మార్గదర్శకులు బంగారు కుటుంబంలోని వ్యక్తులు కు విద్య, ఉద్యోగం,భవిష్యత్తు ప్రణాళిక వంటి వాటిపై ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ వారితో సమన్వయమై ఉంటారని, దీని ద్వారా బంగారు కుటుంబంలోని వ్యక్తులు వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## వేడుకుగా ప్రారంభమైన 16వ జాతీయ జూనియర్ చౌక్ బాల్ పోటీలు



**ఆనందపురం, సెప్టెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలం లోని పాలవలస గ్రామంలో 16వ జాతీయ జూనియర్ చౌక్ బాల్ పోటీలు వేడుకగా ప్రారంభం అయ్యాయి. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు కోచ్ లు రిఫరీలు ఈ ప్రారంభ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకి అతిథిగా పాల్గొన్న కోరాడ రాజబాబు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కోరాడ రాజబాబు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలు అనగానే ఎక్కడో రాష్ట్ర కేంద్రంలోనూ జిల్లా కేంద్రాల్లోనూ జరుగుతాయని ఇలా ఒక మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ ఎసెంట్ స్కూల్ కి ఈ పోటీలను నిర్వహించే అవకాశం రావడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. ఇంత పెద్ద వేడుకుని సక్రమంగా నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్న అసెంట్ స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. చదువులతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తూ ఇలాంటి పోటీలు నిర్వహించడం అనేది మిగతా పాఠశాలలకు అసెంట్ పాఠశాలకు ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేస్తుందని తెలిపారు. పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ విషెస్ చెబుతూ తన ప్రసంగాన్ని ముగించారు. అసెంట్ స్కూల్ ప్రిన్సిపల్ కొలగాని శంకర్రావు మాట్లాడుతూ ఈ పోటీలు నిర్వహించడానికి గత 15 రోజులుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జాతీయస్థాయి పోటీలు కావడం వలన ఇతర రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి చూస్తుందామని మరి ఇంత పెద్ద వేడుకను నిర్వహించే బాధ్యతను మాకు ఇవ్వడం చాలా గర్వకారణంగా ఉందని సభా ముఖంగా తెలియజేశారు. 2017లో 50 మంది విద్యార్థులతో మొదలైన అసెంట్ స్కూల్ నేడు నేడు 700 మంది విద్యార్థులకు విద్యను ఇస్తున్నామని ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యాన్ని నేర్పిస్తున్నామని గత సంవత్సర కాలంలో తమ స్కూల్ నుండి ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు అని తెలియజేశారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో అధికారుల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ విజయకృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 26, మేజర్‌న్యూస్:** జిల్లాలో విస్రృతంగా వర్షాలు కురుస్తున్న కారణంగా త్రాగునీరు సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయం నుండి మునిసిపల్ కమీషనర్లు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేసారు. త్రాగునీటి సరఫరా పైపులు లీకేజీలు లేకుండా మంచినీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. ప్రతి రోజు క్లోరినేషను చేయాలన్నారు. ప్రైవేటు ఆర్.ఒ. వాటర్ యూనిట్లను కూడా తనిఖీ చేయాలని తెలిపారు. ఎక్కడా డయేరియా రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే ఉన్నతాధికారులకు తెలియజేయాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలువలలో పూడికలు తీయాలని, మురుగునీరు సజావుగా పారేటట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టు డోర్ చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని తెలిపారు.

## పొంగలి పాకలో సశక్తి నారి పరివార్ అభియాన్ కార్యక్రమం

**వి మాడుగుల, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం పొంగలి పాకలో సశక్తి నారి పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంపీపీ తాళ్లపు రెడ్డి వెంకట రాజారాం సర్పంచ్ నాయన సత్యనారాయణ కింతలి కోపరేటివ్ అధ్యక్షులు ఉండూరు దేముడు ఎంపీటీసీ మై చర్ల సన్యాసినాయుడు కింతలి పి హెచ్ సి డాక్టర్స్ రొబ్బా సోము దొర టి శ్రీను పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఎం ఎల్ పి హెచ్ యమున వసంత అశ్విని ఏఎన్ఎం ఆర మంగ తల్లి అంగనవాడి టీచర్స్ వరలక్ష్మి సుజాత ఆశా వర్కర్స్ కే తులసి వెలుగు పి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మంచి కార్యక్రమం పెట్టిందని దీన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు ఓపి 246 మందికి తనిఖీ చేసి మందులు ఇచ్చారు.

